PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 301 | విజయవాడ, మంగళవారం 3 జూన్ 2025 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 3 June 2025 | Rs

JEE ADVANCED 2025లో

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో

1000 లోపు

205 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులవే.

Sri Chaitanya IIT-JEE

LONG-TERM 2026

ADMISSIONS OPEN

క్లాసులు 6 జూన్ 2025 నుండి ప్రారంభం

40 Years of Excellence 1986-2025

JEE ADVANCED 2025 RESULTS

Infinity Learn by Sri Chaitanya

శ్రీచైతన్య ప్రోగ్రాములు మరియు విద్యార్థుల నిరంతర సాధనతోనే

నేటి IIT ర్యాంకుల ప్రభంజనం

JEE ADVANCED 2025లో ఆలిండియా 1st ర్యాంక్ సాధించిన విద్యార్థి

శ్రీచైతన్య విజయవాడ స్కూల్ విద్యార్థే.

ఈ ఫలితాలతో స్కూల్ ఫౌండేషన్‌లో నైనా, ప్రోగ్రామ్స్‌లో నైనా

శ్రీచైతన్యకు పోటీ లేదని మరోసారి రుజువైంది.

D G RUTVIK SAI | H.T. No: 256055278 (OBC)

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 50 లోపు 18 ర్యాంకులు

Rank 3

MAJID HUSAIN | HT NO: 251134112*

Rank 5

UJJWAL KESARI | HT NO: 252016104*

Rank 6

C AKSHAT KUMAR | HT NO: 254065055*

Rank 11

ARNAV NIGAM | HT NO: 251109039

Rank	Name	HT No
16	DEVDUTTA MAJHI	255053116*
18	D G RUTVIK SAI	256055278
19	VANGALA AJAY REDDY	256131009
23	AKSH GOGI	252071075*
26	P H SAI SURYA KARTHIK	256033006
27	SARKAR SAMUDRA	252071105*
30	OM PRAKASH BEHERA	252021018*

Rank	Name	HT No
32	S SAI RISHANTH REDDY	256165327
34	SAMYAK CHOUDHARY	252048248*
35	BHAVESH JAYANTHI	251043080
36	ADVAY MAYANK	252104113*
37	KARMANYA GUPTA	252081477*
42	MD ANAS	252046210*
45	RAMIT GOYAL	257001113*

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 100 లోపు 29 ర్యాంకులు

RANK	Name	HT. NO.
52	MAULIK JAIN	252079407*
54	GARV	252056188*
59	LARISSA	252079071*
60	ARYAN BALABADRULA	256132077
63	SAMYAJYOTI BISWAS	255058456*
64	AARUSH ANAND	251006176*
72	RUSHMITH BANDARI	256168048
78	KORIKANA RASAGNYA	256057046
87	LAKSHYA SHARMA	252070079*
91	PRASAD RUCHI	251113130*
95	KAVYA AGGARWAL	252079121*

ఆలిండియా ఓపెన్ కేటగిరి 100 లోపు	ఆలిండియా ఓపెన్ కేటగిరి 500 లోపు	ఆలిండియా ఓపెన్ కేటగిరి 1000 లోపు	ఆలిండియా ఆల్ కేటగిరి 1000 లోపు
29 ర్యాంకులు	113 ర్యాంకులు	205 ర్యాంకులు	745 ర్యాంకులు

శ్రీచైతన్య విద్యాసంస్థలు

Sri Chaitanya Educational Committee INDIA

4,212+

JEE ADVANCED - 2025 లో

వివిధ క్యాటగిరిల్లో శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

TOP CLASS RESULT ORIENTED PROGRAMMES

IPL IIT 60 Super | C-120 | C-IPL | IPL IC

IIT-JEE & NEET LONG-TERM 2026 అడ్మిషన్లు జరుగుచున్నవి

SCAN QR CODE FOR WEBSITE

Ph: 040 66 06 06 06 | www.srichaitanya.net

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS

సిఎం చంద్రబాబు తో డిజిపి భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఎం చంద్రబాబునాయుడుతో రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా సోమవారం ఉండవల్లిలోని సిఎం నివాసంలో భేటీ అయ్యారు. రెగ్యులర్ డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మర్యాద పూర్వకంగా సిఎంను కలిశారు. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య రాష్ట్రంలో శాంతి భద్రతలు, గంజాయి ,డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపడంతో పాటు పలు అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.

ప్రతి రోజూ నిర్మాణంలోని లే అవుట్లను సందర్శించండి

- ఎఇలకు మంత్రి పార్థసారధి ఆదేశం

ప్రజాశకి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న లే అవుట్లలోని గృహాలను హౌసింగ్‌శాఖ ఎఇలు సందర్శించి పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి పార్థసారధి అధికారులను ఆదేశించారు. సోమవారం గృహనిర్మాణశాఖ అధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్మాణదశలో ఉన్న గృహాలు రోజుకు రెండు వందల వంతున పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గృహ నిర్మాణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, ఎమ్‌డి ఎమ్ శివప్రసాద్ పాల్గొన్నారు.

14 వరకు జీడి పరిశ్రమల బంద్

ప్రజాశక్తి- పలాస (శ్రీకాకుళం జిల్లా)

సోమవారం నుంచి ఈ నెల 14 వరకు జీడి పరిశ్రమలు బంద్ ప్రకటించామని జీడి పప్పు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు మల్లా శ్రీనివాసరావు తెలిపారు. పలాస మార్కెట్‌లో ఉత్పత్తి సామర్థ్యం పెరిగినా అందుకు తగిన అమ్మకాలు లేకపోవడం, ముఖ్యంగా ఉత్తర భారదేశంలో జీడి పప్పుకు గిరాకీ తగ్గడంతో పలాస జీడికి మార్కెట్ లేకుండా పోయిందని తెలిపారు. ఈ నేపథ్యంలో కార్మికులు, వ్యాపారులతో చర్చించిన మీదట రెండు వారాల బంద్‌కు పిలుపునిచ్చామని తెలిపారు. మార్కెట్‌లో ధరలు పెరిగితే పరిశ్రమలు యథాతథంగా తెరుస్తామని స్పష్టం చేశారు. 14 రోజుల పాటు కార్మికులకు ఎటువంటి వేతనం చెల్లించడం లేదని తెలిపారు.

5న ప్రభుత్వ ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవ్

- జిఒఆర్‌టి నెంబరు 1084 విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 5న నిర్వహించనున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యే వివిధ శాఖలకు చెందిన ఉద్యోగ ప్రతినిధులకు ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం జిఒఆర్‌టి నెంబరు 1084ని విడుదల చేసింది.

హస్తకళాకారుల అభ్యున్నతికి కృషి

- లేపాక్షి చైర్మన్ హరిప్రసాద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

హస్త కళాకారుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని ఎపి హస్తకళల అభివృద్ధి సంస్థ (లేపాక్షి) చైర్మన్ పసుపులేని హరిప్రసాద్ అన్నారు. విజయవాడలోని లేపాక్షి కేంద్ర కార్యాలయంలో చైర్మన్‌గా ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ.. లేపాక్షి ప్రదర్శన శాలలను విస్తరించి, విక్రయాలు పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. కనుమరుగవుతున్న కళలకు జీవం పోసేలా ఆసక్తి కలిగిన యువతకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారిని కళాకారులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపంగా ఉన్న హస్తకళలకు దేశ, విదేశాల్లో ప్రాచుర్యం లభించేలా ప్రత్యేక కార్యాచరణను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, అరణి శ్రీనివాసులు, బోలిశెట్టి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యేలు కిలారి రోశయ్య, సామినేని ఉదయభాను, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

చిన్న ఆగిరిపల్లిలో భూ పోరాటం

- ప్రభుత్వ భూములు దుక్కు దున్ని సాగు
- హెచ్‌ఒ ల్యాండ్స్ , అసైన్డ్, సీలింగ్ భూములు పేదలకు పంచాలి : వెంకటేశ్వర్లు

దుక్కు దున్నుతున్న వెంకటేశ్వర్లు, విత్తనాలు వేసి సాగు చేస్తున్న పేదలు

ప్రజాశక్తి - ఆగిరిపల్లి (ఏలూరు)

ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం చిన్న ఆగిరిపల్లి గ్రామంలో 40 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలు దుక్కు దున్ని, విత్తనాలు వేశారు. వ్యవసాయ కార్మిక సంఘం, చిన్న అగిరిపల్లి భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భూ పోరాటం చేశారు. అనంతరం భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో భూ పోరాట నాయకులు అర్జున్‌రావు అధ్యక్షతన సభ జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేదలకు చెందిన అసైన్డ్, సీలింగ్, తదితర 16 రకాల ప్రభుత్వ భూములను భూస్వాములకు, కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని తెలిపారు. ఒక పక్క భూమిలేక పేదలు అల్లాడుతుంటే మరోపక్క కార్పొరేట్ కంపెనీలకు 99 ఏళ్లకు ప్రభుత్వ భూములను లీజుకు ఇస్తున్నారని విమర్శించారు. ఈ లీజు విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు కలుగజేసుకొని పేదలు సాగు చేస్తున్న ఈ భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ల నుంచి భూములను కాపాడుకోవడంతో పాటు భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టాలని కోరారు. సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు జి.రాజు మాట్లాడుతూ.. పేదలకు చెందిన హెచ్‌ఒ ల్యాండ్స్ కోసం 2007 నుంచి వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. తోటపల్లి, చిన్న ఆగిరిపల్లి, వట్టిగుడిపాడు, ఈదులగూడెం తదితర గ్రామాల్లో అసైన్డ్ భూములు భూస్వాముల వద్ద ఉన్నాయని, వాటిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అప్పలస్వామి, జిల్లా సీనియర్ నాయకులు సత్తు కోటేశ్వరరావు, భూ పోరాట నాయకులు అర్జున్‌రావు, తాడి కుమారి తదితరులు పాల్గొన్నారు.

మానవీయ కోణంలో పరిష్కారం

- పర్యావరణాన్ని కాపాడుకుంటూనే న్యాయం
- కొల్లేరుపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పర్యావరణపరంగా కీలకమైన కొల్లేరు సరస్సును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. అదే సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యలను మానవీయ కోణంలో చూసి పరిష్కరించాల్సిన అవసరమూ ఉందని పేర్కొన్నారు. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణం, కాంటూరు అంశాలపై సిఎం సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలని, అందులోకి వెళ్తున్న డ్రెయిన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలని తెలిపారు. కొల్లేరు నుండి నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరు ఆక్రమణలు తొలగించి పూడిక తీయాలని పేర్కొన్నారు. అవుట్‌లెట్లు పూర్తిగా క్లియర్ చేయాలని, పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలని సూచించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ 20 వేల ఎకరాలు జిరాయితీ, డి పట్టా భూములకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ ప్రతిపాదనలను సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలని, పక్షులు పర్యావరణంతోపాటు ప్రజలకు కూడా న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు.

జూన్ 5న కోటి మొక్కలు

రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు జూన్5న కోటిమొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని, ఇందులో కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని సిఎం కోరారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్య, వైద్య సంస్థల వద్ద ట్రీగార్డులతో ప్లాంటేషన్ చేయాలని పేర్కొన్నారు.

డిఎస్‌సికి లైన్ క్లియర్

- స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

ప్రజాశక్తి - అమరావతి

మెగా డిఎస్‌సి-2025 నోటిఫికేషన్ మేరకు ఈ నెల 6న జరగబోయే రాత పరీక్ష సహా తదుపరి చర్యలను నిలిపివేయాలన్న వినతిని హైకోర్టు తోసిపుచ్చింది. పరీక్ష తదుపరి చర్యలన్నింటినీ నిలుపుదల చేసేందుకు నిరాకరించింది. స్టే విధించాలన్న పలువురు అభ్యర్థులు దాఖలు చేసిన అనుబంధ పిటిషన్లను కొట్టేసింది. హాల్ టిక్కెట్ల జారీ అయ్యాయని, పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయని, ఈ పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ నిలుపుదల చేస్తే స్టే వంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయబోమని వెల్లడించింది. స్టే ఇవ్వాలనేందుకు ప్రాథమిక ఆధారాలను పిటిషనర్లు సమర్పించలేదని తప్పుపట్టింది. బహుళ ప్రజా ప్రయోజనాలను కూడా దష్టిలో పెట్టుకుని స్టే ఇవ్వడం లేదని పేర్కొంది. స్టే ఇస్తే దాని ప్రభావం ఉద్యోగాల భర్తీపై ప్రతికూలంగా పడుతుందని, విధానపరమైన నిర్ణయాలు తీసుకునే హక్కు రాష్ట్రానికి ఉందని తేల్చుతూ జస్టిస్ కుంచెం మహేశ్వరరావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. డిఎస్‌సి-24కు వయసు పరంగా అర్హులైన వారి దరఖాస్తుదారులను కూడా 2025 డిఎస్‌సికి అర్హులుగా ప్రకటించాలంటూ కర్నూలు జిల్లాకు చెందిన బోయ కన్నయ్య సహా 13 మంది పిటిషన్లు వేశారు. గరిష్ట వయో పరిమితిని 44 నుంచి 45 ఏళ్లకు పెంపునకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. సిబిఎస్‌సి పదవ తరగతిలో మొదట భాషగా ఇంగ్లీషు, రెండో భాషగా తెలుగు చదివిన తమను మొదటి భాషగా తెలుగు చదివి ఉండాలన్న నిబంధనను సాకుగా చూపుతూ 2025 డిఎస్‌సికి అనర్హులుగా చేయడం అన్యాయమంటూ ఎమ్మిగనూరుకు చెందిన వి. సాంబశివ సహా నలుగురు విడిగా వ్యాజ్యాలు వేశారు. డిఎస్‌సి పరీక్ష సన్నద్ధతకు 45 రోజులే గడువు ఇచ్చారని, 90 రోజులు ఉండేలా మళ్లీ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరుతూ విజయనగరం జిల్లాకు చెందిన ఎం.షరీఫ్ సహా ఆరుగురు పిటిషన్లు వేశారు. వీరంతా మధ్యంతర పిటిషన్లల్లో డిఎస్‌సి రాత పరీక్ష, తదుపరి ప్రక్రియ నిలివేయాలన్న అభ్యర్థనను న్యాయమూర్తి తోసిపుచ్చారు.

ఎన్‌సిడిసి అవార్డుల దరఖాస్తుల పరిశీలనకు కమిటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సిడిసి) అందించే అవార్డులకు పిఎసిఎస్‌లు, ఎఫ్‌పిఒల నుంచి అందిన దరఖాస్తులను పరిశీలించేందుకు నలుగురు సభ్యులతో కూడిన కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ చైర్మన్‌గా సహకార శాఖ కమిషనర్, సహకార సంఘాల రిజిస్ట్రార్ (సిసి అండ్ ఆర్‌సిఎస్), మెంబర్ కన్వీనర్‌గా ఎన్‌సిడిసి ప్రాంతీయ సంచాలకులు (విజయవాడ), సభ్యులుగా ఆప్‌కాబ్ చైర్మన్, సహకార సంఘాల అదనపు రిజిస్ట్రార్ ఉంటారని పేర్కొన్నారు. స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, ఎంపిక చేసిన దరఖాస్తులను ఎన్‌సిడిసికి అందిస్తుంది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పిఎసిఎస్), రైతు ఉత్పత్తి సంస్థలు (ఎఫ్‌పిఒ)లకు రీజినల్ ఆవార్డ్స్ ఆఫ్ కోఆపరేటివ్ ఎక్స్‌లెన్స్, కోఆపరేటివ్ మెరిట్ -2025 పేరుతో అవార్డులు ప్రధానం చేసేందుకు ఎన్‌సిడిసి దరఖాస్తులను ఆహ్వానిస్తుందన్నారు. ఉత్తమ పిఎసిఎస్, ఉత్తమ ఎఫ్‌పిఒ, ఉత్తమ మహిళా పిఎసిఎస్ సహా మొత్తం ఐదు విభాగాల్లో పది అవార్డులను ఎన్‌సిడిపి అందించనుందని ఉత్తర్వుల్లో వెల్లడించారు. ఈ విభాగాల్లో మొదటి బహుమతికి 35 వేలు, రెండవ బహుమతికి 25 వేలు నగదు కూడా అందజేయనున్నట్లు వెల్లడించారు.

ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి ప్రకటించాల్సిందే..

- ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర
- అల్లూరి జిల్లాలో చైతన్య స్ఫూర్తి నింపుతున్న జీపుజాతా

పాడేరులో మాట్లాడుతున్న కిల్లో సురేంద్ర

ప్రజాశక్తి - విలేకరుల యంత్రాంగం

ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్‌సిలో షెడ్యూల్డ్ ప్రాంత టీచర్ పోస్టులను మినహాయించి, ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి ప్రకటించాల్సిందేనని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. పై డిమాండ్లపై గత నెల 31న పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన ప్రారంభమైన జీపుజాతా ఆదివారానికి మూడో రోజుకు చేరుకుంది. అల్లూరి జిల్లాలోని అరకులోయ మండలం నుంచి బయలుదేరి కించుమండ, హుకుంపేట, పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి ప్రాంతాల గుండా రాత్రికి రాజవొమ్మంగికి చేరుకుంది. ఈ జాతాకు అన్నిచోట్ల అపూర్వ ఆదరణ లభించింది. యాత్ర ఆద్యంతం ఆదివాసీలను చైతన్యవంతం చేస్తూ కదిలింది. ఆయా ప్రాంతాల్లో జరిగిన సభల్లో సురేంద్రతో పాటు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.అశోక్, యుటిఎఫ్ అల్లూరి జిల్లా అధ్యక్షులు వి.మహేశ్వరరావు మాట్లాడారు. ఎన్నికలకు ముందు గిరిజన ప్రాంతాల్లో నిరుద్యోగ అభ్యర్థులకు అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టాక ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ప్రస్తుతం ప్రకటించిన మెగా డిఎస్‌సిలో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఎన్నికల హామీలను అమలు చేయకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధపడతామని హెచ్చరించారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాగిన ధర్మన్న పడాల్, పొద్దు బాలదేవ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, ఆదివాసీ ప్రత్యేక డిఎస్‌సి సాధన కమిటీ నాయకులు కిల్లో జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

డిబిటి ద్వారా నగదు చెల్లింపులపై లోతైన అధ్యయనం చేస్తాం

- మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రేషన్ బియ్యం వద్దనుకునే కార్డుదారులకు డిబిటి ద్వారా నగదు చెల్లించే విషయంపై ప్రభుత్వం లోతైన అధ్యయనం చేయనుందని, అదే విదంగా పాలసీలో కూడా మార్పులు తీసుకురానున్నామని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడ కానూరులోని సివిల్ సప్లై కార్యాలయంలో సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడారు. పారదర్శకత కోసమే ప్రజాపంపిణీ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చామని, ఇంటింటికీ రేషన్ పేరుతో వైసిపి ప్రభుత్వం రూ.1,650కోట్లతో 9,360 ఎండియూ వాహనాలను కొనుగోలు చేసిందన్నారు. ఈ వాహనాల వల్ల వినియోగదారులకు ఎటువంటి ప్రయోజనం కలగలేదని మంత్రి పేర్కొన్నారు. జూన్ నెలలో మొదటి రెండు రోజుల్లోనే 34,81,202 కార్డులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మొదటి రోజు కొన్ని చోట్ల సర్వర్లు పనిచేయలేదని, తర్వాత వాటిని ఉపయోగంలోకి తేవడం జరిగిందన్నారు. కొన్ని చోట్ల వినియోగదారుల నుంచి బయో మెట్రిక్ వేయించుకున్న డీలర్లు సాయంత్రానికి ఆ బియ్యాన్ని మార్కెట్‌కు తరలించినట్లు ఆరోపణలు వచ్చాయని మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన సమాధాన మిస్తూ మొదటి రోజు సాంకేతిక సమస్య తలెత్తిన నేపథ్యంలో ఎక్కడైనా అటువంటివి జరిగే అవకాశం లేక పోలేదని, అటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పాఠశాల విద్యార్థులకు రుచికరమైన , పౌష్టికాహార భోజనం అందించేందుకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

వైఎస్ జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలి

వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెనాలి పర్యటన చేసే ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. ప్రశాంతమైన తెనాలి పట్టణంలోని ఐతానగర్‌ను వైసిపి హయాంలో గంజాయి అడ్డాగా మార్చిన సంగతిని జగన్ గుర్తు పెట్టుకోవాలన్నారు. తెనాలిలో గంజాయి మాఫియా రెండు గ్రూపులుగా విడిపోయి వారి హయాంలో దాడులు చేసుకున్న సంగతిని ప్రజలెవరూ మరిచిపోలేదన్నారు. ఏ రాజకీయపార్టీ నేతైనా పరామర్శలకు వెళ్ళడంలో తప్పులేదని, అదే సమయంలో మనం ఎవరిని పరామర్శిస్తున్నాం, వారు చేసిన నేరమేమిటి? అనే విషయాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. తెనాలిలో జగన్ పర్యటించి ప్రజల మధ్య చీలికలు తీసుకొచ్చి శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తున్నారని అన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను నిలిపివేయాలి

- ఐఎన్‌టియుసి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను తక్షణం కేంద్ర ప్రభుత్వం నిలిపివేయాలని ఐఎన్‌టియుసి నాయకులు నీరుకొండ రామచంద్రరావు డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 1572వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఐఎన్‌టియుసి కార్యకర్తలు, స్టీల్‌ప్లాంట్‌లోని వివిధ విభాగాల ఉద్యోగులు కూర్చున్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను నిరసిస్తూ నినాదాలు చేశారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ... కార్మిక హక్కులపై జరుగుతున్న దాడిని ఐక్య పోరాటాలతో అడ్డుకుంటామన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, యంత్రాల మరమ్మతులు చేపట్టాలని, పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాలని డిమాండ్ చేశారు. అంతవరకూ ఉక్కు పరిరక్షణ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

రాయలసీమ వర్సిటీలో డ్రోన్, క్వాంటం టెక్నాలజీ కోర్సులు

- వైస్ ఛాన్సలర్ వెంకట బసవరావు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఈ విద్యా సంవత్సరం డ్రోన్, క్వాంటం టెక్నాలజీకి సంబంధించిన సర్టిఫికెట్ కోర్సులను ప్రారంభిస్తున్నట్లు రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వెంకట బసవరావు తెలిపారు. వర్సిటీ సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వర్సిటీలో ఎంఎస్ ఫుడ్ టెక్నాలజీ, బికాం కంప్యూటర్ నాలుగు సంవత్సరాల కోర్సును ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఎఐ విభాగాలకు సంబంధించి రూ.రెండు కోట్లతో అధునాతన ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రూ.90 లక్షలతో ఇసిఇ ల్యాబ్‌ను నెలకొల్పుతున్నామని, ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పోస్టును డిప్యుటేషన్ ద్వారా భర్తీ చేస్తామని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం డిగ్రీ కళాశాలలో అఫిలియేషన్ పక్కాగా నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షల విభాగంలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని వెల్లడించారు. వర్సిటీ ఉద్యోగుల అటెండెన్స్‌లో ఎఫ్ఆర్ఎస్ పద్ధతిని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో రెక్టార్ ఎన్‌టికె నాయక్, రిజిస్ట్రార్ బిఆర్ విజయ్‌కుమార్ నాయుడు, వర్సిటీ ప్రిన్సిపల్ సివి కృష్ణారెడ్డి, సిడిసి డీన్ సుందరానందపుచ్చా, వర్సిటీ చీఫ్ వార్డెన్ నరసింహులు, ఎగ్జామినేషన్ డీన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పెరిగిన రాజ్యహింస

- వైసిపి ప్రధాన కార్యదర్శి సజ్జల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో ప్రభుత్వమే రాజ్యహింసకు పాల్పడుతోందని వైసిపి ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. గుంటూరు జిల్లా జైలులో సోమవారం మాజీ ఎంపి నందిగం సురేష్, మాచర్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తురకా కిషోర్‌లతో ఆయన ములాఖత్ అయ్యారు. అనంతరం మీడియాతో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రెడ్‌బుక్ పేరుతో ప్రభుత్వం తనకు నచ్చని వారిని హింసకు గురి చేస్తోందని, తప్పుడు కేసులతో జైలుకు పంపుతుందని ఆరోపించారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే హింస ప్రారంభమైందని, ఏడాదిగా వందలాది మందిని జైలుపాలు చేశారని విమర్శించారు. సోషల్ మీడియా పోస్టింగ్స్ పేరుతో అక్రమ అరెస్టులు చేస్తున్నారని, మాజీ ఎంపి నందిగం సురేష్‌పై ఇప్పటి వరకు 12, తురకా కిషోర్ పై ఎనిమిది కేసులు పెట్టారన్నారు. రాజ్యహింసపై ఉన్నత న్యాయస్థానాలు జోక్యం చేసుకోవాలని కోరారు.

తెనాలి ఘటనలో ఎస్‌పిని సస్పెండ్ చేయాలి

- మాజీ ఎంపి హర్షకుమార్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రెండ్రోజుల వ్యవధిలో గుంటూరు జిల్లా తెనాలిలో జరిగిన రెండు ఘటనలపై ఎస్‌పిని వెంటనే సస్పెండ్ చేయాలని మాజీ ఎంపి జివి.హర్షకుమార్ డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరంలోని రాజీవ్ గాంధీ విద్యాసంస్థల కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెనాలిలో యువకులను దారుణంగా కొట్టి వేధించడానికి కారకులైన ఎస్‌పిని, ఇద్దరు సిఐలను వెంటనే విధుల నుంచి తొలగించాలని, పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న బంగారు వ్యాపారి సిద్దేష్ జైన్ వ్యవహారంపై హైకోర్టు స్పందించి సుమోటోగా కేసు నమోదు చేయాలని కోరారు. దళిత, మైనార్టీలకు చెందిన వారిని ఇష్టమొచ్చినట్టుగా కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. వారిపై ఇంతవరకు ఎటువంటి కేసులూ లేనప్పటికీ రౌడీషీట్ ఉన్నట్టుగా కోర్టుకు నివేదిక ఇవ్వడం దారుణమన్నారు. ఈ ఘటనలపై చర్యలు తీసుకోకపోతే 'చలో తెనాలి'కి పిలుపునిస్తామని హెచ్చరించారు. మతతత్వ పార్టీతో పొత్తు పెట్టుకుని చంద్రబాబు లౌకికవాదం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తిరుపతి లడ్డూ ఘటనపై సిట్ వేసి ఏం సాధించారని నిలదీశారు. తొక్కిసలాట జరిగి యాత్రికులు చనిపోతే కనీసం కేసు కూడా నమోదు చేయలేదన్నారు. పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మృతిపై చంద్రబాబు చాలా దారుణంగా మాట్లాడుతున్నారని, సహజ మరణం పొందినట్టుగా వ్యంగంగా మాట్లాడటం సరికాదన్నారు. దీనిపై ఆయన వెంటనే క్రైస్తవ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నెల నాలుగున హైకోర్టులో ఈ కేసు వాదనలు వినిపిస్తామని తెలిపారు. సనాతన ధర్మం గురించి పవన్ కల్యాణ్‌కు ఏం తెలుసని ప్రశ్నించారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో దళితులను గ్రామ బహిష్కరణ చేస్తే స్పందించిన పాపాన పోలేదని విమర్శించారు.

జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో శ్రీచైతన్య ఆధిపత్యం

- టాప్ 100 లోపు అత్యధిక ర్యాంక్‌లు

ప్రజాశక్తి - హైదరాబాద్

ఐఐటి-జెఇఇ అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాల్లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌తో పాటు ఓపెన్ కేటగిరిలో 3,5,6,11 ర్యాంక్‌లతో శ్రీచైతన్య తన అధిపత్యాన్ని కొనసాగించినట్లు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. వంగల అజయ్ రెడ్డి 300కు 300 మార్కులతో (జనరల్-ఇడబ్ల్యుఎస్) 1వ ర్యాంక్‌ను సాధించారని వెల్లడించింది. ఓపెన్ కేటగిరీలో టాప్ 10 లోపు మూడు ర్యాంక్‌లతో పాటు 20 లోపు 7 ర్యాంక్‌లు, 50 లోపు 19 ర్యాంక్‌లు, 100లోపు 29 ర్యాంక్‌లు పొందారని పేర్కొంది. ఈసారి కూడా ఐఐటిల్లో మొదటి వరుసతో పాటు మొత్తం సీట్లలోనూ అత్యధిక శాతం శ్రీ చైతన్య విద్యార్థులదేనని ఆ సంస్థ అకడమిక్ డైరెక్టర్ సుష్మ హర్షం వ్యక్తం చేశారు. దేశంలో నిష్ణాతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిస్తూ... అనితరసాధ్యమైన ప్రోగ్రాములతో, మైక్రోషెడ్యూల్స్, ఆలిండియా టెస్ట్‌సిరీస్ ప్రోగ్రాములతో మాత్రమే ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని సుష్మ అభినందించారు.

జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో నారాయణ ఏకచత్రాధిపత్యం

- టాప్ 10లో ఐదు ర్యాకులు

ప్రజాశక్తి - హైదరాబాద్

జెఇఇ అడ్వాన్స్‌డ్- 2025 ఫలితాలలో నారాయణ విద్యార్థులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో మాజిద్ హుస్సేన్ మూడవ ర్యాంక్, పార్థ్ మందర్ వార్థక్ నాల్గవ ర్యాంకు, అక్షత్ చౌరాసియా ఆరవ ర్యాంక్, సాహిల్ డియోకు ఏడవ ర్యాంక్, వడ్లమూడి లోకేష్ 10వ ర్యాక్‌లతో టాప్ 10లో ఐదు ర్యాంక్‌లతో ఏకచత్రాధిపత్యాన్ని కొనసాగించామని ఆ సంస్థ పేర్కొంది. టాప్ 100 లోపు 43 ర్యాంకులు తమవేనని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ సింధూర నారాయణ, పి.శరణి నారాయణ తెలిపారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో టాప్ ర్యాంక్‌లు సాధించి ఐఐటి ఆశయాలను సాకారం చేయటంలో వేరెవ్వరూ తమకు సాటిలేరని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 180000 మందికి పైగా విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షా ఫలితాలలో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని తెలిపారు. అనితరసాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రాముల్లో, మైక్రోషెడ్యూల్, బెస్ట్ స్టడీమెటీరియల్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, టాప్ ఫ్యాకల్టీతోనే ఇంతటి ఘన విజయాన్ని సాధించామని సింధూర నారాయణ తెలిపారు. టాప్ ర్యాంకులు సాధించిన వారిలో అత్యధిక సంఖ్యలో నారాయణ స్కూల్స్‌లో చదివిన విద్యార్థులే ఉన్నారని శరణి నారాయణ అన్నారు.

విశ్వభారతి విద్యార్థికి ఒబిసి కేటగిరిలో ఆలిండియా 2వ ర్యాంకు

ప్రజాశక్తి - యంత్రాంగం


పల్లా భరత్‌చంద్ర

కృష్ణా జిల్లా గుడివాడలోని విశ్వభారతి ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థి పల్లా భరత్‌చంద్రకు జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఒబిసి కేటగిరిలో ఆలిండియా రెండవ ర్యాంకు, ఓపెన్ కేటగిరిలో 21వ ర్యాంకు సాధించారు. కళాశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ, డైరెక్టర్ ఆర్. మంజుల మీడియాతో మాట్లాడుతూ.. 100లోపు ఏడు జాతీయస్థాయి ర్యాంక్‌లు సాధించామని, 1000లోపు 29 మంది విద్యార్థులు ఆలిండియా ర్యాంక్‌లు సాధించారని తెలిపారు.

విజయనగరం జిల్లా చీపురుపల్లి పట్టణానికి చెందిన కింతలి రేష్మ ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 58వ ర్యాంకు సాధించారు. రామభద్రపురం మండలం ఆరికతోట గ్రామానికి చెందిన జాగాన యోగేశ్వర్ ఆలిండియా జనరల్ కేటగిరిలో 284వ ర్యాంకు, ఒబిసి కేటగిరిలో 40వ ర్యాంకు సొంతం చేసుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలంలోని పనస నందివాడకు చెందిన కొరికాన రసజ్ఞ ఆలిండియా జనరల్ కేటగిరీలో 78వ ర్యాంకు, ఒబిసి కేటగిరిలో 8వ ర్యాంకు సాధించారు.

జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాలు వెల్లడి

- ఢిల్లీ జోన్ రజిత్ గుప్తాకు టాప్ ర్యాంక్
- మహిళల్లో దేవదుత్తా మాఝీ..

న్యూఢిల్లీ : ఐఐటిల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జెఇఇ అడ్వాన్స్‌డ్ 2025 పరీక్షా ఫలితాలను సోమవారం ప్రకటించారు. ఢిల్లీ జోన్‌కు చెందిన రజిత్ గుప్తా టాప్ ర్యాంక్ సొంతం చేసుకున్నారని పరీక్ష నిర్వహించిన ఐఐటి కాన్పూర్ అధికారులు వెల్లడించారు. మే 18న నిర్వహించిన పేపర్ 1, పేపర్ 2లకు మొత్తం 1,80,422 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. 54,378 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారని, వీరిలో 9,404 మంది మహిళా అభ్యర్థులని చెప్పారు.

కోటా నివాసి రజిత్ గుప్తా మొత్తం 360 మార్కులకు గాను 332 మార్కులు సాధించి కామన్ ర్యాంక్ లిస్టు (సిఆర్‌ఎల్)లో టాప్ ర్యాంకర్‌గా నిలిచాడని చెప్పారు. ఇక మహిళా అభ్యర్థుల్లో ఐఐటి ఖరగ్‌పూర్ జోన్‌కు చెందిన దేవదుత్తా మాఝీ 312 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. ఆమెకు సిఆర్‌ఎల్‌లో 16వ ర్యాంక్ లభించింది. జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షను 116 మంది విదేశీ అభ్యర్థులు రాసారని, వీరిలో 13 మంది ఉత్తీర్ణులయ్యారని అధికారులు చెప్పారు. టాప్-100 ర్యాంక్‌ల్లో నిలిచిన వారిలో బాంబే, ఢిల్లీ జోన్ల నుంచి చెరో 31 మంది ఉన్నారు. ఐఐటి హైదరాబాద్ నుంచి 23 మంది ఉన్నారు. కాన్పూర్ జోన్ నుంచి నలుగురు, ఖరగ్‌పూర్ జోన్ నుంచి ఐదుగురు, రూర్కీ నుంచి ఆరుగురు ఉన్నారు.

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 301 | విజయవాడ, మంగళవారం 3 జూన్ 2025 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 3 June 2025 | Rs

డిఎస్సీ ప్రత్యేకం - ఎస్‌ఎ/ఎస్‌జిటి

- విద్యా రంగ దృక్పథాలు - ప్రాక్టీస్ ప్రశ్నలు

9

కొత్త ఛాంపియన్ ఎవరో..?

8

నేడు పంజాబ్-బెంగళూరు జట్ల మధ్య ఐపిఎల్ సీజన్-18 ఫైనల్

పొంచి వున్న వర్ష ముప్పు • రాత్రి 7.30గం॥లకు

ఐసిహెచ్‌ఆర్ కుంభకోణంలో
పరివార్ శక్తులు..!

రంగంలోకి విజిలెన్స్ కమిషన్, విద్యా శాఖ
ఆడిట్‌లో బయటపడిన అక్రమాలు, అవకతవకలు

న్యూఢిల్లీ : ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లోకి చొరబడిన సంఘ్ పరివార్ చరిత్రను వక్రీకరించడంతోపాటు అక్కడ భారీ కుంభకోణాలకు పాల్పడుతోంది. తాజాగా భారత చారిత్రక పరిశోధనా మండలి (ఐసిహెచ్‌ఆర్) లావాదేవీలకు సంబంధించి జరిపిన ఆడిట్‌లో రూ.14.03 కోట్ల మేరకు ఆర్థిక అవకతవకలు వెలుగుచూశాయి. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా అధికారంలోకి వచ్చిన తొలి మూడు సంవత్సరాల కాలంలో ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థ అయిన అఖిల భారతీయ ఇతిహాస్ సంకలన్ యోజన (ఎబిఐఎస్‌వై)కు చెందిన పలువురు సభ్యులు న్యూఢిల్లీలోని ఐసిహెచ్‌ఆర్‌లో కీలక పదవుల్లో నియమితులయ్యారు. భారత చరిత్రను తిరగరా యాలన్న సంఘ్ పరివార్ లక్ష్యంలో వీరు భాగ స్వాములయ్యారు. ఆర్‌ఎస్‌ఎస్ ఢిల్లీ కార్యాలయంలోనే ఎబిఐఎస్‌వై కార్యాలయం కూడా ఉంది. ఆర్‌ఎస్‌ఎస్ సానుభూతిపరులతో నిండిన ఈ సంస్థ సభ్యుల నేతృత్వంలో ఐసిహెచ్‌ఆర్‌లో సైద్ధాంతిక మార్పులు చోటు చేసుకున్నాయి. వాటితోపాటే అవినీతి, ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఆరోపణలు చాలా తీవ్రమైనవి కావడంతో కేంద్ర ప్రభుత్వం వీటిని పరిగణనలోకి తీసుకోవాల్సి వచ్చింది. ఐసిహెచ్‌ఆర్‌లో అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఎబిఐఎస్‌వైకి చెందిన నలుగురు సభ్యులపై మే ప్రారంభంలో కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సివిసి) అభియోగాలు మోపింది. వీరితోపాటు మరో

ఐసిహెచ్‌ఆర్ మాజీ, ప్రస్తుత అధికారులు, ఎబిఐఎస్‌వై సభ్యులు నరేంద్ర శుక్లా, ఓం జీ ఉపాధ్యాయ, సౌరభ్ కుమార్ మిశ్రా, ఉమేష్ అశోక్ కదమ్

11 మంది ప్రస్తుత, మాజీ అధికారులపై పెనాల్టీ ప్రొసీడింగ్స్ ప్రారంభించా ల్సిందిగా (జరిమానాలు విధించేందుకు చర్యలు) విద్యా శాఖకు సూచించింది.

లోక్‌పాల్‌కు ఫిర్యాదులు

ఐసిహెచ్‌ఆర్‌లో ఆర్థిక వ్యవహారాలు, నియామకాలు, పదోన్నతులకు సంబంధించి అవకతవకలు జరిగాయంటూ 2022, 2023లో లోక్‌పాల్‌కు రెండు ఫిర్యాదులు అందాయి. దీంతో మండలిలో చోటు చేసుకుంటున్న అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. వెంటనే కేంద్ర విజిలెన్స్ కమిషన్‌తో పాటు విద్యాశాఖ కూడా సమాంతరంగా దర్యాప్తు మొదలు పెట్టింది. ఐసిహెచ్‌ఆర్ పుస్తకాలను ఆడిట్ చేయగా రూ.14.03 కోట్ల మేరకు ఆర్థిక అవకతవకలు బయటపడ్డాయి. మండలికి తమ పరిశోధనలు సమర్పించని స్కాలర్లకు కూడా రూ.7.4 కోట్ల మేర గ్రాంట్లు అందజేసినట్లు వెల్లడైంది. సీనియర్ అధికారులు డబ్బును విచ్చలవిడిగా, నిర్లక్ష్యంగా ఖర్చు చేశారని ఆడిట్‌లో తేలింది. సీనియర్ అధికారులు ఎడిట్ చేసిన ఒక పుస్తకం ప్రచురణకు రూ.30 లక్షలు ఖర్చు చేయాలని మండలి నిర్ణయించడం ఇందుకు స్పష్టమైన ఉదాహరణగా నిలిచింది.

వీరిపైనే ఆరోపణలు

నిర్ణయాలు తీసుకోవడంలో పారదర్శకత పాటించలేదని, నియమ నిబంధనలను మిగతా 5లో

లారీని ఢీకొన్న కారు

తూర్పుగోదావరిలో
ఘోరం

- లారీని ఢీకొన్న కారు
- ఐదుగురు దుర్మరణం

ప్రజాశక్తి - రాజానగరం(తూర్పుగోదావరి)

తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం వడిశలేరు వద్ద ఎడిబి రహదారిపై సోమవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మరణించారు. మృతుల్లో ఐదేళ్ల చిన్నారి ఉన్నారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. రాజానగరం మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన రేలంగి శివన్నారాయణ, ఆయన భార్య దేవి, కుమార్తెలు హర్షిత, వర్షిత, రాజమహేంద్రవరం రూరల్ మండలం పిడుంగొయ్యిలో నివాసం ఉంటున్న బావమరిది తీగిరెడ్డి శివ, ఆయన భార్య భవాని, కుమార్తె సాన్వితో కలిసి కారులో సోమవారం ఉదయం కాకినాడ బీచ్‌కు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో రంగపేట మండలం వడిశలేరు పెట్రోల్ బంకు వద్దకు వచ్చేసరికి ఆగి ఉన్న లారీని వెనుకవైపు నుంచి కారు ఢీ కొన్నది. ఈ ప్రమాదంలో శివన్నారాయణ (45), దేవి (32), హర్షిత (12), శివ (42), సాన్వి (5) అక్కడికక్కడే మరణించారు. తీవ్రగాయాలైన భవాని, వర్షిణిలను చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉందని బంధువులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు రంగంపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

సిఆర్‌డిఎ 48వ అథారిటీ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

పూలింగ్‌కు ఇవ్వకపోతే
సేకరణ

- సిఆర్‌డిఎ సమావేశంలో అదనపు భూమిపై నిర్ణయం
- వెల్లడించిన మంత్రి నారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతిలో కావాల్సిన అదనపు భూమిని పూలింగ్ పద్ధతిలో సేకరించాలని, రైతులు ముందుకురాకపోతే భూ సేకరణ చట్టం ప్రకారం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన సోమవారం ఉదయం జరిగిన సిఆర్‌డిఎ 48వ అథారిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఇప్పటికే పూలింగ్ పద్ధతిలో తీసుకున్న భూములను తాకట్టు పెట్టి నిధులు తీసుకురావలని, ధర పెరిగిన తరువాత ఆ భూములను వేలం వేసి అప్పులు తీర్చాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారామణ మీడియాకు వివరించారు. రాష్ట్ర పరిపాలన కోసం నిర్మిస్తున్న అడ్మినిస్ట్రేషన్ భవనాల్లోని జిఎడి, హెచ్‌ఒడి టవర్లలో 1,2,3,4 నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని ఆయన చెప్పారు. జిఏడి టవర్ నిర్మాణ పనులను ఎన్‌సిసి కంపెనీ దక్కించుకుందని తెలిపారు. టవర్ 1,2 పనులను షాపూర్‌జీ పల్లోంజి, 3, 4 పనులను ఎల్‌అండ్‌టి దక్కించుకున్నాయని తెలిపారు. జిఏడి టవర్‌కు మొత్తం రూ.882 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు.. రాబోయే 50 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయస్థాయిలో విమానాశ్రయం 5000 ఎకరాల్లో నిర్మించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సమీకరించిన 34 వేల ఎకరాల భూమి విలువ నిలబడాలంటే స్మార్ట్ ఇండస్ట్రీస్ కూడా రావాల్సి ఉందని, దీనికోసం అదనపు భూములు సమీకరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. పెదకూరపాడు నియోజకర్గంలో 24 వేల ఎకరాలకు ఆమోదం వచ్చిందని, తుళ్లూరు నియోజకవర్గంలో మూడు గ్రామాల్లో 12 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సిద్ధపడ్డారని వివరించారు. దీంతోపాటు 2,500 ఎకరాల్లో హైదరాబాద్ జాతీయ రహదారికి అవతల ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ నిర్మించాలని ప్రతిపాదన ఉందని తెలిపారు. ఇప్పటికే రాజధానిలో 120 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ కోర్ ఏరియా ఉందని వివరించారు. అంతర్జాతీయ క్రీడా సదుపాయాల కోసం అదనపు భూమి తీసుకుంటామని వివరించారు. కృష్ణానది, జాతీయ రహదారులు, ఇన్నర్ రింగ్‌రోడ్డు మధ్యలో మొత్తం కార్యాచరణ ఉంటుందని వివరించారు. రాజధాని పరిధిలో విద్యా, వైద్య సంస్థలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు ఇవ్వాలని అథారిటీ సమావేశంలో నిర్ణయించినట్లు మంత్రి పేర్కొన్నారు. సీడ్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ఏర్పాటుపై సింగపూర్ కంపెనీతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.

అన్నా వర్శిటీ అత్యాచారం కేసులో
జ్ఞానశేఖర్‌కు 30ఏళ్ల యావజ్జీవం

- మహిళా న్యాయస్థానం తీర్పు

చెన్నై : అన్నా యూనివర్శిటీలో అత్యాచారం కేసులో దోషిగా తేలిన జ్ఞానశేఖర్‌కు 30ఏళ్లపాటు యావజ్జీవం విధిస్తూ చెన్నైలోని మహిళా న్యాయస్థానం సోమవారం తీర్పు ఇచ్చింది. మధ్యలో ఎలాంటి బ్రేక్ లేకుండా మొత్తంగా శిక్షను అనుభవించాల్సిందేనని స్పష్టం చేసింది. మొత్తంగా రూ.90 వేల జరిమానా కూడా విధించింది. జ్ఞానశేఖర్ యూనివర్సిటీ సమీపంలో బిర్యానీ పాయింట్ నడిపేవాడు. తాను యూనివర్సిటీ ఉద్యోగినని చెప్పుకునేవాడు. గతేడాది డిసెంబరు 23న అన్నా యూనివర్శిటీ కేంపస్‌లో తన స్నేహితుడితో కూర్చుని వున్న కాలేజీ విద్యార్థిని బెదిరించి ఆమెపై జ్ఞానశేఖర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. దాన్ని వీడియోలు తీసిన జ్ఞానశేఖర్ తనపై ఫిర్యాదు చేస్తే సోషల్ మీడియాలో పెడతానని ఆమెను బెదిరించాడు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ కేసులో జ్ఞానశేఖర్‌కు వ్యతిరేకంగా పోలీసులు వంద పేజీల చార్జిషీట్‌ను దాఖలు చేశారు. మొత్తంగా భారతీయ న్యాయ సంహిత (బిఎన్‌ఎస్)లోని సెక్షన్ 64(1) (అత్యాచారం)తో సహా 11 సెక్షన్లపై వివిధ నేరాలు నమోదు చేయగా, 11 నేరాలు రుజువయ్యాయి. గత వారమే జ్ఞానశేఖర్‌ను దోషిగా నిర్ధారించిన మహిళా న్యాయస్థానం తీర్పును సోమవారానికి రిజర్వ్ చేసింది. బిఎన్‌ఎస్, సమాచార సాంకేతిక చట్టం, తమిళనాడు మహిళా వేధింపుల నిరోధక చట్టంలో పలు సెక్షన్లపై కేసులు నమోదు చేయగా, వివిధ సెక్షన్ల కింద వివిధ రకాల శిక్షలను విధించింది. వీటిలో ఒకనెల నుండి పదేళ్ల వరకు శిక్షలు వున్నాయి. ఆ శిక్షలన్నింటినీ ఏకకాలంలో అనుభవించాలని కోర్టు స్పష్టం చేసింది. వివిధ రకాల నేరాలకు వేసిన జరిమానాలు కలిపి మొత్తంగా రూ.90వేలు జరిమానా విధించింది. ఈ నేరంలో దోషిగా తేలిన జ్ఞానశేఖర్‌కు తప్ప మరెవరికీ ప్రమేయం వున్నట్లు కనిపించడం లేదని అందుబాటులో వున్న సాక్ష్యాధారాలను బట్టి స్పష్టమైందని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. ఎఫ్‌ఐఆర్ లీక్ కేసులో పోలీసు డిపార్ట్‌మెంట్ చేసిన పొరపాట్లకు, బాధితురాలు, ఆమె కుటుంబం అనుభవించిన మానసిక వేదనకు తక్షణమే తమిళనాడు ప్రభుత్వం బాధితురాలికి రూ.25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను మహిళా న్యాయస్థానం తన తీర్పులో ప్రస్తావించింది. వివిధ చట్టాల కింద బాధితురాలు ఇంకా నష్టపరిహారం కోరాలనుకుంటే హైకోర్టు మంజూరు చేసిన తాత్కాలిక నష్టపరిహారం అడ్డంకి కాబోదని కూడా స్పష్టం చేసింది.

నీట్ పిజి 2025 వాయిదా

న్యూఢిల్లీ : జాతీయస్థాయిలో నిర్వహించే నీట్ పిజి-2025ను వాయిదా వేస్తూ నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బిఇఎంఎస్) నిర్ణయం తీసుకుంది. వైద్య విద్యలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల కోసం నీట్ పిజిని ఒకే షిఫ్ట్‌లో పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ముందుగా విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 15న నీట్ పిజి పరీక్ష రెండు షిఫ్ట్‌ల్లో జరగదని ఎన్‌బిఇఎంఎస్ తాజాగా స్పష్టం చేసింది. అభ్యర్థులందరూ ఒకే షిఫ్ట్‌లో పరీక్ష రాసే విధంగా అదనపు పరీక్షా కేంద్రాలు, అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. త్వరలో పరీక్ష తేదీని అధికారిక వెబ్‌సైట్‌లో తెలియజేస్తామని వెల్లడించింది. సిటి ఇంటిమేషన్ స్లిప్, అడ్మిట్ కార్డు విడుదల తేదీలను కూడా త్వరలో వెల్లడిస్తామని తెలిపింది.

ఇంత ఖర్చుతో తరలింపా..?

- బనకచర్లపై కేంద్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి ప్రశ్న
- కృష్ణానది ప్రాజెక్టులను ఏమి చేస్తారని ఆరా
- సమగ్ర నివేదిక ఇవ్వాలని రాష్ట్ర అధికారులకు ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

'ఇన్ని వేల కోట్ల రూపాయలతో నీటిని తరలింపా? అయినా కృష్ణానది పై ప్రాజెక్టులున్నాయి. వాటిలో నీరుంది. అంత ఖర్చు పెట్టి గోదావరి నీటిని తీసుకురావడం ఎందుకు?' అని బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనలపై కేంద్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి సజ్జన్ సింగ్ యాదవ్ రాష్ట్ర అధికారులను ప్రశ్నించినట్లు తెలిసింది. . రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పియూష్‌కుమార్, జలవనరులశాఖ సలహాదారు వెంకటేశ్వరరావు ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక అంశాలను, ఖర్చు వివరాలనూ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సోమవారం ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన అనేక ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. సమావేశానికి హాజరైన రాష్ట్ర అధికారులు ప్రాజెక్టు ప్లాను, అదనపు కాలువలు, కొత్త నిర్మాణం, టన్నెల్స్ నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రిజర్వాయర్లు, వాటిల్లో బనకచర్లకు వినియోగించుకునే వాటి వివరాలను చెప్పి, ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రాథమికంగా రూ.81 వేల కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. దీనివల్ల గోదావరి మిగులు జలాలను కరువు ప్రాంతంగా ఉన్న రాయలసీమకు అందించొచ్చని, లక్షలాది ఎకరాలు సస్యశ్యామలం అవడంతోపాటు తాగునీటి సమస్య కూడా పరిష్కారం అవుతుందని వారు తెలిపారు. దీనిపై స్పందించిన ఆయన గోదావరి నుండి కృష్ణానదికి, అక్కడినుండి ప్రతిపాదిత ప్రాంతానికి నీటిని తీసుకెళ్లడం సుదూరంగా ఉందని, అంత ఖర్చుచేసి నీటిని తరలించడంపై ఆసక్తి ఏమిటో చెప్పాలని కోరినట్లు తెలిసింది. విశ్వసనీయ సమచారం ప్రకారం కృష్ణానదిపై ఇప్పటికే కొన్ని ప్రాజెక్టులను చూపించారని, అధికారులు చెబుతున్న ప్రాంతంలో ఇప్పటికే రిజర్వాయర్లు ఉన్నాయని, వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అభివృద్ధి చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఉన్న ప్రాజెక్టులను సక్రమంగా, సమగ్రంగా వినియోగించుకుంటే బనకచర్ల అవసరం ఏమిటని అడిగారు. 'సుదీర్ఘ టన్నెల్స్ నిర్మాణం భౌగోళికంగా సాధ్యమవుతుందా ? అయితే టన్నెల్ నిర్మాణాలకు ఎంతకాలం పడుతుంది' అని కూడా ఆయన అడిగినట్లు తెలిసింది. వేలకోట్ల అంశం కనుక పూర్తిస్థాయి వివరాలూ ఉంటే ఇంకా సమగ్రంగా ఉంటుందని, దీనిపై తయారు చేసిన డిపిఆర్‌లు, ప్రాజెక్టు పీజుబిలిటీకి సంబంధించిన నివేదికలూ సమర్పించాలని, వాటిని ఉన్నతాధికారులకు వివరిస్తానని చెప్పినట్లు తెలిసింది. ఇతర రాష్ట్రాలతో సమస్యలు ఉత్పన్నమైతే పెట్టిన ఖర్చు వృథాగా పోయే అవకాశం ఉంటుందని, ఆ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని నివేదిక ఇవ్వాలని సూచించినట్లు సమాచారం. ప్రస్తుత కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులు వాటి ఆధారంగా నడుస్తున్న రిజర్వాయర్లు, లిఫ్టులు, ప్రస్తుత వాటి నిర్వహణ ఎలా ఉందనే అంశాలనూ సమర్పించాలని కోరినట్లు తెలిసింది. సందేహాలపై జలవనరులశాఖ సలహాదారు వెంకటేశ్వరరావు వివరించినా మరోసారి పూర్తి నివేదిక ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. దీనిపై గతంలో జలవనరులశాఖ అధికారులకు నివేదికలు ఇచ్చినా ఆర్థిక అంశాలు కావడంతో రాష్ట్ర అధికారులు సోమవారం పూర్తిస్థాయి ప్రాజెక్టు నివేదికను వివరించారు.

ఆర్మీ శిబిరంపై విరిగిపడ్డ కొండచరియలు

- ముగ్గురు సైనికులు మృతి
- మరో తొమ్మిది మంది గల్లంతు
- కొనసాగుతున్న గాలింపు చర్యలు
- 1600 మందికి పైగా పర్యాటకులను కాపాడిన ఆర్మీ

గ్యాంగ్‌టక్ : ఉత్తర సిక్కింలోని ఛాతెన్ వద్ద గల మిలటరీ కేంప్‌పై కొండచరియలు విరిగిపడడంతో ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మరో తొమ్మిదిమంది గల్లంతయ్యారు. మంగన్ జిల్లాలోని లాచెన్ పట్టణానికి సమీపంలో ఆదివారం రాత్రి 7గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగిందని రక్షణ శాఖ అధికారి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో గత రెండు మూడు రోజులుగా భారీ వర్షాలు పడుతుండడంతో కొండచరియలు కూలి పడ్డాయని తెలిపారు. లాచెన్ నదిలోని నీటి మట్టం కూడా బాగా పెరిగిందని, చనిపోయినవారిని గుర్తించామని పేర్కొన్నారు. వారి మృతదేహాలను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో నలుగురు సైనికులకు స్వల్ప గాయాలయ్యాయని చెప్పారు. వాతావరణం అత్యంత ప్రతికూలంగా వున్నప్పటికీ గల్లంతైన వారిని కనుగొనేందుకు సహాయక బృందాలు 24గంటలుగా శ్రమిస్తున్నాయని, సబ్ డివిజనల్ పోలీసు అధికారి అరుణ్ తాతల్ చెప్పారు. మృతుల కుటుంబాలకు ఆర్మీ తీవ్ర సంతాపాన్ని తెలియజేసింది. వారికి అవసరమైన సాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చినట్లు సదరు అధికారి తెలిపారు. లాచెన్‌కు దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో ఛాతెన్ ప్రాంతంలో సైనిక శిబిరాలు చాలా వున్నాయి. ఈ ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీనివల్ల ఉత్తర సిక్కింలో చాలా ప్రాంతాలకు సంబంధాలు తెగిపోయాయి.

గత గురువారం పర్యాటకులు ప్రయాణిస్తున్న వాహనం పొంగిపొర్లుతున్న తీస్తా నదిలో కొట్టుకుపోవడంతో అందులో ప్రయాణిస్తున్న తొమ్మిది మంది మరణించారు. పలు ప్రాంతాల నుండి ఇటువంటి వార్తలు వస్తూనే వున్నాయి. భారీ వర్షాల కారణంగా మే 30వ తేదీ నుండి చిక్కుకుపోయిన 1600మందికి పైగా పర్యాటకులను సోమవారం ఉదయం కాపాడినట్లు అధికారులు తెలిపారు. లాచెన్, లచుంగ్ ప్రాంతాలు 2700 మీటర్ల కన్నా ఎత్తులో వున్నాయి. పర్యాటకులు ఎక్కువగా ఇక్కడ ప్రకృతి సౌందర్యాన్ని వీక్షించడానికి వస్తూ వుంటారు.

కాపు ఉద్యమకారులపై మళ్లీ కేసుల కలకలం

- తుని ఘటన తీర్పుపై అప్పీల్‌కు ప్రభుత్వం సిద్ధం

విజయవాడ : కాపులకు రిజర్వేషన్ల కోసం అప్పట్లో ఉద్యమం చేసిన వారిపై కొట్టివేసిన కేసులను కూటమి ప్రభుత్వం తిరగదోడుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తుని సమీపంలో జరిగిన రైలు దగ్ధం ఘటనలో కాపు ఉద్యమకారులపై కేసులు కొట్టేస్తూ రైల్వే కోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్‌కు వెళ్లాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తోంది. రైల్వే కోర్టు తీర్పును హైకోర్టులో అప్పీల్ చేయాలని పిపికి ఆదేశిస్తూ హోం శాఖ ఉత్తర్వులు చేసినట్లు సమాచారం. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ సమయంలో రైల్వే కోర్టు ఈ తీర్పు ఇచ్చింది. అయితే కూటమి ప్రభుత్వం తుని ఘటనలో కాపు ఉద్యమకారుల కేసులను మళ్లీ విచారించేందుకు సిద్ధమైంది. దీంతో ముద్రగడ పద్మనాభం, ఇతర కాపు నాయకులపై పాత కేసుల పునర్విచారణ చేసే అవకాశం ఉంది.

ఇద్దరు 'ఉపాధి' కార్మికులు మృతి

వేర్వేరు జిల్లాల్లో ఘటనలు

ప్రజాశక్తి- పాతపట్నం (శ్రీకాకుళం జిల్లా), కాజులూరు (కాకినాడ జిల్లా)

ఇద్దరు ఉపాధి కార్మికులు మృతి చెందారు. వేర్వేరు జిల్లాల్లో సోమవారం ఈ ఘటనలు చేసుకున్నాయి. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తోటి ఉపాధి కార్మికులు కోరుతున్నారు. మృతుల కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.... శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలోని కొత్తదేవాంగుల వీధికి చెందిన ఎర్ర రామారావు (64) తమ గ్రామానికి కిలోమీటరు దూరంలోగల నీలమణి ఆలయం వెనుక ఉన్న చెరువులో జరుగుతున్న ఉపాధి పనులకు వెళ్లారు. అనంతరం ఆయాసంగా ఉందంటూ కూర్చున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ సుయోదన ఆయన వద్దకు వెళ్లి మస్టర్ (హాజరుకు వేలి ముద్రలు) వేయిస్తుండగా రామారావు కుప్పకూలి పోయారు. తోటి ఉపాధి కార్మికులు ఆయనను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. ఎండ తీవ్రంగా ఉండడంతో వడదెబ్బకు మృతి చెందాడని తోటి కార్మికులు తెలిపారు. ఆయనకు భార్య జయమ్మ, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

ఘటనా ప్రాంతంలో మరణించిన వెంకటరావు

కాకినాడ జిల్లా కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామానికి చెందిన వినకోటి వెంకటరావు (72) తమ గ్రామ శివారులో జరుగుతున్న ఉపాధి పనులకు వెళ్లారు. పని చేస్తుండగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయారు. స్థానికులు సపర్యలు చేసినా ఫలితం లేకపోయింది. పని ప్రదేశంలోనే మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఘటనా స్థలాన్ని గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాస్, ఎపిఒ వెంకటలక్ష్మి పరిశీలించారు.

సంపాదకీయం

ఆహార హక్కుపై దాడి

'పేద ప్రజలకు 'అన్న' వరం' ఒకప్పుడు రాష్ట్ర ప్రజలను ఒక ఊపు ఊపిన నినాదం ఇది! అర్థాకలి బతుకులే జీవితంగా మారిన నిరుపేదలను చూసి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్‌టి రామారావు ఇచ్చిన నినాదమది! అప్పటికే రాష్ట్రంలో వామపక్షాలు ధరల తగ్గింపుకోసం ఎన్నో పోరాటాలు చేసిఉన్నాయి. కొన్ని చోట్ల తక్కువ ధరలకే బియ్యాన్ని విక్రయించి ఆచరణలో చూపించాయి. ఈ నేపథ్యంలో ఎన్‌టిఆర్ ఇచ్చిన నినాదం ప్రజలను ఆకట్టుకుంది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని మొట్టమొదటిసారిగా గద్దెనెక్కించడానికి కారణమైంది. ఎన్‌టిఆర్ ఆశయాలను కొనసాగిస్తామంటూ మహానాడు సాక్షిగా కొద్దిరోజుల క్రితమే ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, అంతలోనే ఆయనకు అత్యంత ప్రీతిపాత్రమైన బియ్యం పథకానికి గండికొట్టేలా మాట్లాడటం విస్మయం కలిగిస్తోంది. రేషన్ సరుకులు వద్దనుకునే వారికి, నగదును ఇస్తామంటూ తాజాగా ఆయన చేసిన ప్రకటన ప్రజల ఆహారహక్కుపై దాడి చేయడమే! పౌర సరఫరాల వ్యవస్థను క్రమేణా రద్దు కుట్ర కూడా దీనిలో దాగి ఉందన్న అభిప్రాయాన్ని పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ప్రపంచబ్యాంకు షరతుల్లోనూ, నీతి ఆయోగ్ సూచనల్లోనూ ఈ ప్రతిపాదన ఉంది. నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ దిశలో మరింతగా ప్రయత్నాలు ముమ్మరమైనాయి. ప్రపంచబ్యాంకు విధానాలను అమలు చేయడంలో ముందు ఉండే చంద్రబాబు తాజాగా ఎన్‌డిఎలో కూడా భాగస్వామి కావడంతో తనదైన శైలిలో ముందుకు తీసుకువచ్చారు.

భారతదేశంలో పౌరసరఫరా వ్యవస్థకు (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్-పిడిఎస్)కు సుదీర్ఘ చరిత్ర ఉంది. 1942లో బెంగాల్ క్షామంతో లక్షలాది మంది ప్రజలు ఆకలితో మరణించడంతో, అత్యవసరంగా అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రారంభించింది. రెండవ ప్రపంచ యుద్ధంలో దేశ వ్యాప్తంగా ఆహార సరఫరా వ్యవస్థ దెబ్బతినడం, నిత్యావసర వస్తువుల ధరలు అనూహ్యంగా పెరగడం కూడా ఈ వ్యవస్థను ప్రారంభించడానికి కారణాలు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా ఈ వ్యవస్థ కొనసాగింది. 1997లో పేదలను గుర్తించి, రేషన్ కార్డులు మంజూరు చేసే విధానం ప్రారంభమైంది. 2013లో కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎ)ను రూపొందించింది. 75శాతం గ్రామీణ ప్రజలకు, 50 శాతం పట్టణ ప్రజలకు తక్కువ ధరలకే రేషన్ అందించడం దీని లక్ష్యం. మరోవైపు రాజ్యాంగంలో పేర్కొన్న జీవించే హక్కు (ఆర్టికల్ -21)లో ఆహార హక్కు కూడా భాగమే అన్న భావన దేశ వ్యాప్తంగా అభ్యుదయ శక్తుల్లో వ్యక్తమైంది. 2001లో దాఖలైన ఒక కేసులో 'ఆహార హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమే' అని స్పష్టం చేసింది. ప్రజలకు సరైన ఆహారం అందకపోతే దానికి ప్రభుత్వం బాధ్యత వహించాల్సిందేనని నిర్దేశించింది. 127 ప్రపంచ దేశాలలో మనదేశం ఆకలిసూచికలో 105వ స్థానంలో ఉంది. ఇలాంటి స్థితిలో పౌరసరఫరాల వ్యవస్థను మరింత విస్తృతపరచాలి.

దేశంలో సరళీకరణ ఆర్థిక విధానాలు ప్రారంభమైన తరువాత ప్రజల హక్కులపై పెద్ద ఎత్తున దాడి జరుగుతున్న విషయం తెలిసిందే. దానిలో భాగంగానే ప్రపంచబ్యాంకు నగదు బదిలీ అంశాన్ని తెరపైకి వచ్చింది. ఆ విధానాలకు వంతపాడే పాలకవర్గాలు రాజ్యాంగ నిర్దేశాలను, సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ అమలుకు పూనుకుంటున్నారు. దానికోసం రకరకాల సాకులు చెబుతున్నారు. రేషన్ బియ్యం సరఫరా అవినీతి ఊబిలో కూరుకుపోయిందంటూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వాదన అటువంటిదే. అవినీతి ఉంటే దానిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఆ పని చేయకుండా ఇంట్లో ఎలుకలున్నాయని చెబుతూ ఇంటిని తగలబెట్టడానికి సిద్ధపడటం ఎంత వరకు సబబు? పైగా పెరిగే ధరలకు తగ్గట్టుగా ప్రజలకు నగదు అందడం ప్రశ్నార్థకమే. ఇప్పటికే ఈ పద్ధతిలో అమలవుతున్న గ్యాస్ సబ్సిడీ పథకమే దీనికి ఉదాహరణ. దీంతో ప్రజలపై ధరాభారం మరింత పెరగుతుంది. చివరకు ఆహారభద్రతకు ముప్పుగా మారే ప్రమాదం ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రేషన్ షాపుల ద్వారా ప్రజలకు ఇచ్చే బియ్యం నాణ్యత పెంచి సన్నబియ్యం ఇవ్వాలి. నాణ్యమైన బియ్యం తక్కువ ధరకు అందితే ఎవరైనా ఎక్కువ ధర పెట్టి ఎందుకు కొంటారు? అప్పుడు అవినీతి, అక్రమ రవాణా కూడా ఆగిపోతుంది. అలాగే పౌరసరఫరా వ్యవస్థపై శ్వేతపత్రం ప్రకటించి, ఆ శాఖలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించాలి.

మంచి మాట



మనం కోరుకున్న లక్ష్యం
చేరుకోవాలంటే
కేవలం లక్ష్యం మాత్రమే కాదు.
చేరుకోవడానికి ఎంచుకున్న
దారి కూడా
సరైనదిగా వుండాల్సిందే.

- డా॥ రాజేంద్ర ప్రసాద్,
భారత తొలి రాష్ట్రపతి.

'దేశాభివృద్ధి' అంటే జిడిపి వృద్ధి మాత్రమేనా?

ప్రభాత్ పట్నాయక్

లాభార్జనే లక్ష్యంగా పరిగణించే పెట్టుబడిదారులు ఇచ్చిన నిర్వచనం ప్రకారం ఒకానొక దేశం అభివృద్ధి చెందిందా లేదా అన్నదానికి ఆ దేశం దగ్గర ఎంత బంగారం లేదా వెండి వంటి విలువైన లోహాలు ఉన్నాయి అన్నది కొలమానంగా ఉంటుంది. ఒక దేశం ఎంతగా అభివృద్ధి చెందుతోంది అన్నదానికి ఆ దేశం ఆ విలువైన లోహాల నిల్వలను ఎంత మేరకు పెంచుకోగలిగింది అన్నది కొలమానంగా చూసేవారు. ఒక దేశం దగ్గర బంగారం, వెండి నిల్వలు పెరగాలంటే ఆ దేశం ఇతర దేశాలతో చేసే వ్యాపారంలో మిగులు ఉండాలి. అంటే దిగుమతుల విలువ కన్నా ఎగుమతుల విలువ ఎక్కువగా ఉండాలి. ఆ విధంగా వ్యాపారంలో ఏర్పడిన మిగులుకు సమానమైన విలువ ఉన్న బంగారాన్ని దిగుమతి చేసుకునేది ఆ దేశం. దాని వలన తన దగ్గర బంగారం నిల్వలు పెరిగేవి. భారత దేశాన్ని పాలించిన ఈస్ట్ ఇండియా కంపెనీ ఇటువంటి దృక్పథాన్నే కలిగివుండేది.

ఆడం స్మిత్ ఈ దృక్పథాన్ని గట్టిగా తూర్పారబట్టాడు. తన ప్రసిద్ధ గ్రంథం "ది వెల్త్ ఆఫ్ నేషన్స్" (దేశాల సంపద)లో ఒక దేశం వద్ద ఎంత బంగారం నిల్వ ఉంది అన్నది ఆ దేశ సంపదకు కొలమానంగా చూడడం సరైనది కాదని, ఆ దేశంలో సంపదను ఉత్పత్తి చేసే యంత్రాలు, ముడిసరుకులు వంటివి (కేపిటల్ స్టాక్) ఎంత ఉందన్నదే ఆ దేశ సంపదకు అసలైన కొలమానం అని ఆడం స్మిత్ ప్రతిపాదించాడు. ఆ సంపద ఎటువంటి ఆటంకాలూ లేకుండా అభివృద్ధి చెందాలంటే ఆ దేశం పెట్టుబడుల మీద, మార్కెట్ మీద ఎటువంటి ఆంక్షలూ లేని 'స్వేచ్ఛాయుత పోటీ' వాతావరణాన్ని నెలకొల్పాలని అతడు సూత్రీకరించాడు. ఈస్ట్ ఇండియా కంపెనీ తదితర గుత్త సంస్థలు రాజ్యం మీద చెలాయిస్తున్న పెత్తనం వంటివి కొనసాగకుండా చూస్తేనే స్వేచ్ఛాయుత పోటీ వాతావరణం ఏర్పడగలదని చెప్పాడు.

అంతవరకూ ఉన్న దృక్పథానికి పూర్తి భిన్నంగా ఆడం స్మిత్ అవగాహన ఉంది. కాని ఇక్కడ ప్రత్యేకంగా కొట్టవచ్చినట్టు కనిపించేదేమంటే ఆడం స్మిత్ కూడా "దేశం" మీదే దృష్టిని కేంద్రీకరించాడు తప్ప "ప్రజల" మీద కాదు. బంగారం, వెండి మాత్రమే సంపదగా భావించే బదులు మొత్తం కేపిటల్ స్టాక్ అంతటినీ సంపదగా చూడాలని చెప్పాడే కాని అసలు ఎవరి సంపద గురించి మాట్లాడుతున్నామో వారిని (ప్రజలను) పరిగణనలోకి తీసుకోనేలేదు.

17వ శతాబ్దంలో యూరప్ ఖండంలో అప్పటి వరకూ ఎడతెగకుండా సాగుతున్న యుద్ధాలకు ముగింపు పలుకుతూ ఆ యా దేశాల సరిహద్దులను నిర్ణయించుకోడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నారు (వెస్ట్ ఫాలియన్ ట్రీటీస్).

> ప్రధాన స్రవంతి ఆర్థికవేత్తలు (అంటే పెట్టుబడిదారీ వ్యవస్థ సమర్థకులు) నేటి కాలంలో కూడా ఒకానొక దేశం పురోగతికి సూచికగా ఆ దేశపు జిడిపినే లెక్కలోకి తీసుకుంటారు. ఆ జిడిపి వృద్ధి సాధించాలంటే పెట్టుబడిదారులు వృద్ధి సాధించడమే కీలకం కనుక ఆ పెట్టుబడిదారులను సంతృప్తిపరుస్తూ వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ, ఒక ప్రత్యేకమైన వ్యక్తులుగా వారిని ఆరాధిస్తారు.

> బంగారం, వెండి మాత్రమే సంపదగా భావించే బదులు మొత్తం కేపిటల్ స్టాక్ అంతటినీ సంపదగా చూడాలని చెప్పాడే కాని అసలు ఎవరి సంపద గురించి మాట్లాడుతున్నామో వారిని (ప్రజలను) పరిగణనలోకి తీసుకోనేలేదు.

అప్పటికి యూరప్‌లో బూర్జువా జాతీయవాదం ప్రబలంగా ఉండేది. అది బాగా ముదిరి 1930వ దశకం నాటికి ఫాసిజం రూపం తీసుకుంది. ఆ విషయాన్ని పక్కన పెడితే బూర్జువా దృక్పథంలో మొదటి నుంచీ దేశం అంటే ప్రజలతో నిమిత్తం లేకుండా వారికన్నా ఉన్నతంగా ఉండే ఒక అస్తిత్వం అన్న భావన కొనసాగుతోంది.

ఇక్కడ దేశం అనేది ప్రజలకన్నా ఉన్నతమైనది అంటూనే మరోవైపు జాతీయ ప్రయోజనాలు లేదా దేశ ప్రయోజనాలు అంటే మాత్రం ఆ దేశంలో ఉండే బూర్జువా వర్గపు ప్రయోజనాలుగానే గుర్తించడం జరుగుతోంది. వ్యాపారమే ప్రధాన లాభార్జన మార్గంగా ఉన్న కాలంలో వారి ప్రయోజనాలే దేశానికి అత్యున్నత ప్రయోజనాలుగా గుర్తించే పరిస్థితి ఉండేది. ఆడం స్మిత్ సూత్రీకరణతో దేశ ప్రయోజనాలు లేదా జాతీయ ప్రయోజనాలు అంటే వస్తూత్పత్తి చేసే పారిశ్రామికవేత్తల ప్రయోజనాలే అన్న దృక్పథం వచ్చింది. ఈ మార్పు వచ్చినప్పటికీ, జాతీయ ప్రయోజనాలు అంటే ప్రజల ప్రయోజనాలు కావని, ప్రజలకన్నా ఉన్నతమైన స్థాయిలో ఉండే ప్రయోజనాలు అని తొలి నుండి ఉన్న అవగాహన మాత్రం కొనసాగింది.

డేవిడ్ రికార్డో కూడా ఆడం స్మిత్ మాదిరిగానే అభివృద్ధి అంటే దేశంలో పెట్టుబడుల అభివృద్ధి అని భావించాడు. ఐతే దేశంలో పెట్టుబడుల వృద్ధి ఎప్పుడైతే ఇక పెరగకుండా నిలిచిపోతుందో అప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ ఇక కదలిక కోల్పోయి నిశ్చలమైపోతుందని భయపడ్డాడు. ఈ విషయంలో జేమ్స్ స్టువార్ట్ మిల్ మాత్రం నిశ్చయంగా ఒక మినహాయింపు అనే చెప్పాలి. ఒక దేశం ఆర్థిక వ్యవస్థ నిశ్చలమైనంత మాత్రాన భయపడనవసరం లేదని, అటువంటి నిశ్చల స్థితిలో కార్మికులు గనుక మెరుగైన ఆదాయాలను అంతకు మునుపటికన్నా (పెట్టుబడి వృద్ధి చెందుతున్నప్పటి కన్నా) పొందగలుగుతూ వుంటే ఏ ఇబ్బందీ ఉండదని అతడు చెప్పాడు. తన పూర్వపు ఆర్థికవేత్తలు ఆడం స్మిత్, రికార్డోలకు భిన్నంగా మిల్ పెట్టుబడుల వృద్ధి కన్నా కార్మికుల ప్రయోజనాలకే పెద్ద పీట వేశాడు. ఐతే మామూలుగా సాంప్రదాయ పెట్టుబడిదారీ వ్యవస్థను సమర్థించే మిల్ ఈ విధంగా ఒక విధమైన సోషలిస్టు ఆలోచన వైపు మొగ్గడం వెనుక అతడి భార్య హారియట్ ప్రభావం ఉంది.

కేవలం పెట్టుబడుల వృద్ధికే పెద్ద పీట వేసినందుకు, శ్రామిక వర్గ సంక్షేమాన్ని విస్మరించినందుకు ఆడం స్మిత్‌ను, రికార్డోను మనం మరీ అంతగా విమర్శించనక్కరలేదు. నిజానికి వారిద్దరికీ కార్మికుల పట్ల సానుభూతి వుంది. ఐతే కార్మికుల భౌతిక జీవన స్థితిగతులు మెరుగుపడితే వారు మరింత ఎక్కువ సంతానాన్ని కని వృద్ధి చేయగలరని వారు తలిచారు (మాల్థస్ జనాభా సిద్ధాంతం). నిజ వేతనాలు ఒకానొక స్థాయిని దాటి పెరిగితే అప్పుడు పని చేసే కార్మికుల సంఖ్య కూడా ఆ మేరకు పెరుగుతుంది అనుకున్నారు. వేతనాలు పెరగాలంటే కార్మికులు ఇంకా బాగా పని చేయాలని, అప్పుడు సంపద పెరిగి దానితోబాటు కార్మికుల ఆదాయాలు కూడా పెరుగుతాయని వారనుకున్నారు. ఆ విధంగా కార్మికుల జీవితాలు మెరుగుపడడం అనేది ఆ కార్మికుల చేతుల్లోనే ఉందని వారు తలిచారు. కార్మికులు మరింత మెరుగైన ఆదాయాలను పొందగలగాలంటే, తమ స్థితిగతులను మెరుగు పరుచుకోవాలంటే వారు తమ సంతానాన్ని పరిమితం చేసుకోవడం, తమ అలవాట్లను నియంత్రించుకోవడం వంటివి చేయాలని చెప్పారు. ఒక దేశం అనుసరించే విధానం ప్రధానంగా పెట్టుబడుల వృద్ధి పైనే దృష్టి సారించాలి గనుక కార్మికుల సంక్షేమం విషయంలో ఆ విధానం చేయగలిగిందేమీ ఉండదని, పెరిగిన సంపదలో కార్మికుల వాటా పెరగాలంటే ఆ కార్మికులు తమ జీవన శైలిని తగు విధంగా మార్చుకోవలసి వుంటుందని వారు తెలిపారు.

పెట్టుబడిదారీ దశ తొలి కాలపు ఆర్థికవేత్తలుగా ఆడం స్మిత్, రికార్డోల వైఖరిని మనం అర్థం చేసుకోవచ్చు. కాని తదనంతర కాలపు ప్రధాన స్రవంతి ఆర్థికవేత్తల విషయంలో మాత్రం కాదు. ఎందుకంటే కార్మికుల ఆదాయాలు పెరిగితే వారు మరింతమంది సంతానాన్ని కంటారన్న మాల్థస్ జనాభా సిద్ధాంతం శుద్ధ తప్పు అని ఎప్పుడో తేలిపోయింది (అత్యంత పేద దేశాల్లో జనాభా ఎక్కువగా ఉంది. సంపన్న దేశాల జనాభా తక్కువగా ఉంది. మన దేశంలో కూడా సాపేక్షంగా ఆర్థికంగా ముందున్న దక్షిణాది జనాభా వృద్ధి కన్నా ఆర్థికంగా బలహీనంగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా వృద్ధి రేటు ఎక్కువగా ఉంది). మాల్థస్ సిద్ధాంతం మానవ జాతికే అవమానకరమైన సిద్ధాంతం అని మార్క్స్ విమర్శించాడు. ఐనప్పటికీ, ప్రధాన స్రవంతి ఆర్థికవేత్తలు (అంటే పెట్టుబడిదారీ వ్యవస్థ సమర్థకులు) నేటి కాలంలో కూడా ఒకానొక దేశం పురోగతికి సూచికగా ఆ దేశపు జిడిపినే లెక్కలోకి తీసుకుంటారు. ఆ జిడిపి వృద్ధి సాధించాలంటే పెట్టుబడిదారులు వృద్ధి సాధించడమే కీలకం కనుక ఆ పెట్టుబడిదారులను సంతృప్తిపరుస్తూ వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ, ఒక ప్రత్యేకమైన వ్యక్తులుగా వారిని ఆరాధిస్తారు.

> 127 ప్రపంచ దేశాలకు గాను భారతదేశం ఆకలి సూచికలో 105వ స్థానంలో ఉంది. ఈ విషయంలో సిగ్గు పడవలసింది పోయి మోడీ ప్రభుత్వం జిడిపి వృద్ధి గురించి కాకి కూతలు కూస్తోంది.

> ఇక్కడ దేశం అనేది ప్రజలకన్నా ఉన్నతమైనది అంటూనే మరోవైపు జాతీయ ప్రయోజనాలు లేదా దేశ ప్రయోజనాలు అంటే మాత్రం ఆ దేశంలో ఉండే బూర్జువా వర్గపు ప్రయోజనాలుగానే గుర్తించడం జరుగుతోంది.

కార్మికుల అలవాట్లు, జీవనశైలి మారితే తప్ప వారి జీవితాలు మెరుగుపడవు అని స్మిత్, రికార్డో ఆనాడు భావించి వుండొచ్చు (వారి అభిప్రాయం సరైనది కాదు. అది వేరే సంగతి), కాని నేటి కాలపు ఆర్థికవేత్తలు కూడా పెట్టుబడిదారీ వర్గ ఆరాధకులుగా ఉండడం అనేది కేవలం ఒక సైద్ధాంతిక పక్షపాత ధోరణి వల్లనే.

ఈ విధమైన పక్షపాతం తాజాగా నీతి ఆయోగ్ సి.ఇ.ఓ చేసిన ప్రకటనలో వ్యక్తం అయింది. నేటికి మన దేశం ప్రపంచంలోనే నాలుగవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని అతడు ప్రకటించాడు. జిడిపి సైజును బట్టి చూస్తే మనం తాజాగా జపాన్ ను దాటి 4 ట్రిలియన్ల డాలర్లకు చేరుకున్నాం అని తెలిపాడు. నీతి ఆయోగ్ సి.ఇ.ఓ ఏదో యథాలాపంగా చెప్పిన మాటలు కావివి. దీనిని ఒక గొప్ప విజయంగా ప్రత్యేకంగా నొక్కి చెప్పాలని అతడు అనుకున్నాడు. ఈ అభివృద్ధిని భారతదేశం లోని బడా కార్పొరేట్ల మూక యావత్తూ శ్లాఘించింది. ఆ సి.ఇ.ఓ మన జిడిపి జపాన్‌ను దాటిపోయిందని చెప్పాడే కాని మన దేశ జనాభా జపాన్ జనాభా కన్నా పది రెట్లకు పైనే ఉంటుందన్న వాస్తవాన్ని మాత్రం చెప్పలేదు. మోడీ ఆ మధ్య భారతదేశ జిడిపి త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుతుందని ప్రకటించాడు. దానికి అనుగుణంగానే ఇతగాడు ఈ కాకి కూతలు కూస్తున్నాడు.

సంపన్న పెట్టుబడిదారీ దేశాల జిడిపి లతో పోల్చి మన జిడిపిని మాత్రమే చూసినప్పుడు దానికి ఏ ప్రయోజనమూ ఉండదు. జిడిపి వృద్ధిపై మాత్రమే దృష్టిని కేంద్రీకరించడం అనేదే ఒక తప్పుడు దృక్పథం. మళ్ళీ అది మనల్ని కాలం చెల్లిన మాల్థస్ సిద్ధాంతం వైపు తీసుకుపోతుంది. అంతేకాదు. ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో అలాంటి దృక్పథానికి స్థానం లేదు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో కీలకమైనది ప్రజల జీవన పరిస్థితులు. వారి జీవన స్థితిగతుల్లో ఎంత మెరుగుదల వచ్చిందో కొలిచేదే నిజమైన వృద్ధి.

ఈ 'జిడిపి ఆరాధన' అనేది మన జాతీయోద్యమ కాలపు దృక్పథానికి పూర్తిగా భిన్నం. జపాన్‌ను మించి మన జిడిపి ఉందని సంబరాలు చేసుకోవడం అంటే జపాన్‌ను, ఇండియాను వాటి వాటి ప్రజానీకంతో సంబంధం లేని, ప్రజల కన్నా ఉన్నతంగా ఉండే "జాతీయ" భావనను భుజాన మోయడమే. ఈ "గొప్ప" విజయానికి, ప్రజల జీవన పరిస్థితులకి ఏమాత్రమూ సంబంధం లేదు. కాని ఆనాడు జాతీయోద్యమం దేశ విముక్తి అంటే బ్రిటిష్ వలస పాలన నుండి దేశ ప్రజల విముక్తి అని భావించింది. కేవలం కొద్దిమంది పెట్టుబడిదారుల విముక్తి అని స్వాతంత్ర్య పోరాట యోధులు భావించలేదు.

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటిపోయినా, ప్రజల స్థితిగతులు మాత్రం అప్పటి లాగానే ఉన్నాయి. 127 ప్రపంచ దేశాలకు గాను భారతదేశం ఆకలి సూచికలో 105వ స్థానంలో ఉంది. ఈ విషయంలో సిగ్గు పడవలసింది పోయి మోడీ ప్రభుత్వం జిడిపి వృద్ధి గురించి కాకి కూతలు కూస్తోంది.

(స్వేచ్ఛానుసరణ) ★

స్మృతి

లాటిన్ అమెరికా యోధుడు జోస్ ముజికా

స్వప్నం, పోరాటం, వారసత్వం

ఆర్. అరుణ్ కుమార్

> 2010-15 మధ్య అధ్యక్షుడిగా ఉన్న కాలంలో ఉరుగ్వేను మార్చడానికి ముజికా ఎన్నో చర్యలు చేపట్టాడు. క్రమం తప్పకుండా వేతనాలను పెంచాడు. పేదరికంలో ఉన్న జనాభా సగానికి పైగా దాన్నుంచి బైట పడ్డారు. పేదరికపు రేటు 7 శాతానికి తగ్గింది. నిరుద్యోగం గణనీయంగా తగ్గింది. జిడిపి సుమారు 5.4 శాతం పెరిగింది. అబార్షన్‌ను చట్టబద్ధం చేయాలన్న దీర్ఘకాలిక డిమాండ్‌ను ఆమోదించి చట్టం చేశాడు. మరిజువానాపై ప్రభుత్వ నియంత్రణ అమలు చేసి మాదకద్రవ్య వ్యాపారులకు కళ్ళెం వేశాడు.

ఉరుగ్వే మాజీ అధ్యక్షుడు జోస్ 'పెపె' ముజికా 89వ ఏట 2025 మే 13న మరణించారు. అతడి జీవిత సహచరి, ఉద్యమ సహచరి లూసియా టొపోలన్స్కీ, గతంలో గెరిల్లా యోధురాలు, సెనేటర్ కూడా. ఒక గెరిల్లా యోధుడి నుండి దేశాధ్యక్షుడి దాకా కొనసాగిన ముజికా జీవనయానం చాలా ప్రత్యేకమైనది. సంవత్సరాల తరబడి ఒంటరిగా ఖైదు జీవితాన్ని అనుభవించాడు. ఆ తర్వాత ప్రజల హృదయాలను గెలుచుకున్న నేతగా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందాడు.

ఉరుగ్వే లోని మాంటెవిడియోలో ముజికా 1935 మే 20న జన్మించాడు. వాళ్ళది ఒక మధ్యతరగతి కుటుంబం. ఎనిమిదేళ్ళకే తండ్రిని పోగొట్టుకున్నాడు ముజికా. దాంతో తన పొట్ట పోసుకోడానికి అన్ని రకాల పనులనూ చేయాల్సి వచ్చింది. రొట్టెలు ఇళ్ళకు సరఫరా చేయడం నుంచి పువ్వులు అమ్మడం వరకూ రకరకాల పనులు చేశాడు.

యుక్తవయస్సు వచ్చాక కొద్దికాలం పాటు మధ్యేవాద-మితవాద పార్టీ అయిన నేషనల్ పార్టీలో పని చేశాడు. ఆ పార్టీ రాజకీయాల పట్ల విముఖత ఏర్పడి ప్రత్యామ్నాయ రాజకీయాల అన్వేషణలో పడ్డాడు. 1959లో జరిగిన క్యూబన్ విప్లవం ముజికాను ఎంతో ఉత్తేజితుడిని చేసింది. 1962లో తన 27వ ఏట ఇతరులతో కలిసి ముజికా నేషనల్ లిబరేషన్ మూవ్‌మెంట్ (ఎం.ఎల్.ఎన్-టి) అనే సంస్థను స్థాపించాడు. అది ఒక గెరిల్లా ఉద్యమం. ఉరుగ్వేలోని నియంతృత్వ ప్రభుత్వాన్ని కూలదోయడమే దాని లక్ష్యం.

తన విప్లవ జీవిత కాలంలో ముజికా నాలుగు సార్లు పట్టుబడ్డాడు. ఆరు సార్లు తూటాలు శరీరం లోంచి దూసుకుపోయినా బతికాడు. జైలు నుండి రెండు సార్లు తప్పించుకున్నాడు. దీర్ఘకాలం క్రూరమైన నిర్బంధాన్ని తట్టుకున్నాడు. ఉరుగ్వే లోని సైనిక నియంతృత్వ పాలనలో అతడిని దారుణంగా చిత్రహింసలు పెట్టారు. తన 14 సంవత్సరాల జైలు జీవితంలో పదేళ్ళ పాటు ఒక లోతైన నూతిలో ఒక్కడే నిర్బంధించబడ్డాడు. 1985లో సైనిక పాలన అంతం కావడంతో గెరిల్లా యోధులందరికీ క్షమాభిక్ష లభించింది. దాంతో ముజికా బైట పడ్డాడు.

సెనేట్ నుంచి అధ్యక్ష స్థానం దాకా

విడుదల అనంతరం ముజికా సాయుధ పోరాట మార్గాన్ని విడనాడాడు. ప్రజాతంత్ర రాజకీయాలవైపు మొగ్గు చూపాడు. మూవ్‌మెంట్ ఆఫ్ పాపులర్ పార్టిసిపేషన్ (ఎం.పి.పి) అనే పార్టీని ఇతరులతో కలిసి స్థాపించాడు. అది ఒక విశాల ప్రాతిపదికన ఏర్పడ్డ వామపక్ష సంఘటన. 1994 లో ముజికా ఛాంబర్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ (ప్రజాప్రతినిధుల సభ)కు ఎన్నికయ్యాడు. ఆ తర్వాత సెనేట్‌కు ఎన్నుకోబడ్డాడు. పార్లమెంటులో అతడు ఒక సూత్రబద్ధమైన నాయకుడిగా నిజాయితీగా, నిరాడంబరంగా జీవించే నేతగా గౌరవాన్ని పొందాడు.

2009లో ముజికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. తనకు కేటాయించిన అధ్యక్ష భవనంలో ఉండడానికి తిరస్కరించి దేశ రాజధాని మాంటెవిడియో శివార్లలో తనకున్న చిన్న రేకుల షెడ్డు ఇంటిలోనే ఉండడానికి ఇష్టపడ్డాడు. అధ్యక్షుడిగా తనకు వచ్చే జీతంలో 90 శాతం వరకూ దానంగా ఇచ్చేవాడు. "రాజకీయవేత్తలు తమ ప్రజల మాదిరిగా జీవించాలే తప్ప ప్రత్యేక స్థాయి గల కొద్ది మందిలా ఉండకూడదు" అని చెప్పేవాడు.

2010-15 మధ్య అధ్యక్షుడిగా ఉన్న కాలంలో ఉరుగ్వేను మార్చడానికి ముజికా ఎన్నో చర్యలు చేపట్టాడు. క్రమం తప్పకుండా వేతనాలను పెంచాడు. పేదరికంలో ఉన్న జనాభా సగానికి పైగా దాన్నుంచి బైట పడ్డారు. పేదరికపు రేటు 7 శాతానికి తగ్గింది. నిరుద్యోగం గణనీయంగా తగ్గింది. జిడిపి సుమారు 5.4 శాతం పెరిగింది. అబార్షన్‌ను చట్టబద్ధం చేయాలన్న దీర్ఘకాలిక డిమాండ్‌ను ఆమోదించి చట్టం చేశాడు. మరిజువానాపై ప్రభుత్వ నియంత్రణ అమలు చేసి మాదకద్రవ్య వ్యాపారులకు కళ్ళెం వేశాడు.

నయా ఉదారవాదం చెప్పే నియమాలకు కట్టుబడకుండా ముజికా తన విధానాలను అమలు చేశాడు. నయా ఉదారవాదానికి, అది పెంచి పోషించే వినిమయతత్వానికి ముజికా బద్ధ వ్యతిరేకి. "ఇంకా ఇంకా ఎక్కువ సంపాదించాలనుకునేవారే నిజమైన పేదవాళ్ళు" అని ముజికా ప్రకటించాడు. పర్యావరణ పరిరక్షణకు, పర్యావరణ హిత అభివృద్ధికి ముజికా కట్టుబడి వ్యవహరించాడు. నేడు ఉరుగ్వే ప్రపంచం లోనే పర్యావరణానికి అత్యంత అంకితభావంతో కట్టుబడిన దేశంగా ఉంది. ఆ దేశంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 98 శాతం బయో మాస్ నుండి, గాలి నుండి, సూర్యుడి నుండి వస్తుంది.

ఉరుగ్వే చట్టాల ప్రకారం ఒకసారి అధ్యక్షుడైనవాడు వరుసగా రెండు సార్లు ఆ పదవిలో ఉండకూడదు. ఆ నిబంధనను అనుసరించి ముజికా పదవి నుండి వైదొలగాడు. ఐతే, ఆ సమయానికి 60 శాతం ప్రజానీకం ముజికా విధానాలకు ఆమోద ముద్ర వేశారు. ముజికా 2020 వరకూ సెనేటర్‌గా కొనసాగాడు. జీవితాంతమూ అతడు లాటిన్ అమెరికా ఐక్యతనే కోరుకున్నాడు. లాటిన్ అమెరికా ఖండం లోని తక్కిన వామపక్ష, అభ్యుదయ వాదులందరికీ ముజికా స్ఫూర్తి నిచ్చాడు.

2024లో ముజికాకు అన్నవాహిక వద్ద క్యాన్సర్ సోకినట్టు నిర్ధారించారు. తన అనారోగ్యాన్ని లెక్క చేయకుండా ముజికా 2024 ఎన్నికల్లో తమ అభ్యర్థి యమాందు ఒర్సి గెలుపు కోసం ప్రచారం చేశాడు. జనవరి 2025 లో ముజికా ఇక తనకు వైద్యం వద్దని తిరస్కరించాడు. "ఒక సైనికుడు ఎప్పుడో ఒకప్పుడు విశ్రాంతి తీసుకోవాలి" అన్నాడు.

ముజికా మరణం లాటిన్ అమెరికా లోను, ప్రపంచ ప్రజల్లోను విషాదాన్ని నింపింది. పేదలకు, శ్రామిక వర్గానికి అనుకూలంగా ఉండే రాజకీయాల సమున్నత వారసత్వాన్ని ముజికా మనకి వదలి వెళ్ళాడు. అతడి నిరాడంబరత, ప్రజలతో మమేకం కావడం, అవినీతికి అతీతంగా ఉండడం, న్యాయానికి అచంచలంగా కట్టుబడి వ్యవహరించడం ఎంతో గౌరవాన్ని తెచ్చిపెట్టాయి. మెక్సికో అధ్యక్షుడు క్లాడియా షీన్‌బామ్ "ముజికా లాటిన్ అమెరికాకు, యావత్ ప్రపంచానికి కూడా ఒక గొప్ప ఉదాహరణ" అన్నారు. చిలీ అధ్యక్షుడు గేబ్రియల్ బోరిక్ "ఇప్పటికన్నా ఇంకా మెరుగుగా చేయవచ్చునన్న తీరని దాహాన్ని మాకు మీరు మిగిల్చి వెళ్ళారు. గుండె కొట్టుకుంటున్నంత వరకూ, ప్రపంచంలో అన్యాయం ఉన్నంత వరకూ పోరాటం చేయడం కన్నా గొప్ప పని ఇంకొకటి లేదని మీరు చాటి చెప్పారు" అన్నారు.

నేటి లాటిన్ అమెరికా పరిస్థితి

లాటిన్ అమెరికా నేడు అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. "ఇప్పటికి చేసినదానికన్నా ఇంకా మెరుగ్గా చేయవచ్చు"నని ముజికా చెప్పినదాన్ని ఆచరించడం పెద్ద సవాలుగా మారింది. గేబ్రియల్ బోరిక్ ప్రభుత్వం చిలీలో చాలా ఎక్కువ అంచనాలతో గెలుపొందింది. కాని ఇప్పుడా ప్రభుత్వం సంక్షోభంలో ఉంది. ప్రజా తీర్పుకు అనుగుణంగా బోరిక్ వ్యవహరించడం లేదని ఎక్కువ మంది భావిస్తున్నారు. రాజ్యాంగ సభ ఒక అభ్యుదయకర రాజ్యాంగాన్ని తయారుచేసింది. కాని దానిని జాతీయ రెఫరెండంలో ప్రజలు తిరస్కరించారు. రెండవ మారు తయారౌతున్న ముసాయిదా రాజ్యాంగం పట్ల ప్రజలకు ఏమంత విశ్వాసం కలగడం లేదు.

బొలీవియా లోని మూవ్‌మెంట్ ఫర్ సోషలిజం (ఎం.ఎఫ్.ఎస్) లో చీలికలు ఏర్పడ్డాయి. మాజీ దేశాధ్యక్షుడు ఇవో మొరేల్స్‌ను ప్రస్తుత అధ్యక్షుడు లూయిస్ ఆర్సె పక్కనబెట్టాడు. ఆగస్టులో అధ్యక్ష స్థానానికి ఎన్నికలు జరగబోతున్నాయి. ఎం.ఎఫ్.ఎస్ తన అభ్యర్థిగా ఎడ్వర్డో దెల్ కాస్టిలో ను నిలబెట్టింది. మొరేల్స్ దీనిని సవాలు చేస్తూ నామినేషన్ వేయడానికి తయారౌతున్నాడు, కాని రాజ్యాంగం రెండు సార్లు కన్నా ఎక్కువగా అధ్యక్ష పదవిని చేపట్టకూడదని నిబంధన విధించింది. ఐనా మొరేల్స్ దీనిని కూడా ధిక్కరిస్తూ స్థానిక ఆదివాసీలను పెద్దఎత్తున సమీకరించి దేశ రాజధానిలో ప్రదర్శన నిర్వహించాడు. దీనిని పోలీసులు అడ్డుకున్నారు. బాష్పవాయువు సైతం ప్రయోగించారు. బొలీవియాలోని వామపక్ష శక్తులు ఇలా చీలిపోవడం తీవ్ర నష్టానికి దారి తీయవచ్చు.

ఈక్వెడార్‌లో ఏప్రిల్ 14న జరిగిన ఎన్నికలలో సిటిజెన్ రివల్యూషన్ అభ్యర్థి లూయిసా గొంజాలెజ్ గెలుపు ఖాయమని అందరూ భావించారు. ఎగ్జిట్ పోల్స్ కూడా ఆమెదే గెలుపు అని ప్రకటించాయి. కాని అధికార వ్యవస్థలన్నింటినీ దుర్వినియోగం చేసి మితవాద అభ్యర్థి డేనియల్ నోబోవా గెలిచినట్టు ప్రకటించారు. అక్కడ వామపక్ష శక్తులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారు.

బ్రెజిల్‌లో మితవాద శక్తులు పుంజుకుంటున్నాయి. పచ్చి మితవాది అయిన జైర్ బోల్సనారో ఇప్పటికే ఒకసారి అధ్యక్ష పదవిని నిర్వహించాడు. అక్కడి రాజకీయ పరిస్థితుల్ని బలంగా ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. అర్జెంటినాలో మరో మితవాది అయిన జేవియర్ మిలేయా నాయకత్వంలో ప్రభుత్వం నడుస్తోంది. ముజికా కాలంలో లాటిన్ అమెరికాలో పలు దేశాల్లో వామపక్ష శక్తుల నాయకత్వంలో ప్రభుత్వాలు నడిచేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.

ఐతే, అంతా అయిపోయిందనుకోడానికి లేదు. కొలంబియా చరిత్రలో మొట్టమొదటిసారి ఒక వామపక్ష అధ్యక్షుడు ఎన్నికయ్యాడు. మెక్సికోలో, హోండురస్ లో కూడా వామపక్షవాదులే దేశాధ్యక్షులుగా ఉన్నారు. వీరుగాక వెనిజులాలో మదురో మళ్ళీ ఘన విజయం సాధించాడు. తక్కిన దేశాల్లో సిసలైన వామపక్ష శక్తులు పట్టుదలగా ప్రజల్ని సమీకరించి పోరాడుతున్నాయి. అర్జెంటినా లోని శ్రామికవర్గం సాగిస్తున్న పోరాటం ప్రశంసనీయం.

ఈ మొత్తం అల్లకల్లోల పరిస్థితిలో కూడా క్యూబా ఒక ఆశాకిరణంలా నిలిచి వుంది. ఎన్ని తీవ్ర సవాళ్ళు ఉన్నా, ట్రంప్ ప్రభుత్వం పగబట్టినట్టు వ్యవహరిస్తున్నా, విద్యుత్తు, ఇంధనం, ఆహారం, ఔషధాలు వంటి నిత్యావసరాల సరఫరా సైతం చాలా చిక్కుల్లో పడ్డా, క్యూబా మాత్రం సోషలిజానికే కట్టుబడి వ్యవహరిస్తోంది. క్యూబన్ కమ్యూనిస్ట్ పార్టీ, క్యూబన్ ప్రభుత్వం ప్రజల్ని అంటిపెట్టుకునే వుంటూ సమిష్టిగా ప్రతికూలతలను ఎదుర్కొంటోంది. ఇన్ని కష్టాల నడుమ కూడా క్యూబా తన అంతర్జాతీయతను ప్రదర్శిస్తూ తన వైద్య సేవలను ఇతర దేశాలకు అందిస్తోంది.

క్యూబాకు, పోరాడుతున్న లాటిన్ అమెరికా వామపక్ష శక్తులకు విజయం చేకూరాలని ఆశిస్తూ మన సంఘీభావాన్ని తెలుపుదాం.

(వ్యాసకర్త సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు)

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ : editpageps @gmail.com

నిరూపిస్తే రాజీనామా చేస్తా?

- ఊర్సా భూముల కేటాయింపుపై జగన్‌కు లోకేష్ సవాల్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారని నిరూపిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరారు. ఉర్సాకు ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారని వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు చేశారని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సోమవారం విమర్శించారు. ఈ ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్రయువతకు క్షమాపణ చెబితే చాలని తెలిపారు. విశాఖపట్నంలోని ఐటి పార్క్ హిల్-3లో ఎకరం రూ.1కోటి చొప్పున 3.5ఎకరాలు కేటాయించామని మరోసారి స్పష్టంగా చెబుతున్నట్లు పేర్కొన్నారు. కాపులుప్పాడలో ఎకరం రూ.50లక్షల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించామని తెలిపారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ఒక్క కంపెనీ తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారని విమర్శించారు.

ప్రజల కోరిక మేరకే దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ

ప్రజల కోరిక మేరకే చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ విధానానికి శ్రీకారం చుట్టారనిపౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్‌ను మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఇది పురోగమని విధానమని, పేదలకు సక్రమంగా నిత్యావసరాలు అందేలా చూడాలని కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.

ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎంలుగా ఎస్జిటిలు

- కల్పించాలని ఆప్టా వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రాథమిక పాఠశాల(పిఎస్)లకు ప్రధానోపాధ్యాయులు(హెచ్‌ఎం)గా సెకండరీ గ్రేట్ టీచర్స్(ఎస్జిటి)లనే నియమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్(ఆప్టా) కోరింది. ఈ మేరకు ఆ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎజిఎస్ గణపతిరావు, కాకి ప్రకాష్‌రావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయ బదిలీల్లో మిగులుగా ఉన్న స్కూల్ అసిస్టెంట్(ఎస్ఎ)లను కన్వర్షన్ ఇచ్చి పిఎస్‌లకు పంపించాలనే ఆలోచనను తొలినుంచి తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, అయినా ప్రభుత్వం అలానే ముందుకెళ్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకే క్యాడర్ అనే కుంటిసాకుతో పిఎస్‌లకు పంపడం శాస్త్రీయత కాదని అన్నారు. ఈ విధానం ఎస్‌జిటిలకు ఉన్న పదోన్నతి అవకాశాలను దెబ్బతీయడమవుతోందని పేర్కొన్నారు.

ఖైదీల మార్పిడికి రష్యా, ఉక్రెయిన్ అంగీకారం

ఇస్తాంబుల్ : తాజాగా ఖైదీల మార్పిడికి రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య అంగీకారం కుదిరింది. దాదాపు ఆరు వేల మంది సైనికుల మృతదేహాలను అప్పగించడానికి కూడా ఆమోదం కుదిరింది. ఇస్తాంబుల్‌లో సోమవారం రష్యా, ఉక్రెయిన్ మధ్య దాదాపు గంట పాటు జరిగిన శాంతి చర్చలు ముగిశాయి. ఆత్మాహుతి డ్రోన్లతో రష్యా వైమానిక స్థావరాలపై ఆదివారం ఉక్రెయిన్ దాడులు జరిపిన నేపథ్యంలో ఈ శాంతి చర్చల పురోగతిపై ఆశలు సన్నగిల్లాయి. జూన్ చివరిలోగా మరోసారి చర్చలు జరుపుదామని ఉక్రెయిన్ ప్రతిపాదించింది. బేషరతుగా కాల్పుల విమరణకు రష్యా తిరస్కరించిందని ఉక్రెయిన్ ప్రతినిధి బృంద సభ్యుడు తెలిపారు.

ఏకాభిప్రాయాన్ని ఉల్లంఘిస్తున్నారు!

- అమెరికాపై చైనా విమర్శ

బీజింగ్ : జెనీవాలో అమెరికా, చైనా మధ్య ఆర్థిక, వాణిజ్య చర్చల సందర్భంగా కుదిరిన ఏకాభిప్రాయాన్ని అమెరికా తీవ్రంగా ఉల్లంఘిస్తోందని చైనా విమర్శించింది. చైనాపై వరుసగా పలు వివక్షాపూరితమైన, ఆంక్షలతో కూడిన చర్యలను తీసుకుంటోందని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి సోమవారం విమర్శించారు.

ఎఐ చిప్ ఎగుమతుల నియంత్రణలపై మార్గదర్శకాలు జారీ చేయడం, చైనాకు కంప్యూటర్ చిప్ డిజైన్ సాఫ్ట్‌వేర్ విక్రయాలను నిలుపుచేయడం, చైనా విద్యార్థులకు వీసాలను రద్దు చేయడం వంటి చర్యలు అందులో వున్నాయని ఆయన చెప్పారు. జనవరి 17న ఇరు దేశాల అధిపతుల మధ్య ఫోన్‌కాల్ సందర్భంగా కుదిరిన అవగాహనను ఈ చర్యలన్నీ తీవ్రంగా ఉల్లంఘిస్తున్నాయని ఆయన తెలిపారు. తద్వారా చైనా చట్టబద్ధమైన హక్కులకు, ప్రయోజనాలకు తీవ్రంగా హాని కలుగుతోందని చెప్పారు. "తన సొంత చర్యలపై స్పందించడానికి బదులుగా అమెరికా... ఏకాభిప్రాయాన్ని ఉల్లంఘిస్తోందంటూ చైనాపై నిరాధారమైన ఆరోపణలు చేస్తోంది. ఇది వాస్తవాలను పూర్తిగా వక్రీకరిస్తోంది. ఏ మాత్రమూ సమర్థనీయం కాని ఈ ఆరోపణలను చైనా నిర్ద్వందంగా తిరస్కరిస్తోంది." అని ఆ ప్రతినిధి పేర్కొన్నారు. అమెరికా పరస్పర టారిఫ్‌లకు వ్యతిరేకంగా తీసుకున్న సంబంధిత టారిఫ్‌లు, టారిఫ్‌యేతర చర్యలను చైనా రద్దు చేయడమో లేదా నిలుపు చేయడమో జరిగిందని చైనా వాణిజ్య శాఖ ప్రతినిధి తెలిపారు. చైనాతో కలిసి పనిచేయాల్సిందిగా ఆయన అమెరికాను కోరారు. తీసుకున్న తప్పుడు నిర్ణయాలు, చర్యలను సరిదిద్దుకోవాలన్నారు. అమెరికా తన తీరును మార్చుకోకపోతే చైనా కచ్చితంగా తీవ్రంగానే వ్యవహరించాల్సి వుంటుందని ఆయన స్పష్టం చేశారు.

గిరిజన పల్లె నుంచి స్వర్ణం వరకూ

ఆసియా అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన రజిత

- ఒలింపిక్స్ పతకం కల సాకారమయ్యేనా..?
- ప్రభుత్వ తోడ్పాటు అవసరమంటున్న కుటుంబ సభ్యులు

దక్షిణ కొరియాలో జరుగుతున్న ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్స్ షిప్స్‌లో భారత మహిళల రిలే జట్టు 12ఏళ్ల తర్వాత తొలిసారి స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. జిస్నా మాథ్యూ, రూపల్ చౌదరి, శుభ వెంకటేశన్, కుంజా రజితలతో కూడిన భారత రిలే జట్టు 4క్ష్మ400మీ. విభాగంలో 3నిమిషాల 34.18సెకన్లలో గమ్యానికి చేరి బంగారు పతకం ముద్దాడింది. వీరిలో కుంజా రజిత ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం, రామచంద్రపురంలోని మారుమూల గిరిజన గ్రామం. గిరిజన గ్రామానికి చెందిన 19ఏళ్ల యువ స్ప్రింటర్ కుంజా రజిత.. కడు పేదరికంలో పుట్టి పెరిగింది. రజిత కుటుంబం నాలుగు దశాబ్దాల క్రితం ఛత్తీస్‌గఢ్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వలస వచ్చిన వలస కార్మికుల కుటుంబంలో జన్మించింది. ఆరుగురు తోబుట్టువులలో చిన్నది. ఆమెకు మూడేళ్ల వయసు వచ్చేసరికి తండ్రి మరియా అనారోగ్యంతో కన్నుమూశారు. ఆర్థిక ఇబ్బందులతోనే తల్లి భద్రమ్మ పిల్లలందరినీ పెంచింది. చింతూరు మండలం, లయోలా ఇంటిగ్రేటెట్ ట్రైబల్ డెవలప్‌మెంట్(ఎల్ఐటిడిఎస్)లో కటకపల్లిలోని అరుపే హైస్కూల్‌లో 7వ తరగతి చదువుతుండగా.. అథ్లెటిక్స్‌లో తొలిసారి ఆమె ప్రతిభ బయటపడింది. ఫాదర్ యేసురత్నం ఆమె ప్రతిభను గుర్తించి పాఠశాల స్థాయి ఈవెంట్లలో ప్రాతినిధ్యం కల్పించారు. ఈ క్రమంలోనే 2016లో మొదటిసారి 100మీ. పరుగులో రజిత వ్యక్తిగత పతకాన్ని కైవసం చేసుకుంది. పాఠశాల చదువు అనంతరం ఆమె గుంటూరు జిల్లా మంగళగిరిలోని సికె జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివింది. అనంతరం 2018లో నెల్లూరులోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(సాప్)లో అథ్లెటిక్స్ శిక్షణకు బయల్దేరింది. అక్కడి కోచ్‌లు వంశీ కిరణ్, కృష్ణమోహన్‌ల వద్ద శిక్షణ పొందిన ఆమె ఆర్థిక ఇబ్బందులు, కుల ధృవీకరణ పత్రం పొందడంలో తీవ్రజాప్యం వల్ల పలు సవాళ్లను ఎదుర్కోవాల్సి వచ్చింది.

2020లో గౌహతి వేదికగా జరిగిన ఖేలో ఇండియా స్కూల్ గేమ్స్‌లో రజిత జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అంచనాలకు మించి రాణించింది. అండర్-17 బాలికల 400మీ. పరుగును 57.61సెకన్లలో గమ్యానికి చేరి జాతీయ పతకాన్ని గెలుచుకుంది. ఈ ప్రదర్శన ఆమెను జాతీయ శిక్షణా శిబిరంలో స్థానం పొందేందుకు దోహదపడింది. కోవిడ్ మహమ్మారి కారణంగా గుంటూరులోని టెన్విక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మూసివేయడంతో ఆ తర్వాత ఆమె జమైకా కోచ్ మైక్ రాసెల్ వద్ద కొంతకాలం శిక్షణ పొందింది. ఆ తర్వాత హైదరాబాద్‌లోని గోపీచంద్ మైత్రీ ఫౌండేషన్ ద్వారా తొలిసారి జాతీయ జట్టుకు ఎంపికైంది. ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ మార్గదర్శకత్వంలో ఆమె ఎపిలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో బి.కాం కోర్సులో చేరి శిక్షణను కొనసాగించింది. ఆ తర్వాత కేరళలోని సాయ్ శిబిరానికి వెళ్లి, జమైకా కోచ్ జెర్రీ వద్ద శిక్షణ పొందింది. అక్కడ అత్యుత్తమ ప్రదర్శనను కనబర్చి తొలిసారి దేశం తరఫున జాతీయ మహిళ రిలే జట్టుకు ఎంపికైంది. ఈ క్రమంలోనే గుమిలో జరుగుతున్న ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో రజత 4క్ష్మ400మీ. రిలే పరుగులో సహచర బృందంతో కలిసి దేశానికి 12ఏళ్ల తర్వాత బంగారు పతకం సాధించడంలో కీలకపాత్ర పోషించింది. రజిత గతంలో రెండుసార్లు అంతర్జాతీయ మీట్‌లలో దేశం తరఫున ప్రాతినిధ్యం వహించింది. జాతీయ, దక్షిణ భారత పోటీల్లో పలు పతకాలు సాధించింది.

పతకం నెగ్గిన రజిత అనంతరం మాట్లాడుతూ.. బంగారు పతకం సాధించడంతో తన కల సాకారమైందని, తనపై నమ్మకం ఉంచిన 'సాయ్'కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. 2028 ఒలింపిక్స్‌లో భారత్‌కు పతకం సాధించడమే తన ముందు ఉన్న కల అని తెలిపారు. రజిత బంగారు పతకం సాధించడంతో సోదరుడు జోగయ్య ఆనందోద్వేగాలకు గురయ్యారు. ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడే తమకు ప్రభుత్వ మద్దతు అవసరమని జోగయ్య, రజిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

ఎస్‌సిల హక్కుల పరిరక్షణకు కృషి

- ఎస్‌సి కమిషన్ చైర్మన్ జవహర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

షెడ్యూల్ కులాలు హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్‌సి కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్ అన్నారు. విజయవాడలోని ఎస్‌సి కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన చైర్మన్ బాధ్యతలను సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ.. ఎస్‌సిల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానన్నారు. గతంలో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులు పెరిగాయన్నారు. రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా కమిషన్ పని చేస్తోందన్నారు. సమసమాజ నిర్మాణానికి సిఎం చంద్రబాబు నాయకత్వంలో పని చేయడం సంతోషాన్నిస్తుందని తెలిపారు. తొలుత ఆర్‌టిసి మాజీ చైర్మన్ వర్ల రామయ్య మాట్లాడుతూ.. ఎస్‌సి కమిషన్ చైర్మన్‌గా కె.ఎస్ జవహర్‌ను నియమించడం దళితులకి సంతోషించే అంశమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నక్కా ఆనంద బాబు, ఎంఎస్ రాజు, బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా తదితరులు పాల్గొని జవహర్‌కు అభినందనలు తెలిపారు. అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, తంగిరాల సౌమ్య, వేగుళ్ల జోగేశ్వరరావు, పితాని సత్యనారాయణ, శాప్ చైర్మన్ రవి నాయుడు, ఎస్‌సి మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ పెదపూడి విజయకుమార్ తదితరులు జవహర్‌ను సత్కరించారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న జవహర్

కోవిడ్ పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలి

- వైద్య ఆరోగ్య శాఖ ఎస్‌సిఎస్ కృష్ణబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో: కొన్ని రాష్ట్రాల్లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో కోవిడ్ పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలని వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షను ఆయన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పరిస్థితిని బట్టి కోవిడ్ పరీక్షలు పెంచాల్సి ఉందని, రోజుకు వెయ్యి పరీక్షలు వరకూ నిర్వహించాలని తెలిపారు. ఈ పరీక్షలకు అవసరమయ్యే విటిఎం, ఆర్ఎన్ఎ, ఆర్‌టిపిసిఆర్ కిట్ల లభ్యతకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తక్కువ స్థాయిలో కేసులు నమోదవుతున్నాయని, జ్వరం వంటి లక్షణాలతో ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న వారికి కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు ఈ సందర్భంగా ఆయనకు తెలిపారు. పస్తుతం 2 లక్షలకుపైగా అందుబాటులో ఉన్న పిపిఇ కిట్లు, 60 వేలకుపైగా మాస్కులు అందుబాటులో ఉండగా, అవసరం మేరకు జిజిహెచ్‌లకు సరఫరా చేయాలని కృష్ణబాబు ఆదేశించారు.

రూ.40వేల కోట్ల ఎగుమతులకు దెబ్బ

- స్టీల్, అల్యూమినియంపై యుఎస్ సుంకాల ప్రభావం
- పారిశ్రామిక వర్గాల గగ్గోలు

న్యూఢిల్లీ : ఉక్కు, అల్యూమినియంపై అమెరికా సుంకాలను రెట్టింపు చేయడంతో భారత ఎగుమతులు తీవ్రంగా ప్రభావితమవుతాయని ఆ రంగం పారిశ్రామిక వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోన్నాయి. స్టీల్, అల్యూమినియంపై ట్రంప్ ప్రతిపాదిత 50 శాతం సుంకాలు ఈ రంగాన్ని దెబ్బతీయనున్నాయని ఇంజనీరింగ్ ఎక్స్‌ఫోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఇఇపిసి) తెలిపింది. ప్రస్తుతం యుఎస్‌కు ఏడాదికి 5 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.40వేల కోట్ల పైగా) విలువ చేసే స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులను భారత్ ఎగుమతి చేస్తోంది. మార్చి 18 నుంచి అమలు చేస్తోన్న 25 శాతం సుంకాలతో ఇప్పటికే



గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్న భారత ఎగుమతుదారులపై తాజా పెంపు మరింత ప్రతికూలతలను పెంచనుంది.

"ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై 50 శాతం సుంకాన్ని యుఎస్ అమలు చేస్తే ఆ వస్తువుల ఎగుమతులు మరింత ఖరీదైనవిగా మారనున్నాయి. ఇది ఎగుమతుల తగ్గుదలకు దారి తీయవచ్చు". అని ఇఇపిసి ఇండియా పంకజ్ చద్దా అన్నారు. మరోవైపు బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకునే ఉక్కు, స్టీల్‌పై ఉన్న 25 శాతం సుంకాన్ని అమెరికా మినహాయించిన విషయాన్ని చద్దా గుర్తు చేశారు. భారత్ కూడా ద్వైపాక్షిక చర్చల ద్వారా ఇలాంటి సానుకూల మినహాయింపును కోరాలని సూచించారు.

అమెరికా చర్యలు భారత ఉత్పత్తిదారులు, ఎగుమతిదారుల లాభదాయకతను దెబ్బతీస్తుందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జిటిఆర్ఐ) వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ ఇంతక్రితం ఆందోళన వ్యక్తం చేశారు. భారత్‌పై ఈ ప్రభావం ప్రత్యక్షంగా ఉంటుందన్నారు. ఈ సుంకాలకు ప్రతిస్పందనగా అమెరికా ఎగుమతులపై భారత్ ప్రతీకార సుంకాలను విధిస్తుందో లేదో చూడాలని అన్నారు. ట్రంప్ ప్రతిపాదిత 50 శాతం సుంకాలు భారత అల్యూమినియం ఇండస్ట్రీని దెబ్బతీయనున్నాయని అల్యూమినియం అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఎఐ) ఆందోళన వ్యక్తం చేసింది.

ఐసిహెచ్‌ఆర్ కుంభకోణంలో పరివార్ శక్తులు..!

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద ఎత్తున ఉల్లంఘించారని ఆడిట్‌లో తేల్చారు. జరిమానాలు విధించాలంటూ విజిలెన్స్ కమిషన్ సూచించిన వారిలో ఐసిహెచ్‌ఆర్ డిప్యూటీ డైరెక్టర్, ఎబివిఎస్‌వై పబ్లిసిటీ విభాగ అధిపతి అయిన సౌరభ్ కుమార్ మిశ్రా ఉన్నారు. ఆయన ఆర్ఎస్ఎస్ నాయకుడు బాల్ ముకుంద్ పాండే మేనల్లుడు. విజిలెన్స్ కమిషన్ అభియోగాలు మోపిన మరో వ్యక్తి ఓంజి ఉపాధ్యాయ్. ఆయన పరిశోధన, పరిపాలన విభాగపు డైరెక్టర్. ఐసిహెచ్‌ఆర్‌లో శక్తివంతమైన పదవి అయిన సభ్య కార్యదర్శిగా పనిచేశారు. ఉపాధ్యాయ్ ఎబిఐఎస్‌వైలో సీనియర్ రచయితగా కూడా ఉన్నారు. ఆయన తరచూ టివి చర్చా వేదికలకు హాజరవుతూ ప్రభుత్వ వైఖరులను సమర్థిస్తుంటారు. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం డిప్యూటీ రిజిస్ట్రార్ జగదీప్ సింగ్, నెహ్రూ స్మారక మ్యూజియం - గ్రంథాలయంలో పరిశోధన, ప్రచురణ విభాగం అధిపతి నరేంద్ర శుక్లాపై కూడా చర్యలకు విజిలెన్స్ కమిషన్ సిఫార్సు చేసింది. ఇక ఐసిహెచ్‌ఆర్ మాజీ సభ్య కార్యదర్శులు ఉమేష్ అశోక్ కదమ్, కుమార్ రత్నంలు పదవిలో ఉన్నప్పుడు జరిగిన అవకతవకలపై దర్యాప్తు జరిపించాలని కూడా కమిషన్ సూచించింది. కదమ్ ప్రస్తుతం జెఎన్‌యూలో అధ్యాపకుడు. ఆయన కూడా ఎబిఐఎస్‌వైలో సభ్యుడే. వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఇక్కడ కేంద్ర విజిలెన్స్ కమిషన్ సూచించడమంటే అవి కేవలం సిఫార్సులుగానే పరిగణిస్తారే తప్ప తప్పనిసరిగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదు. ఒకవేళ విజిలెన్స్ కమిషన్ సిఫార్సులను కేంద్రం అంగీకరిస్తే అప్పుడు వారిపై ఛార్జిషీట్లు దాఖలు చేస్తారు. కాగా ఇప్పటికే ఛార్జిషీట్లు దాఖలయ్యాయని ఐసిహెచ్‌ఆర్ ఛైర్మన్ రాఘవేంద్ర తన్వర్ తెలిపారు. అంటే ఈ వ్యవహారాన్ని సీరియస్‌గానే చేపట్టక తప్పనట్లు అర్థమవుతోంది.

బంధువులు, స్నేహితులతో నింపేశారు

1972లో ఏర్పడిన ఐసిహెచ్‌ఆర్ ప్రభుత్వ నిధులతో నడిచే ప్రతిష్టాత్మక సంస్థ. చారిత్రక పరిశోధనలకు సంబంధించిన పుస్తకాలను ప్రచురించడం, అందుకు నిధులు అందించడం దీని పని. ఇది విద్యా శాఖ కింద పనిచేస్తుంది. 2017 నుండి ఎబిఐఎస్‌వైకి చెందిన పలువురు సభ్యులు మండలిలో నియమితులయ్యారు. మహాభారత కాలం నుండి ప్రస్తుత సమయం వరకూ చరిత్రను తిరిగి లిఖించాలని ఎబిఐఎస్‌వై కోరుతోంది. ఏ మాత్రం అర్హతలు లేని ఎబిఐఎస్‌వై కార్యకర్తలను 2018లో మండలిలో నియమించారు. ఆ తర్వాత వారి స్నేహితులు, బంధువుల కూడా అందులో చేరిపోయారు. 2022లో లోక్‌పాల్‌కు అందిన ఫిర్యాదులో ఐదుగురు అధికారులపై 14 ఆరోపణలు వచ్చాయి. సంస్థలో తప్పుడు, చట్టవిరుద్ధ నియామకాలు జరిగాయని, సెమినార్ల నిర్వహణలో నిబంధనలను ఉల్లంఘించారని, ఎలక్ట్రానిక్ పరికరాల కొనుగోలులో ఎలాంటి శ్రద్ధ కనబరచలేదన్నది ఆ ఆరోపణల సారాంశం. ఆశ్రిత పక్షపాతం, రక్త సంబంధీకుల నియామకంపై ఫిర్యాదులు వచ్చాయి. ఎబిఐఎస్‌వై 'ప్రత్యేక సైద్ధాంతిక భావజాలం' ఐసిహెచ్‌ఆర్‌ను నియంత్రిస్తోందని, కొందరు శక్తివంతులైన వ్యక్తుల సహకారంతో ఒక పథకం ప్రకారం ప్రభుత్వ సొమ్మును దోచుకునే ప్రయత్నం జరుగుతోందని 2023లో వచ్చిన ఫిర్యాదులో ఆరోపించారు.

ఆడిట్‌లో ఏం తేలింది?

2021-22, 2022-23 మధ్యకాలంలో ఐసిహెచ్‌ఆర్‌లో రూ.14.03 కోట్ల మేర అక్రమాలు జరిగాయని ఆడిట్‌లో తేలింది. ఉమేష్ అశోక్ కదమ్ హయాంలో అక్రమ నియామకాలు జరిగాయని, నిబంధనలకు విరుద్ధంగా డబ్బు ఖర్చు చేశారని తేల్చారు. పరిశోధనా పత్రాలు సమర్పించని 397 మంది స్కాలర్లకు రూ.6.26 కోట్లు చెల్లించడం ఈ అక్రమాలలో అత్యంత ముఖ్యమైనది. ఐసిహెచ్‌ఆర్ నిబంధనల ప్రకారం వారి నుండి సొమ్మును రికవరీ చేయాల్సి ఉండగా ఆ పని చేయలేదు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులకు చెల్లించిన రూ.1.09 కోట్ల గ్రాంట్లను కూడా తిరిగి రాబట్టలేదు. నిబంధనలను తుంగలో తొక్కి ఐసిహెచ్‌ఆర్ భవనంలో రూ.2.55 కోట్ల విలువైన మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు చేసినట్లు కూడా గుర్తించారు. పలువురు డైరెక్టర్లు, అధికారుల అక్రమాలు, ఆర్థిక అవకతవకలు కూడా ఈ తనిఖీలో బయటపడ్డాయి. ఆర్థిక అవకతవకలతో పాటూ నియమకాలు, పదోన్నతుల విషయంలో కూడా ఐసిహెచ్‌ఆర్‌లోని సీనియర్ అధికారులపై సోదాలు జరుగుతున్నాయి.

నాశనం చేశారు : కాంగ్రెస్ విమర్శ

వృత్తి విద్యా సంస్థల్లో ఆర్ఎస్ఎస్ సానుభూతిపరులు చొచ్చుకుపోయి మొత్తంగా ఆ సంస్థలను నాశనం చేశారని కాంగ్రెస్ తీవ్రంగా విమర్శించింది. ఆ సంస్థల్లోకి చొరబడడం కూడా ఒక పద్ధతిగా సాగిందని వ్యాఖ్యానించింది. 2014 మే నుండి ఈ విధ్వంసం మొదలైందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ విమర్శించారు.

ఇస్రోతో ఆర్‌టిజిఎస్ ఒప్పందం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాలనలో స్పేస్ టెక్నాలజీని విస్తృతంగా వినియోగించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు సచివాలయంలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఇస్రో, ఆర్టీజిఎస్‌లు అవగాహనా ఒప్పదం చేసుకున్నాయి. ఐదేళ్లపాటు కొనసాగే ఈ ఒప్పందంలో శాటిలైట్ చిత్రాలు, శాస్త్రీయ సమాచారంతో అవేర్ ప్లాట్ ఫాంను మరింత అభివృద్ధి చేయనున్నారు. ఇది వ్యవసాయం, వాతావరణం, విపత్తుల నిర్వహణ, పట్టణ ప్రణాళిక తదితర విభాగాల్లో 42కిపైగా అప్లికేషన్లలో పని చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఆధునిక సాంకేతికతలను సమన్వయం చేసి విపత్తుల నిర్వహణలో మెరుగైన ఫలితాలు అందించి ప్రజల భద్రతకు దోహదపడుతుందన్నారు. ఈ ఒప్పందంతో ముఖ్యంగా విపత్తుల నిర్వహణలో ప్రజలకు అత్యంత ఖచ్చితమైన సమాచారం త్వరితగతిన చేరవేసే అవకాశం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిఎస్ విజయానంద్, ఇస్రో డైరెక్టర్ రాజరాజన్, ఆర్‌టిజిఎస్ సిఇఒ ప్రఖర్ జైన్, ఐటి శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. బుగ్గమఠం భూముల అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లోగా పెద్దిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్ పై వారం రోజుల్లోగా పిటిషనర్ రిజాయిండర్ దాఖలు చేయాలని ధర్మాసనం గడువు ఇచ్చింది. అప్పటివరకు భూములపై యథాతథ స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని సుప్రీం ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

'ఉపాధి హామీ'కి రూ.5.23 లక్షల కోట్లు

- ఐదేళ్లకు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిపాదన

న్యూఢిల్లీ : రాబోయే ఐదు సంవత్సరాల కాలానికి.. అంటే 2029-30 వరకూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు రూ.5.23 లక్షల కోట్లు అందజేయాల్సిందిగా గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కోరింది. ఈ మేరకు గత నెల 15వ తేదీన వ్యయ ఆర్థిక కమిటీ (ఇఎఫ్‌సి)కి ప్రతిపాదన పంపింది. ఆర్థిక శాఖ కింద పనిచేసే ఇఎఫ్‌సి ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్టులను మదింపు చేస్తుంది. గత ఐదు ఆర్థిక సంవత్సరాల కోసం (2020-21 నుండి 2024-25 వరకూ) కేంద్రప్రభుత్వం ఈ పథకానికి విడుదల చేసిన రూ.4.68 కోట్లతో పోలిస్తే ఇది 12 శాతం అదనం. కేంద్రం 2020-21లో అత్యధికంగా రూ.1.09,810 కోట్లు విడుదల చేసింది. ఆ సంవత్సరం ఉపాధి పథకానికి డిమాండ్ బాగా పెరిగింది. 7.55 కోట్ల గ్రామీణ కుటుంబాలు ఈ పథకాన్ని ఉపయోగించుకున్నాయి. కోవిడ్ మహమ్మారి విరుచుకుపడడంతో పట్టణ ప్రాంతాల్లోని కార్మికులు పెద్ద సంఖ్యలో తమ గ్రామాలకు వలస వెళ్లడంతో వారికి ఈ పథకం బాగా ఉపయోగపడింది. 2024-25లో ఉపాధి హామీకి కేంద్రం అతి తక్కువ మొత్తంలో రూ.85,680 కోట్లు మాత్రమే విడుదల చేసింది. పథకం కింద ఉపాధి పొందుతున్న కార్మికుల సంఖ్య క్రమేపీ తగ్గుతూ వస్తోంది. 2021-22లో 7.25 కోట్లు, 2022-23లో 6.18 కోట్లు, 2023-24లో 5.99 కోట్లు, 2024-25లో 5.89 కోట్ల కుటుంబాలు మాత్రమే ఈ పథకం కింద లబ్ధి పొందాయి. 2022-23 నుండి 2024-25 వరకూ పశ్చిమ బెంగాల్‌లో పథకం అమలు కాలేదు.

గ్రామీణాభివృద్ధి శాఖ పంపిన ప్రతిపాదనలు కేవలం అంచనాలు మాత్రమేనని, కార్మికుల నుండి వచ్చే డిమాండ్‌ను బట్టి అవి మారే అవకాశం ఉన్నదని అధికార వర్గాలు తెలిపాయి. గ్రామీణ ఉపాధి హామీ పథకం 2006-07లో అత్యంత వెనుకబడిన 200 గ్రామీణ జిల్లాల్లో ప్రారంభమైంది. 2007-08లో దీనిని మరో 130 జిల్లాల్లో అమలు చేశారు. 2008-09 నుండి దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు.

జల రవాణలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

- మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో జలరవాణాలో అధిక పెట్టుబడులు ఆకర్షణే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి జనార్ధన్‌రెడ్డి అన్నారు. జలరవాణా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఎపి ఇన్‌లాండ్ వాటర్ వేస్ అథారిటీ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పున్నమి ఘాట్‌లో బోట్ మారథాన్ కార్యక్రమాన్ని మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు రవాణా కంటే దాదాపు 50 శాతం తక్కువ ఖర్చుతో సరుకు రవాణా అవుతుందని చెప్పారు. దేశంలో రెండవ అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన రాష్ట్రంలో 1,555 కిలో మీటర్ల పరిధిలో నామిగేషన్‌కు అనుకూల జల మార్గాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. వీటిలో 900 కిలో మీటర్ల వరకూ జాతీయ జల మార్గాలు ఉండటం విశేషమన్నారు. ఈ జల మార్గాలతో పోర్ట్ కనెక్టివిటీ పెరుగుతుందని తెలిపారు. మరోవైపు పర్యాటకానికి ఊతమిస్తుందన్నారు. పిపిపి మోడల్‌లో ఆయా ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామన్నారు. ఇన్‌లాండ్ క్రూయిజ్ టూరిజంను ప్రోత్సహించడం ప్రభుత్వ వ్యూహమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జడ్.శివప్రసాద్, ఎపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఇన్‌లాండ్ వాటర్ వేస్ సిఇఒ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

14, 15 తేదీల్లో 'యుఇఇయు' మహాసభ

- పోస్టర్ ఆవిష్కరణ
- జయప్రదానికి నేతల పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (యుఇఇయు) రాష్ట్ర 11వ మహాసభ ఈ నెల 14, 15 తేదీల్లో గుంటూరులో నిర్వహించనున్నట్లు యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి సూరిబాబు, పి సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. విజయవాడ బాలోత్సవ భవన్‌లో మహాసభ పోస్టర్‌ను సోమవారం విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల పరిరక్షణ, ఉద్యోగులు, కార్మికుల హక్కుల రక్షణకోసం తమ యూనియన్ నికరంగా పోరాడుతోందని తెలిపారు. 1989లో యూనియన్ ఆవిర్భావం నుంచి విద్యుత్ సంస్థల్లోని పర్మినెంట్ ఉద్యోగుల సమస్యలపై కృషి చేశామని చెప్పారు. కాంట్రాక్టు కార్మికులను, గ్రామ ఎలక్ట్రిసిటీ వర్కర్స్‌ను పోరాటాల ద్వారా పర్మినెంట్ చేయించామని తెలిపారు. కాంట్రాక్టు కార్మికులకు అనేక చట్టబద్ధమైన హక్కులను సాధించామని వెల్లడించారు. వినియోగదారుల ప్రయోజనాలకు విఘాతం కలగకుండా ప్రభుత్వ రంగంలోనే విద్యుత్ సంస్థలు కొనసాగించాలని పోరాటాలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంస్థకు, ఉద్యోగుల భవిష్యత్‌కు నష్టదాయకమైన విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలు, పెరుగుతున్న ఉద్యోగుల సమస్యలు, పెండింగ్ డిఎలు, పిఆర్‌సి, కారుణ్య నియామకాలు, ఇపిఎఫ్, హయ్యర్ పెన్షన్, కన్వర్షన్స్, మెడికల్ పాలసీ, జెఎల్ఎం గ్రేడ్-2 దీర్ఘకాలిక సమస్యలపై ఈ మహాసభలో తీర్మానాలు చేస్తామని, అదేవిధంగా భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. మహాసభను జయప్రదం చేయాలని విద్యుత్ ఉద్యోగులు, కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి ఎల్ రాజు, కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, ప్రసాద్, పి ప్రసాద్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వెలువడినది

24వ మహాసభ
నిర్మాణ నివేదిక
2025 ఏప్రిల్ 2-6 తేదీలలో
మదురై, తమిళనాడు లో జరిగిన
అఖిల భారత మహాసభ
ఆమోదించినది
పేజీలు : 128
రూ. 60/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్సురోడ్,
విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ,
గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణ

- సత్యనారాయణపురం మోడల్ పోలీస్‌స్టేషన్ భవన ప్రారంభోత్సవంలో అనిత

ప్రజాశక్తి - విజయవాడ

నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేరాలను అడ్డుకట్ట వేస్తున్నామని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత అన్నారు. దీనిలో భాగంగానే కార్పొరేట్ కంపెనీలకు దీటుగా మోడల్ పోలీస్ స్టేషన్లను నిర్మిస్తామని చెప్పారు. విజయవాడ ముత్యాలంపాడు జీవన్‌రాజు రోడ్‌లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన సత్యనారాయణపురం మోడల్ పోలీస్‌స్టేషన్ భవనాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో రాష్ట్ర పోలీసులు ముందున్నారని పేర్కొన్నారు. పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదుదారులు వస్తే వారిని పరిసరాలు ప్రభావితం చేస్తాయని, ఈ నేపథ్యంలోనే స్టేషన్ పరిసరాలను ఆహ్లాదకరంగా ఉంచేందుకు సత్యనారాయణపురం స్టేషన్‌లో జిమ్, యోగా రూమ్‌లను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

సత్యనారాయణపురం స్టేషన్ భవనం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అనిత, చిత్రంలో డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తదితరులు

నేరస్తులకు భయం కలిగేలా పోలీసుల పనితీరు

నేరస్తులకు భయం కలిగేలా పోలీసుల పనితీరు ఉందని మంత్రి అనిత అభివర్ణించారు. ఇటీవల తెనాలిలో రౌడీషీటర్లను పోలీసులు కొట్టడాన్ని ఆమె సమర్థించారు. ఇందులో కులం, మతం వంటి అంశాలకు తావుండదన్నారు. విజయవాడలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లకు పోలీసులు చెక్ పెట్టారన్నారు. నేరం జరిగిన 24 గంటల్లోనే నిందితులను పట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వర రావు, డిసిపిలు కె.జి.వి.సరిత, తిరుమలేశ్వర రెడ్డి, ఎ.బి.టి.ఎస్.ఉదయరాణి, కృష్ణమూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ నమ్మకాన్ని నిలుపుకుంటా

నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తనపై కూటమి ప్రభుత్వం పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ తెలిపారు. సోమవారం ఉదయం విజయవాడలోని సంస్థ కార్యాలయంలో ఛైర్మన్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీటి పారుదల అభివృద్ధి సంస్థలను ముందుకు నడిపించడంలో తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖమంత్రికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ లీలాకృష్ణ ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా కూటమి ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సుభాష్, ఎంపి శివనాథ్, గుడివాడ ఎమ్మెల్యే రాము, కొత్తపేట శాసనసభ్యులు సత్యానందరావు, ఎపిఎస్ఐడిసి డైరెక్టర్ శేషం తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

బదిలీలపై నిషేధం సడలింపు పొడిగింపు

- ఉద్యోగులకు మరో అవకాశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఉద్యోగుల బదిలీల నిషేధంపై కల్పించిన సడలింపును మరికొన్ని రోజులపాటు కొనసాగిస్తూ ఆర్థికశాఖ సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. వాస్తవానికి ఈ సడలింపు ఒకటో తేదీతోనే ముగిసిపోయినప్పటికీ ఉద్యోగుల కోరిక మేర మళ్లీ తొమ్మిదో తేదీ వరకు సడలింపు కొనసాగించాలని నిర్ణయించారు. అలాగే పదో తేదీ నుంచి మళ్లీ బదిలీలపై నిషేధం అమలులోకి వస్తుందని ఆర్థికశాఖ వెల్లడించింది.

నేరస్తులకు పరామర్శలా?

- జగన్‌పై టిడిపి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేరస్తులను పరామర్శిస్తున్నారని టిడిపి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు విమర్శించారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశం కోసం, రాష్ట్రం కోసం పాటుపడినవారిని ఓదార్చరని, కేవలం నేర చరిత్ర కలిగిన వారి ఇళ్లకు వెళ్లి పరామర్శిస్తారని అన్నారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టడమే జగన్ పని అని అన్నారు. జగన్ హయాంలో దళితులపై అనేక ఘోరాలు జరిగాయని, ఆ కుటుంబాలను ఏ రోజైన పరామర్శించారా? వారికి అండగా నిలిచారా? అని ప్రశ్నించారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబును చంకనేసుకుని తిరిగినప్పుడే జగన్ దళిత ద్రోహి అని అర్థమైందని అన్నారు. తెనాలిలో పోలీసులు కొట్టిన వారు నేరస్తులన్నారు. రాష్ట్రంలో నేరాలు, ఘోరాలకు కారణం జగన్ పెంచి పోషించిన డ్రగ్స్, కల్తీ మద్యమే అని అన్నారు.

వెన్ను పోటు, గొడ్డలివేటుకు పేటెంట్ జగన్ : వర్ల రామయ్య

వెన్నుపోటుకు, గొడ్డలివేటుకు పేటెంట్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డేనని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. మద్యం కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చాణిక్య, శ్రీధర్ రెడ్డిల అరెస్టులతో జగన్‌లో ఫ్రస్టేషన్ పెరిగిపోయిందన్నారు. ఐదేళ్లు అందరినీ మోసం చేసి ఏ ముఖం పెట్టుకుని ఇప్పుడు వెన్నుపోటు దినం అని బయటకు వస్తారని ప్రశ్నించారు. ఇచ్చిన మాట ప్రకారం ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నామని, పింఛన్ రూ.4వేలకు పెంచామని, దీపం పథకం కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. జగన్‌తో స్నేహం చేయడం వల్ల ఐఎఎస్, ఐపిఎస్‌లు జైలుపాలయ్యారని విమర్శించారు.

మంత్రి నారాయణతో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల చర్చలు అసంపూర్ణం

గమనిక : రుణగ్రహీతకు వ్యతిరేకంగా మూడవ పక్షం దాఖలు చేసిన అమలు పిటిషన్ (ఇపి/49/2024) సివిల్ మరియు జిల్లా కోర్టు నందిగామా ముందు పెండింగ్‌లో ఉంది. ఆ కేసులో టిసిహెచ్ఎఫ్ఎల్ పై ఎటువంటి స్టే ఆర్డర్ జారీ చేయబడలేదు.
గమనిక : బిడ్డరుదారులు బిడ్ సమర్పించే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించబడ్డారు. వేలం వ్యాజ్యం ఫలితాన్ని బట్టి ఉంటుంది.

వేలంలో, ప్రజలు తమ బిడ్(ల)ని వ్యక్తిగతంగా సమర్పించడానికి సాధారణంగా ఆహ్వానించబడతారు. ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ విక్రయానికి సంబంధించి ఏదైనా విధిని నిర్వర్తించకూడదు, అయితే, విక్రయించబడిన స్థిరాస్తిపై ఏదైనా ఆసక్తిని పొందేందుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయకూడదు, సంపాదించకూడదు లేదా సంపాదించడానికి ప్రయత్నించకూడదు.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి
తేది : 03.06.2025 టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

బొమ్మల కొలువు

ఎస్ భార్గవి,
7వ తరగతి,
ఎపి మోడల్ స్కూల్,
రొంపిచర్ల,
పల్నాడు జిల్లా.



బి.నందిని,
9వ తరగతి,
జి.ప.ఉ.పా.జక్కాపూర్,
సిద్దిపేట.

చదువు విలువ

రామాపురం గ్రామంలో రంగయ్య కుటుంబం నివసిస్తోంది. వాళ్లకు రమ్య, రవి, సుమలత ముగ్గురు పిల్లలు. రంగయ్య కుటుంబం నిరుపేద కుటుంబం. దంపతులిద్దరూ కూలీ చేస్తూ ఇంటిని గడుపుతారు. పిల్లలకి చదువుకోవడం అంటే చాలా ఇష్టం. ఒకసారి రంగయ్య అనారోగ్యంతో మంచాన పడ్డాడు. ఆ కుటుంబానికి మూడు పూటలా గడవడమే కష్టం అవుతోంది. ఈ పరిస్థితుల్లో రంగయ్య భార్య పిల్లల్ని చదువులు మానేసి తనతో కూలి పనికి రమ్మని చెప్పింది. పిల్లలు అందుకు ఇష్టపడలేదు. 'చదువుకుంటామ'ని చెప్పారు.

'నేను బాగా చదివి డాక్టర్ అవుతా' అంది రమ్య. 'నేను కూడా పెద్ద ఉద్యోగం చేస్తా' అని సుమలత అంది. రవి కూడా అక్కలిద్దరిలానే తాను కూడా చదువుకుంటానని చెప్పాడు. రంగయ్య భార్యకి ఏం చేయాలో పాలుపోలేదు. చదువుకోవద్దని ఖరాఖండిగా చెప్పలేకపోయింది. అప్పుడే పిల్లలందరూ 'అమ్మా మేము స్కూలుకి వెళ్లే లోపు, అలాగే స్కూలు నుండి ఇంటికి వచ్చాక నీకు పనుల్లో సహాయంగా ఉంటాం' అని చెప్పారు.

రంగయ్య భార్య బయట పనికి వెళ్లే పరిస్థితి లేదు. దీంతో బీడుగా ఉన్న తమ అర ఎకరం భూమిని సాగు చేయించింది. అప్పు చేసి కూరగాయల విత్తనాలు తెప్పించింది. పిల్లల సాయంతో విత్తనాలు చల్లించింది. ఉదయం, సాయంత్రం పిల్లలు అమ్మకు తోటపనుల్లో సాయం చేశారు. పండించిన కూరగాయలను మార్కెట్లో అమ్మారు.

ఈలోపు రంగయ్యకి ఆరోగ్యం కుదుటపడింది. రమ్య అనుకున్నట్లుగానే డాక్టర్ అయ్యింది. సుమలత కూడా మంచి జాబ్ చేస్తోంది. తమ్ముడు రవి కూడా పెద్ద చదువులు చదువుకుంటున్నాడు. ఎన్ని కష్టాలు వచ్చినా పిల్లలు చదువు మానకుండా, కుటుంబానికి అండగా ఉంటూనే అనుకున్న లక్ష్యం సాధించారని ఊరువాడా మెచ్చుకున్నారు.

– డి.రమ్యశ్రీ,
6వ తరగతి,
జి.ప.ఉ.పా.జక్కాపూర్,
సిద్దిపేట.

పి.పవన్ కుమార్,
8వ తరగతి,
బాబానగర్,
నెల్లూరు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com 83329 25496

జీవన సౌరభం

గొప్పగా జీవించడమంటే ఆడంబరంగా కాదు; ఆనందంగా, సంతృప్తిగా జీవించడం.

కరోనా వేళ చేతుల శుభ్రత ఇలా ...

దేశంలో కరోనా వ్యాప్తి వార్తల నేపథ్యంలో మరోసారి చేతుల పరిశుభ్రతపై అవగాహన కావాలి. సాధారణంగా చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎన్నో ఇన్ఫెక్షన్లు, రోగాలు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చు. అయితే పరిశుభ్రంగా ఉంచుకోవడం అంటే పదే పదే కడుక్కోవడమా, గ్లవ్స్ లాంటివి తొడుక్కోవడమా అనే అపోహలు చాలామందిలో ఉంటాయి.

ఎక్కువసేపు గ్లవ్స్ తొడుక్కోవడం వల్ల సురక్షితంగా ఉంటామని చాలామంది అనుకుంటారు. నిజానికి గ్లవ్స్ తొడుక్కొని వస్తువులు ఇతరులకు ఇవ్వడం వల్ల ఒకరి నుంచి మరొకరికి ఇన్ఫెక్షన్ల ముప్పు ఎక్కువ. వండుతున్నప్పుడు, ఏవైనా వస్తువులు పట్టుకొన్నప్పుడు గ్లవ్స్ వాడుతుంటారు. అయితే, గ్లవ్స్ విడిచిపెట్టిన తర్వాత కూడా చేతులు శుభ్రం చేసుకోవాల్సిందే. గ్లవ్స్‌లో కూడా దుమ్ము, బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంది. ఇవి ఇతరులకు వ్యాపించవచ్చు. కాబట్టి, గ్లవ్స్ ధరించడం కంటే సబ్బుతో చేతులు కడుక్కోవడం మంచిది.

వేడినీళ్లు– చల్లనీళ్లు : హ్యాండ్ వాష్ పనితీరును నీటి ఉష్ణోగ్రత ఏమాత్రం మార్చదు. సూక్ష్మక్రిములు సబ్బు ప్రభావంతోనే చనిపోతాయి. నీళ్లువేడివైనా, చల్లటివైనా సబ్బు వదిలిపోవడానికే కాని, క్రిములు పోవడానికి కాదని అని గుర్తుంచుకోవాలి. చేతులు కడుక్కునే విషయంలో చల్లటి నీళ్ల కంటే వేడి నీళ్లు ప్రయోజనకరమని శాస్త్రీయమైన ఆధారాలైతే లేవు.

శానిటైజేషన్–హ్యాండ్ వాష్ : హ్యాండ్ వాష్ (సబ్బు) స్థానాన్ని శానిటైజర్ భర్తీ చేయదు. సబ్బుతో చేతులు కడుక్కోవడంతో వచ్చే ఫలితం శానిటైజర్ ద్వారా రాదు. అన్ని సూక్ష్మక్రిములతో పోరాటానికి సబ్బుతో చేతులు కడుక్కోవడం సమర్థంగా పనిచేస్తుంది. శానిటైజ్ చేసుకోవడం దీనికి ప్రత్యామ్నాయం కాదు. కాబట్టి, చేతులను సబ్బుతో కనీసం 20 సెకండ్లు కడుక్కోవాలి. ఇలా చేస్తే బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మక్రిముల నుంచి తగిన రక్షణ లభిస్తుంది.

సరైన పద్ధతి : చేతులను సరైన పద్ధతిలోనే కడుక్కోవాలి. అరచేతులు, వెనకభాగం, వేళ్ల మధ్య, బొటనవేలు, గోళ్ల భాగం, మణికట్టు ఇలా అన్ని భాగాలను సబ్బుతో కనీసం 20 సెకండ్లు కడుక్కోవాలి. ఆ తర్వాత శుభ్రమైన తువాలుతో తుడుచుకోవాలి.

వాష్‌రూం తర్వాత వంటకు ముందు : వాష్‌రూంకు వెళ్లివచ్చిన తర్వాత, వంటకు ముందు చేతులు కడుక్కోవాలని సాధారణంగా అనుకుంటారు. అయితే ఇది పరిసరాల్లో మనం ముట్టుకునే వస్తువులను బట్టి ఆధారపడి ఉంటుంది. రైళ్లు, బస్సులు, బాగా జనం ఉన్న ప్రదేశాలు, పెంపుడు జంతువులను తాకినప్పుడు, తలుపు హ్యాండిల్స్, ఫర్నిచర్, స్విచ్చులు, లిఫ్ట్ బటన్లు ఇలా ఎక్కువమంది వాడే వస్తువులను పట్టుకొన్నప్పుడు, ముఖం, కండ్లు, ముక్కు తాకిన సందర్భాల్లో, గ్లవ్స్ ధరించడానికి ముందు ఆ తర్వాత కూడా చేతులు శుభ్రంగా కడుక్కోవాల్సిందే!

పండ్లు తినేటప్పుడు ...

మన శరీరానికి కావాల్సిన అన్ని పోషకాలు కూరగాయలు, ఆకుకూరలు, పండ్లలో ఉంటాయి. అయితే సాధారణంగా పండ్లని ఆరోగ్య గుళికలు అంటుంటారు. పండ్లు బాగా తింటే ఆరోగ్యానికి ఏలోటూ ఉండదని కూడా చెబుతారు. ప్రతి రోజు ఏదో ఒక పండు తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందంటున్నారు నిపుణులు. ఆహారంలో పండ్లను చేర్చుకోవాలని సూచిస్తున్నారు. దీనివల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభించి, అనేక వ్యాధుల నుంచి రక్షించబడతాం.

పండ్లలో రకరకాల విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అయితే, చాలా మంది పండ్లు తినేటప్పుడు తప్పులు చేస్తారు. దీనివల్ల పండ్లని తింటే వచ్చే ప్రయోజనాల కంటే ఆరోగ్యానికి హాని కలుగుతుంది.

కొంతమంది ఉదయం అల్పాహారం సమయంలో పండ్లు తినడానికి ఇష్టపడతారు. ఇంకొంతమంది భోజనం తర్వాత తింటారు. మరికొందరు సాయంత్రం లేదా రాత్రి కూడా తింటారు. అయితే ఏది మంచిది?

భోజనం తర్వాత తినాలా, వద్దా?

ఆహారం తిన్న తర్వాత పండ్లు తీసుకుంటే, అది జీర్ణ సంబంధిత సమస్యలను కలిగిస్తుందంటున్నారు నిపుణులు. నిజానికి, ఆహారం తినడం వల్ల మన శరీరంలో వేడి పెరుగుతుంది. పండ్లలో అధిక మొత్తంలో నీరు ఉంటుంది. అవి కడుపుని అలాగే శరీరాన్ని చల్లబరుస్తాయి. అటువంటి పరిస్థితిలో, ఇది జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. ఉదయం పండ్లు తినవచ్చు. ఏవైనా సమస్యలు ఉంటే వైద్యుడిని సంప్రదించాలి.

అసిడిటీ : ఆహారం తిన్న తర్వాత విటమిన్ సి అధికంగా ఉండే పుల్లని పండ్లను తీసుకుంటే అసిడిటీ సమస్య ఎదురవుతుంది. ఇది గుండెల్లో మంటతో పాటు అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కాబట్టి సమస్య ఉన్న వారు పండ్లు తినేటప్పుడు జాగ్రత్త వహించాలి.

విష పదార్థాలు పేరుకుపోతాయి : ఆహారం తిన్న తర్వాత పండ్లు తింటే, శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది అనేక సమస్యలను కలిగిస్తుంది. అందువల్ల తినకపోవడమే మంచిది.

ఈ విషయాలు గుర్తుంచుకోవాలి

- ఖాళీ కడుపుతో ఎప్పుడూ పుల్లని పండ్లను తినకూడదు.
- పాలతో పండ్లు తినడం మానుకోవాలి.
- రాత్రిపూట తినడం ఆరోగ్యానికి హానికరం.
- పండ్లు తిన్న తర్వాత నీరు తాగకూడదు.

'కుబేర'తో మరో జాతీయ అవార్డు

శేఖర్ కమ్ముల

"కుబేర' సినిమాతో హీరో ధనుష్ మరో జాతీయ అవార్డు అందుకుంటారు. ఈ సినిమా చాలా బాగా వచ్చింది. అతను తప్ప మరెవరూ ఈ పాత్రలో నటించలేరు' అని దర్శకుడు శేఖర్ కమ్ముల అన్నారు. ఈనెల 20న ఈ సినిమా థియేటర్లలో విడుదల తేదీ దగ్గర కానుండటంతో చెన్నైలో ఆడియో విడుదల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శేఖర్ కమ్ముల పై విధంగా మాట్లాడారు. నాగార్జున, ధనుష్ కీలక పాత్రల్లో నటిస్తోన్న చిత్రమిది. ఈ మూవీకి శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్నారు. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. అమిగోస్ క్రియేషన్స్‌తో కలిసి శ్రీ వెంకటేశ్వర సినిమాస్ పతాకంపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు నిర్మిస్తున్నారు. రష్మిక మందన్న కథానాయిక. నాగార్జున మాట్లాడుతూ "ధనుష్ ఒక ఇంటర్నేషనల్ యాక్టర్ అనీ, అతనిలో గొప్ప టాలెంట్ ఉందని అన్నారు. ధనుష్, శేఖర్ కమ్ముల తనను మళ్లీ డైరెక్ట్ చేయాలని కోరారు.

అక్టోబరు 17న 'తెలుసు కదా'

సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తోన్న 'తెలుసు కదా' చిత్రం విడుదల తేదీ ప్రకటించారు. డెబ్యూ డైరెక్టర్ నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో రాశీ ఖన్నా, శ్రీ నిధి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా ఈ ఏడాది అక్టోబర్ 17న విడుదల కానుందని చిత్రబృందం తాజాగా వెల్లడించింది.

కోలీవుడ్ డైరెక్టర్ విక్రమ్ సుకుమారన్ మృతి

కోలీవుడ్ దర్శకుడు విక్రమ్ సుకుమారన్(47) గుండెపోటుతో కన్నుమూశారు. విక్రమ్ సుకుమారన్ తన కెరీర్ ప్రారంభంలో బాలు మహేంద్ర, వెట్రిమారన్ వంటి వారి వద్ద అసిస్టెంట్‌గా పని చేశారు. వెట్రిమారన్ తీసిన 'ఆడుకాలం' సినిమాకి విక్రమ్ వర్క్ చేశారు. అతని వల్లే ఆ చిత్రం హిట్ అయిందని వెట్రిమారన్ పలు సందర్భాలలో చెప్పారు కూడా. విక్రమ్ సొంతంగా శంతనుతో 'మద యానై కొట్టం', 'రావణ కొట్టం' వంటి చిత్రాలు తీశారు. విక్రమ్ మరణంతో కోలీవుడ్ చిత్రసీమ దిగ్భ్రాంతికి గురైంది. శంతను విక్రమ్‌కి నివాళులు అర్పిస్తూ.. 'త్వరగా వెళ్లిపోయావ్ మిత్రమా.. నీ నుండి నేను చాలా నేర్చుకున్నాను. నీతో గడిపిన ప్రతి క్షణం జీవితాంతం గుర్తుంటుంది. ఎందుకు ఇలా మా అందరిని వదిలి త్వరగా వెళ్లిపోయావ్. నిన్ను ఎంతో మిస్ అవుతాము. నీ ఆత్మకు శాంతి చేకూరాలి' అంటూ ట్వీట్ వేశారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత సోమవారం తెల్లవారు జామున సమయంలో ఈ ఘటన జరిగినట్టుగా తెలుస్తోంది. ఆయన మధురై నుంచి చెన్నై వస్తున్న టైంలో బస్సులో ఈ ఘటన జరిగిందని అంటున్నారు.

రీ రిలీజ్‌లో 'ఖలేజా' రికార్డు

రీ రిలీజ్ సినిమా 'ఖలేజా' రికార్డులను కొల్లగొడుతోంది. కొమురం పులి, ఖలేజా సినిమాలతో ఏకంగా రూ.100 కోట్లు నష్టపోయానని గతంలో నిర్మాత సింగనమల రమేష్ ప్రకటించారు. మహేష్‌బాబు కథానాయకుడిగా నటించిన ఖలేజా సినిమా షూటింగ్ జాప్యం ఒక కారణమైతే ప్రేక్షకులు దాన్ని డిజాస్టర్‌గా మార్చటం మరో కారణం. కానీ ఆ సినిమా ఇప్పుడు అద్భుతాలు సృష్టిస్తోంది. 2010లో త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. మే 31న సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా ఖలేజాను 4కె వర్షన్‌లో రీరిలీజ్ చేశారు. మూడు రోజుల్లోనే ఈ మూవీ రూ.11.83 కోట్లు రాబట్టినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. రీరిలీజ్‌లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన తెలుగు చిత్రంగా నిలిచింది.

'డేంజర్ బాయ్స్' ప్రీ - రిలీజ్ వేడుక

కన్నడలో మంచి విజయం సాధించిన 'అపాయవీడి హెచ్చరిక' చిత్రం 'డేంజర్ బాయ్స్' పేరుతో తెలుగులో రానుంది. దర్శక నిర్మాత శ్రీరంగం సతీష్ కుమార్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇటీవల మూవీ ప్రీ – రిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ప్రతాని రామకృష్ణ గౌడ్ ఈ చిత్రం ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. శ్రీరంగం సతీష్ కుమార్ సమర్పణలో వి.జి. మంజునాథ్ – పూర్ణిమ ఎమ్.గౌడ్ నిర్మించిన ఈ చిత్రాన్ని అభిజిత్ తీర్థహళ్ళి తెరకెక్కించారు. వికాస్ ఉత్తయ్య, రాధా భగవతి, అశ్విన్ హసన్, రాఘవ్ కొడబాద్రి తదితరులు కీలక పాత్రలు పోషించారు. 'ఈ సినిమాకి సీక్వెల్ ప్లాన్ చేస్తున్నామని, దాన్ని ఏక కాలంలో కన్నడ, తెలుగు భాషల్లో నిర్మిస్తామ'ని ఈ సందర్భంగా నిర్మాతలు తెలిపారు.

కొత్త ఛాంపియన్ ఎవరో..?

- నేడు పంజాబ్–బెంగళూరు జట్ల మధ్య ఐపిఎల్ సీజన్–18 ఫైనల్
- పొంచి వున్న వర్ష ముప్పు
- రాత్రి 7.30గం॥లకు

అహ్మదాబాద్: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్–2025) చివరి దశకు చేరుకుంది. పంజాబ్ కింగ్స్–రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మంగళవారం జరిగే ఫైనల్‌తో సీజన్–18 ఐపిఎల్ ముగియనుంది. ఈ సీజన్‌లో టాప్–2 నిలిచిన జట్ల మధ్య ఈసారి టైటిల్ పోరు జరగనుంది. ఈ రెండు జట్లు ఫైనల్లో తలపడడం ఇదే తొలిసారి కాగా.. ఏ జట్టు టైటిల్‌ను చేజిక్కించు కున్నా.. నయా ఛాంపియన్‌గా అవతరించడం ఖాయం. బెంగళూరు జట్టు 2009, 2011, 2016లలో రన్నరప్‌గా నిలువగా.. పంజాబ్ కింగ్స్ జట్టు 2014లో ఫైనల్‌కు చేరి కోల్‌కతా నైట్‌రైడర్స్ చేతిలో ఓడింది. ఆ తర్వాత పదేళ్లలో ఒక్కసారి కూడా ప్లే–ఆఫ్స్‌కు చేరకపోగా.. ఈ రెండు జట్ల మధ్య ఈసారి టైటిల్ పోరు జరగనుంది.

ఈ సీజన్‌లో ఆర్‌సిబి తొలి మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై గెలుపుతో, పంజాబ్ జట్టు గుజరాత్‌పై విజయంతో తమ తమ టైటిల్ వేటను మొదలుపెట్టాయి. గ్రూప్ దశ ముగిసే సరికి పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ అగ్రస్థానంలో ఉండగా.. ఆర్‌సిబి రెండోస్థానంలో నిలిచింది. ఈ రెండు జట్ల మధ్య జరిగిన క్వాలిఫయర్–1లో బెంగళూరు జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో పంజాబ్‌ను చిత్తుచేసి ఫైనల్‌కు చేరింది. ఇక క్వాలిఫయర్–2లో ముంబయిపై ఐదు వికెట్ల తేడాతో నెగ్గిన పంజాబ్ ఫైనల్‌కు చేరుకుంది. అంతకుముందు 2021లో అహ్మదాబాద్ వేదికలో ఇరుజట్లు ఒకసారి తలపడగా.. ఆ మ్యాచ్‌లో పంజాబ్ గెలిచింది. మంగళవారం అహ్మదాబాద్ వేదికగా ఫైనల్ జరుగనుంది. పంజాబ్–ముంబయి మధ్య ఆదివారం జరిగిన క్వాలిఫయర్–2 మ్యాచ్‌కు వర్షం ఆటంకం కలిగించింది. వర్షం కారణంగా మ్యాచ్ 2.15 గంటలు ఆలస్యంగా మొదలైంది. అదనపు సమయం కేటాయించడంతో పూర్తిస్థాయిలో మ్యాచ్‌ని నిర్వహించారు.

వాన గండం

అయితే ఫైనల్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించే అవకాశం ఉంది. ఇక్కడి వాతావరణశాఖ నివేదిక ప్రకారం.. ఫైనల్ జరిగే మంగళవారం అహ్మదాబాద్‌లో వర్షం కురిసే అవకాశాలున్నట్లు పేర్కొంది. వర్షం కురవడంతో పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుందని ఐఎండి అంచనా వేసింది. 2023 సీజన్ ఫైనల్ మ్యాచ్ సైతం అహ్మదాబాద్‌లోనే జరిగింది. ఆ సమయంలోనూ ఐపిఎల్ ఫైనల్ మ్యాచ్‌కు వర్షం ఆటంకం కలిగించింది. ఆ సీజన్‌లో ఫైనల్ మ్యాచ్ మే 28న జరగ్గా.. వర్షం కారణంగా ఒక్క బంతి వేయడం కూడా సాధ్యపడలేదు. టైటిల్ మ్యాచ్ కోసం రిజర్వ్ డే ఉండడంతో ఫైనల్‌ను మరుసటి రోజున నిర్వహించారు. రిజర్వ్ డే రోజున సైతం వర్షం మ్యాచ్‌కు అంతరాయం కలిగించింది. దాంతో మ్యాచ్‌ను 15 ఓవర్లకు కుదించారు. ఈసారి వర్షం అంతరాయం కలిగిస్తే.. మళ్లీ బుధవారం నిర్వహించనున్నారు. వర్షం కురిసే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో బిసిసిఐ ప్లేఆఫ్, ఫైనల్ మ్యాచ్ సమయం పెంచింది. మ్యాచ్‌ను పూర్తి చేసేందుకు బిసిసిఐ అదనంగా రెండు గంటల సమయం కేటాయించింది. ఈ మేరకు మ్యాచ్ రాత్రి 9.30 గంటలకు ప్రారంభమైతే ఓవర్లు కుదించకుండానే మ్యాచ్ జరుగుతుంది. ఐదు ఓవర్ల మ్యాచ్‌కు కటాఫ్ సమయం రాత్రి 11.56గంటలు. ఆ సమయానికి కూడా మ్యాచ్ జరగకపోతే రిజర్వ్ డేకు కేటాయిస్తారు.

రిజర్వ్ డేలో సూపర్ ఓవర్‌కు...

రిజర్వ్ డే రోజున పూర్తిస్థాయిలో మ్యాచ్ నిర్వహించడం సాధ్యం కాకపోతే సూపర్ ఓవర్ ఆడిస్తారు. సూపర్ ఓవర్‌తో చాంపియన్ ఎవరనేది తేలిపోనుంది.

ఈ సూపర్ ఓవర్‌కు సైతం అదనంగా 20 నిమిషాల సమయాన్ని అదనంగా కేటాయించింది. అంటే సూపర్ ఓవర్ రాత్రి 12.30 గంటలకు సైతం నిర్వహించేందుకు అవకాశం ఉంది. అదీ సాధ్యం కాకపోతే పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న పంజాబ్ విజేతగా నిలుస్తుంది.

జట్లు(అంచనా)...

బెంగళూరు: పటీధర్(కెప్టెన్), సాల్ట్, కోహ్లి, అగర్వాల్, లివింగ్‌స్టోన్, జితేశ్(వికెట్ కీపర్), షెఫర్డ్, కృనాల్, భువనేశ్వర్, యశ్ దయాల్, హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ.

పంజాబ్ కింగ్స్: శ్రేయస(కెప్టెన్), ప్రియాన్ష్ ఆర్యా, ప్రభ్‌సిమ్రన్, ఇంగ్లిస(వికెట్ కీపర్), వాథేరా, స్టొయినీస్, శశాంక్ సింగ్, ముషీర్ ఖాన్, అజ్మతుల్లా, హర్‌ప్రీత్ బ్రార్, ఆర్ష్‌దీప్.

క్వార్టర్స్‌కు జకోవిచ్, జ్వెరేవ్

- ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి మాజీ నంబర్‌వన్ ఆటగాడు నొవాక్ జకోవిచ్, 3వ సీడ్ జ్వెరేవ్ ప్రవేశించారు. సోమవారం జరిగిన ప్రి క్వార్టర్‌ఫైనల్లో జకోవిచ్ 6–2, 6–3, 6–2తో అన్‌సీడెడ్ నొర్రీ(బ్రిటన్)ను చిత్తుచేయగా.. జర్మనీకి చెందిన జ్వెరేవ్ 6–4, 3–0తో ఆధిక్యతలో ఉండగా.. గ్రీక్‌స్పూర్(నెదర్లాండ్స్) గాయం కారణంగా మ్యాచ్‌నుంచి వైదొలిగాడు. ఇతర పోటీల్లో 8వ సీడ్ మసెట్టి(ఇటలీ) 7–5, 3–6, 6–3, 6–2తో 10వ సీడ్ రూనే(డెన్మార్క్), 15వ సీడ్ టఫీ(అమెరికా) 6–3, 6–4, 7–6(7–4)తో జర్మనీకి చెందిన అల్ట్‌మైర్‌ను చిత్తుచేశాడు. ఇక మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి 7వ సీడ్ కీస్(అమెరికా), అన్‌సీడెడ్ బోయ్‌సన్(ఫ్రాన్స్) ప్రవేశించారు. ప్రి క్వార్టర్స్‌లో కీస్ 6–3, 7–5తో సహచర క్రీడాకారిణి బాప్టిస్టేను చిత్తుచేయగా.. బోయ్‌సన్ 3–6, 6–4, 6–4లో అమెరికాకు చెందిన 3వ సీడ్ పెగూలాపై సంచలనం విజయం నమోదు చేసుకొంది. ఇక 2వ సీడ్ కోకా గాఫ్(అమెరికా) 6–0, 7–5తో రష్యాకు చెందిన అలెగ్జాండ్రోవాను చిత్తుచేయగా.. 6వ సీడ్ రష్యాకు చెందిన ఆండ్రీవా 6–3, 7–5తో ఆస్ట్రేలియాకు చెందిన కసట్కినాను ఓడించి క్వార్టర్స్‌కు చేరింది.

ముగిసిన భారత్ పోరు...

పురుషుల డబుల్స్‌లో భారత్ పోరాటం ముగిసింది. మూడోరౌండ్‌కు చేరిన యుకీ బాంబ్రీ, రోహన్ బొప్పన జంటలు పరాజయాన్ని చవిచూశాయి. యుబీ బాంబ్రీ–గల్లోవే(అమెరికా) జంట 4–6, 4–6తో 9వ సీడ్ అమెరికా జంట చేతిలో ఓటమిపాలవ్వగా.. రోహన్ బొప్పన్న–పవిసెవిక్(చెక్) జంట 2–6, 6–7(5–7)తో 2వ సీడ్ బ్రిటన్–చెక్ జంట చేతిలో ఓటమిపాలయ్యాయి.

భారత్-ఎ, ఇంగ్లండ్ లయన్స్ టెస్ట్ డ్రా

లండన్: భారత–ఎ, ఇంగ్లండ్ లయన్స్ జట్ల మధ్య జరిగిన తొలి అనధికార టెస్టు డ్రా అయ్యింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ లయన్స్‌ను 587 ఆలౌట్ చేసిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(64), కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్(68)కి తోడు ధృవ్ జురెల్(53), నితీశ్ కుమార్(52) అర్ధశతకాలతో రాణించారు. దీంతో ఇండియా–ఎ నాల్గో, చివరి రోజు ఆట ముగిసేసరికి 2 వికెట్ల నష్టానికి 241 పరుగులు చేసింది. జైస్వాల్, అభిమన్యు ఈశ్వర్‌లను రెహాన్ అహ్మద్ ఔట్ చేశాడు. క్రీజులో పాతుకుపోయిన యశస్విని ఔట్ చేసి ఇంగ్లండ్ లయన్స్‌కు తొలి బ్రేకిచ్చాడు. యశస్వీ–అభిమన్యు కలిసి తొలి వికెట్‌కు 123 పరుగులు జతచేశారు. అంతకుముందు ఇంగ్లండ్ తొలిఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేసి 30 పరుగుల ఆధిక్యం సాధించింది.

అంతర్జాతీయ క్రికెట్‌కు క్లాసెన్ గుడ్‌బై

జొహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికా వికెట్ కీపర్, హార్డ్‌హిట్టర్ హెన్రిచ్ క్లాసెన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు ప్రకటించాడు. 33ఏళ్ల క్లాసెన్ 2024 జనవరిలో టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. తాజాగా వన్డే, టి20 ఫార్మాట్‌ల నుంచి వైదొలగనున్నట్లు తెలిపాడు. దక్షిణాఫ్రికా తరపున 4 టెస్టులు, 60వన్డేలు, 58 టి20లు ఆడిన క్లాసెన్.. మూడు ఫార్మాట్‌లలో కలిసి 2,764పరుగులు చేశాడు. రిటైర్మెంట్ ప్రకటనను దక్షిణాఫ్రికా క్రికెట్‌బోర్డుకు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తెలిపాడు. టి20ల్లో హార్డ్‌హిట్టర్‌గా పేరొందిన క్లాసెన్... దేశీల లీగ్‌లపై దృష్టి సారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ ఏడాది జరిగిన ఐసిసి టి20 ప్రపంచకప్ ఫైనల్‌కు దక్షిణాఫ్రికా జట్టు చేరడంలో క్లాసెన్ కీలక పాత్ర పోషించాడు.

లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అధికారులు

ఎసిబి వలలో ఇద్దరు సబ్ ట్రెజరీ అధికారులు

- లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం

ప్రజాశక్తి - చింతూరు (అల్లూరి జిల్లా)

చింతూరు సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఇద్దరు ట్రెజరీ అధికారులు రూ. లక్ష లంచం తీసుకుంటూ ఎసిబి అధికారుల వలలో చిక్కారు. ఎసిబి డిఎస్‌పి (విశాఖపట్నం) బివిఎస్ నాగేశ్వరరావు విలేకరులకు ఈ వివరాలను వెల్లడించారు. అల్లూరి జిల్లా చింతూరు మండలంలోని నరసింహాపురం జిటిడబ్ల్యు ఎహెచ్‌ఎస్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా ఎస్ ఫకీర్‌దొర పనిచేస్తున్నారు. ఆయన పది సంవత్సరాల ఇంక్రిమెంట్ ఎరియర్స్ బిల్లు రూ. 11,54,254ను ప్రాసెస్ ఆమోదించాలని, రెండు నెలల పెండింగ్ ఇంక్రిమెంటు బిల్లు రూ. 43,500ను ప్రాసెస్ చేయాలని సబ్ ట్రెజరీ కార్యాలయ సీనియర్ అకౌంటెంట్ ఎన్‌విఎంఎస్ శామ్యూల్, సబ్ ట్రెజరీ ఆఫీసర్ జీడి వంశీ కల్యాణను కలిసి కోరారు. ఇందుకు వారు రూ.రెండు లక్షలు లంచం డిమాండ్ చేశారు. దీంతో ఎసిబిని ఫకీర్‌దొర ఆశ్రయించారు. ఫిర్యాదుదారు నుంచి రూ.లక్ష లంచం తీసుకుంటుండగా శామ్యూల్, కల్యాణ్‌ని ఎసిబి అధికారులకు పట్టుకున్నారు. వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని ఎసిబి డిఎస్‌పి తెలిపారు.

ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌లో పొగలు

ప్రజాశక్తి - బిక్కవోలు(తూర్పు గోదావరి)

తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు సమీపంలో సోమవారం విశాఖపట్నం నుంచి విజయవాడ వెళ్తున్న ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి పొగలు వచ్చాయి. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది రైలును బిక్కవోలు రైల్వే స్టేషన్‌లో నిలిపేశారు. రైల్వే సిబ్బంది పొగలు వచ్చిన మధ్య భోగీలను క్షుణ్ణంగా పరిశీలించి బ్రేకులు పట్టేయడంతో ఆ రాపిడికి పొగలు వచ్చినట్టు గుర్తించారు. వెంటనే వాటిని సరిచేశారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. 20 నిమిషాల అనంతరం రైలు అక్కడ నుంచి తిరిగి బయలుదేరింది.

ప్రజలపై భారాల మోత

- సంక్షేమం కన్నా బాదుడే ఎక్కువ : బాబూరావు

మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గుంతకల్లు

టిడిపి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సంక్షేమాన్ని పక్కనబెట్టి ప్రజలపై పన్నులు, ఛార్జీల భారాలు మోపుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సిహెచ్.బాబూరావు విమర్శించారు. ప్రజలపై పన్నుల భారాలు తగ్గించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అనంతపురం జిల్లా సిపిఎం గుంతకల్లు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. గుంతకల్లు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో బాబూరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత ప్రభుత్వ పరిపాలనలో ప్రజలపై ఒక బాదుడు ఉంటే టిడిపి కూటమి పాలనలో మూడు రకాల బాదుడు ఉందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో టిడిపి కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమాన్ని అమలు చేయకపోగా పన్నుల భారాలు మోపి సామాన్యుల నడ్డి విరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుకున్నట్లు ఆస్తి పన్నులు 15 శాతం పెంచితే అనంతపురం జిల్లా ప్రజలపై రూ. 12.30 కోట్లు అదనపు భారం పడుతుందన్నారు. ఇలా రాష్ట్రంలోని అన్ని మున్సిపల్, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు అదనపు భారం మోయాల్సి వస్తుందన్నారు. రాష్ట్రాన్ని అదానీప్రదేశ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు అదాని భజన చేస్తున్నారని విమర్శించారు. ఇళ్లకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేసేందుకు వస్తే ప్రజలు తిరగబడాలని కోరారు. ప్రజలపై బాదుడుకు స్వస్తి చెప్పి సంక్షేమాన్ని అందించేలా పాలన సాగించాలన్నారు. ప్రజలపై పన్నుల భారాలు వేసేందుకు ప్రయత్నిస్తే సిపిఎం ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. అనంతరం సిపిఎం పట్టణ కమిటీ బృందం గుంతకల్లులో గత ఆరు రోజులుగా వార్డుల్లో నిర్వహించిన ప్రజాపోరు యాత్రలో ప్రజల నుంచి సేకరించిన సమస్యలను వినతిపత్రాల రూపంలో కమిషనర్ నయీమ్ అహ్మద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అనంతపురం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, సీనియర్ నాయకుడు డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

మామిడి రైతులతో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

మామిడికి గిట్టుబాటు ధర కల్పించండి

- ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం (చిత్తూరు జిల్లా)

మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని మామిడి రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తోతాపురి రకం మామిడి కిలో నాలుగు నుంచి ఐదు రూపాయలకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. గుజ్జు పరిశ్రమల యాజమాన్యంతో సంప్రదించి కిలో రూ.25 చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మామిడికి ఇంత వరకూ ప్రభుత్వం ధర నిర్ణయించకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయిస్తూ నష్టాల పాలవుతున్నారని తెలిపారు. వెంటనే మామాడి బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మామిడి పల్ప్‌ను దేవాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, స్కూళ్లలో విద్యార్థులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు, నాయకులు సుబ్రహ్మణ్యం, లోకేష్ ,రాజన్న తదితరులు పాల్గొన్నారు.

'నల్లబర్లీ'ని కొనుగోలు చేయాల్సిందే

- పొగాకు రైతుల ధర్నాలో వి కృష్ణయ్య

ధర్నాలో మాట్లాడుతున్న వి కృష్ణయ్య

ప్రజాశక్తి- పెదనందిపాడు (గుంటూరు జిల్లా)

రైతుల వద్ద ఉన్న నల్ల బర్లీ పొగాకును కంపెనీలు, ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పెదనందిపాడు తహశీల్ధార్ కార్యాలయం వద్ద పెదనందిపాడు, కాకుమాను మండలాల నల్ల బర్లీ పొగాకు రైతులు సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గతేడాది ధరకు తగ్గకుండా కొనుగోలు చేస్తామని కంపెనీల ఏజెంట్లు నమ్మబలికి నల్లబర్లీ పొగాకు సాగుకు రైతులను ప్రోత్సహించారని తెలిపారు. పంట చేతికి వచ్చాక వారి జాడ లేకుండా పోయిందన్నారు. కొంతమంది రైతులకు బాండ్లు కూడా ఇచ్చారని, ఇటువంటి వారు కూడా కుంటిసాకులు చెబుతూ తప్పించుకు తిరుగుతున్నారని తెలిపారు. రైతు సంఘాల ఆందోళన మేరకు కొంతవరకు కొనుగోళ్లు ప్రారంభించినా, గతేడాది ధరలో సగం ధర కూడా ఈ ఏడాది ఇవ్వడం లేదన్నారు. ఈ నెల ఐదున గుంటూరులోని జిపిఐ కంపెనీ వద్ద జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ మాట్లాడుతూ కూలీలకు ఇచ్చేందుకు కూడా డబ్బులు లేక, అప్పులు తీర్చే దారి తెలియక దిక్కు తోచని స్థితిలో ఇప్పటికే ముగ్గురు పొగాకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. అనంతరం తహశీల్దార్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు కొల్లా సురేంద్ర, డి శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు డి రమేష్‌బాబు, నందిపాడు, నాగులపాడు, కట్రపాడు, వరగాని, పుసులూరు, రాజుపాలెం, అన్నవరం, అన్నపర్తి రైతులు, కాకుమాను మండలానికి చెందిన కొమ్మూరు, పెద్దివారిపాలెం, గార్లపాడు, కాకుమాను, కొండపాటూరు రైతులు పాల్గొన్నారు.

నష్టపరిహారం కోసం మత్స్యకారుల ధర్నా

ధర్నాలో పాల్గొన్న మత్స్యకారులు

ప్రజాశక్తి - కాకినాడ

ఒఎన్‌జిసి నష్టపరిహారం చెల్లించాలని మత్స్యకారులు కాకినాడ కలెక్టరేట్ వద్ద మత్స్యకారుల సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. తొలుత నగరంలో వారు ప్రదర్శన నిర్వహించారు. జ్యోతీరావు ఫూలే విగ్రహానికి మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం ఆలిండియా కమిటీ సభ్యులు చెక్కా రమణి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం కలెక్టరేట్‌కు చేరుకుని ధర్నా చేశారు. నెలకు ప్రతి కుటుంబానికీ రూ. 11,500 పరిహారం ఇవ్వాలని, సిఎస్ఆర్ నిధులతో మత్స్యకార గ్రామాలను అభివృద్ధి చేయాలని, చదువుకున్న యువతకు స్థానిక పరిశ్రమల్లో ఉపాధి కల్పించాలని నినదించారు. ఈ సందర్భంగా చెక్కా రమణి మాట్లాడుతూ తీరంలో ఒఎన్‌జిసి, ఇతర ఆయిల్ కంపెనీలు, పరిశ్రమల కార్యకలాపాలు, వాటి నుంచి విడుదలయ్యే కాలుష్య కారకాల వల్ల సముద్రంలో మత్స్య సంపదకు నష్టం వాటిల్లి మత్స్యకారులు ఉపాధిని కోల్పోతున్నారని తెలిపారు. ముమ్మిడివరం, యానాం ప్రాంతాల్లో మత్స్యకారులకు ఇస్తున్నట్టు కాకినాడ రూరల్, పిఠాపురం, తుని నియోజకవర్గాల్లోని తీరప్రాంతం వారికీ పరిహారం అందించాలని కోరారు.

తెలుగు ప్రజా పార్టీ అధ్యక్షులు పెద్దింశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మత్స్యకారుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మత్స్యకార్మిక సంఘం నాయకులు సంగాడి ఈశ్వరరావు, గేదెల రాజు, బొడ్డు నాగేశ్వరరావు, చొక్కా కాశీ తదితరులు మాట్లాడారు. కాకినాడ జిల్లాలోని 60 గ్రామాల మత్స్య కారులు పరిహారం కోసం నాలుగేళ్లుగా పోరాడుతున్నా ప్రభుత్వాల్లో కదలిక లేదన్నారు. ఎమ్మెల్యే కొండబాబు, నానాజీ, ఎంపి ఉదయ్ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి స్పందనా లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించాలని కోరారు. అనంతరం కలెక్టర్ షాన్‌మోహన్ సగిలికి వినతిపత్రం అందించారు. వారి ఆందోళనకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం రాజశేఖర్ మద్దతు తెలిపారు. ఉప్పాడ కొత్తపల్లి, తొండంగి, కాకినాడ రూరల్ మండలాలకు చెందిన మత్స్యకారులు పాల్గొన్నారు.

డిఎస్సీ ప్రత్యేకం -ఎస్ఎ/ఎస్‌జిటి

కె.ఎస్.లక్ష్మణరావు,
మాజీ శాసనమండలి సభ్యులు,
సెల్ : 8309965083

విద్యా రంగ దృక్పథాలు - ప్రాక్టీస్ ప్రశ్నలు

1. గణితపరమైన సమస్యలను ఎదుర్కొనడం
(ఎ) డిస్‌లెక్సియా (బి) డిస్ గ్రాఫియా (సి) డిస్‌కాలుక్యులియా (డి) డిస్ ఫేసియా

2. విద్యాసంస్థల్లో అడ్డంకిలేని వాతావరణం (బారియర్ ఫ్రీ ఎన్విరాన్‌మెంట్) ఎవరికోసం ఏర్పాటు చేయాలి?
(ఎ) బుద్ధిమాంధ్యులు (బి) శారీరక వికలాంగులు (సి) మస్తిష్క పక్షవాతంగల పిల్లలు
(డి) దృష్టిలోపం గలవారు

3. భారతదేశంలో బాలికలలో కౌమార దశ వయస్సు
(ఎ) 13-21 సం॥లు (బి) 11-17 సం॥లు (సి) 13-19 సం॥లు
(డి) 15-21 సం॥లు

4. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) సూచించిన జీవన నైపుణ్యాల సంఖ్య.
(ఎ) 6 (బి) 8 (సి) 10 (డి) 12

5. ప్రాథమిక పాఠశాలల్లో అడ్మిషన్లు ముగిసినప్పటినుండి ఎన్ని నెలల వరకు ప్రవేశ అవకాశాన్ని పొడిగించొచ్చు?
(ఎ) 1 (బి) 2 (సి) 3 (డి) 4

6.తత్వశాస్త్రం, విద్య ఒకే నాణెం యొక్క రెండు ముఖాలు అని అన్నది
(ఎ) ఫిచ్ (బి) జాన్ డూయి (సి) రాస్ (డి) గాంధీజీ

7. విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ఈ వయస్సుగల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య అందుతుంది.
(ఎ) 13-14 సం॥లు (బి) 6-14 సం॥లు (సి) 6-16 సం॥లు (4) 6-18 సం॥లు

8. మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన (UDHR) చేసిన తేదీ
(ఎ) 10-12-1948 (బి) 10-12-1950 (సి) 10-12-1952 (డి) ఏదీకాదు

9. భారత రాజ్యాంగంలో 29, 30 అధికరణాలు అందించే హక్కు
(ఎ) సమానత్వ హక్కు (బి) విద్యా సాంస్కృతిక హక్కు (సి) మతస్వాతంత్ర్య హక్కు
(డి) రాజ్యాంగ పరిహార హక్కు

10. పౌరశాస్త్రాన్ని రాజకీయ శాస్త్ర రూపంలో చూడాలన్నది
(ఎ) నేషనల్ కరిక్యులమ్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్
(బి) లెర్నింగ్ వితవుట్ బర్డెన్
(సి) నేషనల్ కరిక్యులమ్ ఫ్రేం వర్క్
(డి) టెన్ ఇయర్ స్కూల్ కరిక్యులమ్

11. వేదకాలంలో విద్యని అందించిన గురువులు
(ఎ) వైశ్యులు (బి) బ్రాహ్మణులు (సి) క్షత్రియులు (డి) శూద్రులు

12.విద్యలో భారతీయతకు ప్రాధాన్యత నివ్వాలన్నది
(ఎ) హంటర్ కమిషన్ (బి) సార్జంట్ కమిటీ (సి) కొఠారి కమిషన్(డి) హర్టాగ్ కమిటి

13.ఉపాధ్యాయుని సాధికారికతకు తోడ్పడుతున్న పథకం
(ఎ) సర్వ శిక్ష అభియాన్ (బి) విద్యా హామీ పథకం(సి) పాఠశాల సంసిద్ధత కార్యక్రమం (డి) అన్నీ

14.పాఠశాలలో విద్యార్థులకు సంబంధించి అతి ముఖ్యమైన రిజిస్టర్
(ఎ) హాజరు పట్టి (బి) మార్కుల రిజిస్టర్ (సి) అడ్మిషన్ రిజిస్టర్ (డి) స్కాలర్‌షిఫ్ రిజిస్టర్

15. ఉత్పాదకతను పెంచడం జాతీయ విద్యాలక్ష్యంగా సూచించిన కమిషన్
(ఎ) యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (బి) సెకండరీ ఎడ్యుకేషన్ కమిషన్ (సి) ఇండియన్ ఎడ్యుకేషన్ కమిషన్ (డి) ఎడ్యుకేషన్ కమిషన్

16.భారత రాజ్యాంగంలో 351 అధికరణ ప్రాధాన్యత
(ఎ) సంస్కృత అధ్యయనం (బి) హిందీ అధ్యయనం
(సి) మాతృభాష అధ్యయనం (డి) ఏదీ కాదు

17. ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత శాతం
(ఎ) 77.7 శాతం (బి) 67.7 శాతం (సి) 67.7 శాతం (డి) 87.7 శాతం

18. కన్ను, చేతుల మధ్య సమన్వయం తక్కువగా ఉండేది.
(ఎ) బుద్ధిమాంధ్యత (బి) చలన వైకల్యం (సి) మస్తిష్క పక్షవాతం (డి) దృష్టిలోపం

19.చూడటంలో ఫీల్డ్ ఆఫ్ విజన్ సాధారణంగా ఉండేది
(ఎ) 90 డిగ్రీలు (బి) 180 డిగ్రీలు (సి) 270 డిగ్రీలు (డి) 360 డిగ్రీలు

20. మనిషిలోని రెండు కాళ్ళు రెండు చేతులు లోపానికి గురికావడం
(ఎ) మోనోప్లెగియా (బి) హెమిప్లెగియా (సి) పారాప్లెగియా (డి) క్వాడ్రిప్లెగియా

21.పదాలను అర్థం చేసుకోవడంలో, వ్యక్తపరచడంలో పాక్షిక అసమర్థత
(ఎ) డిస్‌లెక్సియా (బి) డిస్‌గ్రాఫియా (సి) డిస్ కాలుక్యులియా (డి) డిస్‌ఫేసియా

22. పర్యావరణ పరిరక్షణకు అనేక సూచనలు చేసినది.
(ఎ) ఎర్త్ సమ్మిట్ (బి)వరల్డ్ సమ్మిట్ (సి) ఎన్విరాన్మెంటల్ సమ్మిట్ (డి)ఏదీ కాదు

23.కౌమార విద్యలో అందించే ముఖ్య అంశాలు
(ఎ) ఎదుగుదల ప్రక్రియ (బి) ఎయిడ్స్ (సి) మాదక ద్రవ్యాల వాడుక (డి) అన్నీ

24. అన్నిచోట్లా అందరిలో అభివృద్ధికి తోడ్పడేది
(ఎ) లిబరలైజేషన్ (బి) గ్లోబలైజేషన్ (సి) ప్రయివేటైజేషన్ (డి) ఏదీకాదు

25. బాలికల విద్య కోసం ప్రత్యేకంగా అమలవుతున్న పథకం
(ఎ) ఎస్ఎస్ఎ (బి)ఎన్‌పిఇజిఇఎల్ (సి) ఆర్ఎంఎస్ఎ (డి)ఎన్‌సిఎం

26. విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత నిర్బంధ విద్య అందే వయస్సు
(ఎ) 5-12 సం॥లు (బి) 6-14 సం॥లు (2) 6-16 సం॥లు (4) 5-14 సం॥లు

27.విద్యా హక్కు చట్టం ఎప్పుడు పార్లమెంటు ద్వారా చట్టం చేయబడింది?
(ఎ) 2007 (బి) 2008 (సి) 2009 (డి) 2010

28. భారత రాజ్యాంగంలోని 14,15,16,17,18 అధికరణాలు కల్పించే హక్కు
(ఎ) సమానత్వపు హక్కు (బి) స్వాతంత్ర్య హక్కు (సి) మత స్వాతంత్ర్య హక్కు (డి) ఏదీకాదు

29. భారత రాజ్యాంగంలోని 32వ అధికరణం అందించే హక్కు
(ఎ) సమానత్వ హక్కు (బి) మతస్వాతంత్ర్య హక్కు (సి) రాజ్యాంగ పరిహార హక్కు
(డి) పీడనాన్ని నిరోధించే హక్కు

30. కళలు పాఠశాల విద్యలో ప్రతిస్థాయిలో ఉండాలని సూచించినది.
(ఎ) నేషనల్ కరిక్యులమ్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ (బి) నేషనల్ కరిక్యులమ్ ఫ్రేం వర్క్
(సి) లెర్నింగ్ వితవుట్ బర్డెన్ (డి) టెన్ ఇయర్ స్కూల్ కరిక్యులమ్

31.కేంద్ర విద్యా సలహా మండలి (CABE) మొట్టమొదట ఏర్పాటైన సంవత్సరం
(ఎ) 1882 (బి) 1921 (సి) 1935 (డి) 1947

32. గురు దక్షిణ గలిగిన ప్రాచీన విద్యా విధానం
(ఎ) హిందూ విద్యా విధానం (బి) ముస్లిం విద్యా విధానం
(సి) జైన విద్యా విధానం (డి) బౌద్ధ విద్యా విధానం

33.ఉపాధ్యాయుని సాధికారికతకు తోడ్పడుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెలివిజన్ కార్యక్రమాలను ప్రసారం చేస్తున్న చానెల్
(ఎ) దూరదర్శన్ (బి) మా టీవి (సి) మన టీవి (డి) సిసి టీవి

34. ఉపాధ్యాయులకు సంబంధించి అతిముఖ్యమైన రిజిస్టర్
(ఎ) హాజరు పట్టి (బి) జీతాల రిజిస్టర్ (సి) మార్కుల రిజిస్టర్ (డి) సర్వీస్ రిజిస్టర్

35. పర్యావరణ విద్యకు తోడ్పడేవి.
(ఎ) ప్రాజెక్టులు (బి) ఫీల్డ్ ట్రిప్స్ (సి) ప్రదర్శనలు (4) అన్నీ

36. దీనిని భారత విద్యారంగంలో 'మాగ్నా కార్టా' అని అంటారు.
(ఎ) మెకాలే తీర్మానాలు (బి) ఉడ్ తాఖీదు (సి) చార్టర్ చట్టం (డి) బేసిక్ ఎడ్యుకేషన్

37. ఆంధ్రప్రదేశ్‌లో పురుషుల అక్షరాస్యత 75.6 శాతం కాగా స్త్రీల అక్షరాస్యత
(ఎ) 79.9 శాతం (బి) 69.9 శాతం (సి) 59.7 శాతం(డి) 49.7 శాతం

38. 2011లో భారత జనాభా.
(ఎ) 101 కోట్లు (బి) 111 కోట్లు (సి) 121 కోట్లు (డి) 131 కోట్లు

39. కండర నియంత్రణ లోపం గలది
(ఎ) చలన వైకల్యం (బి) మస్తిష్క పక్షవాతం (సి) అభ్యసన వైకల్యం (డి) ఏదీకాదు

40.కాళ్ళు, చేతులు, భుజాలు, నోరు లాంటి శరీర భాగాల్లో అసంకల్పిత కదలికలు ఉండేది.
(ఎ) హెమిప్లెగియా (బి) పారాప్లెగియా (సి) ఎథిటోసిస్ (డి) రిజిడిటి

41. వ్యక్తిగత విద్యా కార్యక్రమం (IEP) లోని దశలు
(ఎ) సూచన దశ (బి) నిర్ధారణ దశ (సి) బోధించు దశ (డి) అన్నీ

42. భారతదేశంలో వికలాంగుల చట్టం (PWD) చేసిన సంవత్సరం
(ఎ) 1975 (బి) 1985 (సి) 1995 (డి) 2005

43. వినోదం, విశ్రాంతి గురించిన అంశాలు గల విద్య
(ఎ) ఆరోగ్య విద్య (బి) పర్యావరణ విద్య (సి) జనాభా విద్య (డి) సహిత విద్య

44. ప్రపంచాన్ని ఓ కుగ్రామం చేసింది
(ఎ) లిబరలైజేషన్ (బి) గ్లోబలైజేషన్ (సి) ప్రయివేటైజేషన్ (డి) ఏదీకాదు

45. మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించబడిన సంవత్సరం
(ఎ) 1995 (బి) 1998 (సి) 2001 (డి) 2005

46.శబ్దకాలుష్యం వలన శరీరంలోని ముఖ్యంగా ఈ భాగం పాడవుతుంది.
(ఎ) కన్ను (బి) ముక్కు (సి) చెవి (డి) మెదడు

47. విద్యా హక్కు చట్టం ప్రకారం అడ్మిషన్ కోసం ఎవరైనా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తే ఈ సెక్షన్ క్రింద జరిమానా వేస్తారు.
(ఎ) సెక్షన్ 11 (బి) సెక్షన్ 12 (సి) సెక్షన్ 13 (డి) సెక్షన్ 14

48. భారత రాజ్యాంగంలోని 19, 20, 21, 22 అధికరణాలు కల్పించే హక్కు
(ఎ) సమానత్వపు హక్కు (బి) స్వేచ్ఛ, వ్యక్తి స్వాతంత్ర్య హక్కు
(సి) పీడనాన్ని నిరోధించే హక్కు (డి) ఏదీకాదు

49. ఆస్తి హక్కు ఎన్నో రాజ్యాంగ సవరణ ద్వారా రద్దుచేయబడింది.
(ఎ) 43 (బి) 44 (సి) 45 (డి) 46

50.నాణ్యమైన గణిత విద్య అందుబాటులో ఉండటం ప్రతిబిడ్డ హక్కు అని అన్నది
(ఎ) నేషనల్ కరిక్యులమ్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ (బి) నేషనల్ కరిక్యులమ్ ఫ్రేంవర్క్
(సి) టెన్ ఇయర్ స్కూల్ కరిక్యులమ్ (డి) ఏదీకాదు

రేపటి సంచికలో : విద్యా రంగ దృక్పథాలు - ప్రాక్టీస్ ప్రశ్నలు

జవాబులు:

(1) సి (2) బి (3) బి (4) సి (5) సి (6) సి (7) బి (8) ఎ (9) బి (10) సి (11) బి (12) ఎ (13) డి(14) సి (15) డి (16)బి (17) బి (18) సి (19) బి (20) డి (21) డి (22) ఎ (23) డి (24) ఎ (25) బి (26) బి (27) సి (28) ఎ (29) సి (30) బి (31) బి (32) ఎ (33) సి (34) డి (35) డి (36) బి (37) సి (38) సి (39) బి (40)సి (41) డి (42) సి (43) ఎ (44) సి (45) ఎ (46) సి (47) సి (48) బి (49) బి (50) బి.

SRI CHAITANYA JEE ADVANCED 2025 RESULTS

IIT-JEE వంటి అత్యున్నత పోటీ పరీక్షల్లో కఠినమైన మ్యాథ్స్, ఫిజిక్స్‌ని
శ్రీచైతన్య శాస్త్రీయ ప్రణాళికలతో ఛాలెంజ్‌గా ఎదుర్కొని టాప్ ర్యాంకులు సాధించిన
శ్రీచైతన్య విజయవాడ మయూరి భవన్, గాయత్రి భవన్, శ్రీచక్ర భవన్,
శాంతా భవన్, రామన్ భవన్ విద్యార్థులు

ఆలిండియా ఆల్ కేటగిరిలో 10 లోపు 8 ర్యాంకులు

- RANK 1 – D GNANA RUTVIK SAI, HT. NO. 256055278 ^
- RANK 3 – MAJID HUSAIN, HT. NO. 251134112 *
- RANK 4 – P H S SURYA KARTHIK, HT. NO. 256033006 ^
- RANK 5 – ARYAN BALABADRULA, HT. NO. 256132077 ^
- RANK 5 – UJJWAL KESARI, HT. NO. 252016104 *
- RANK 6 – C AKSHAT KUMAR, HT. NO. 254065055 *
- RANK 7 – RUSHMITH BANDARI, HT. NO. 256168048 ^
- RANK 8 – K RASAGNYA, HT. NO. 256057046 ^

Gen-EWS | ^ OBC-NCL | *DLP

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1000 లోపు 205 ర్యాంకులు

IIT-JEE ADVANCED-2025లో టాప్ ర్యాంకర్లతో శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ.
దేశం నలుమూలల నుంచి వేలాది మందిని IIT గమ్యానికి చేర్చిన ఘనత - ఒక్క శ్రీచైతన్యదేనని ఈ సందర్భంగా అన్నారు.

- RANK 101 ABHINEET PANDEY
- RANK 103 AARIT PANDA
- RANK 105 ADITYA KUMAR
- RANK 109 BIPUL KUMAR
- RANK 110 A S PRANEETH REDDY
- RANK 115 P PRANAYA SAI MUKESH
- RANK 117 LAXMI BHARGAV MENDE
- RANK 122 DOLOI TRISHANJIT
- RANK 126 JAY AGARWAL
- RANK 140 SHRESHTH AGARWAL
- RANK 153 VANGA PRAVAS REDDY
- RANK 158 ATHARVA VINAY MHATRE
- RANK 166 D GOMATHI SHANKAR A
- RANK 170 U RAMA CHARAN REDDY
- RANK 173 MAX PATEL
- RANK 182 PABBATI PRANAY REDDY
- RANK 184 S GEETHA SRI KOUMUDI
- RANK 185 HITEN MITTAL
- RANK 195 PRANAV RAJ
- RANK 196 RIDDHIMA SINGH
- RANK 197 ABHIRAJ ROY
- RANK 199 K CHENNA KESHAVA
- RANK 213 RHYTHM GOEL
- RANK 216 BUDUMURU VIKRAM RAJA
- RANK 233 C C S GOPAL VARUN YADAV
- RANK 234 B VENKATA MANI PREETHAM
- RANK 236 NEEV MITTAL
- RANK 239 D NUTHAN REDDY
- RANK 245 MAYUR KUMAR GARG
- RANK 261 V SAI SRIRAM SATVIK
- RANK 267 VISHESH CHARAN
- RANK 269 D CHETAN RAO
- RANK 271 KRISHIV NIJHAWAN
- RANK 276 SOHAN CHELEKAR
- RANK 284 JAGANA YOGESWAR
- RANK 290 ARSHDEEP SINGH
- RANK 295 BERA TAMAYAN
- RANK 299 ARNAV KRISHNA
- RANK 302 ATHARVA TUSHAR AHIRE
- RANK 303 M MANMOHITH REDDY
- RANK 304 N SREE VATSAVA
- RANK 322 SUDARSHANAN R P
- RANK 323 SAKSHAM GARG
- RANK 325 AARUSH AGGARWAL
- RANK 327 DAKSH TIWARI
- RANK 328 K PRAVEEN KUMAR
- RANK 334 P VENKATA SRI VINAY
- RANK 335 SARATH CHANDAR M
- RANK 340 KALLURI SRI RAGHAVA
- RANK 341 TANAV GUPTA
- RANK 343 SAURAV
- RANK 349 AABHAS GUPTA
- RANK 352 KURIVELLA HARSHITH
- RANK 353 SOURISH SRIVASTAVA
- RANK 361 V HARSHAVARDHAN REDDY
- RANK 364 P HRUDHAY REDDY
- RANK 373 SAGNIK PATRA
- RANK 374 M REDDY VENKATA GANESH R
- RANK 381 RUDRAKSH GUPTA
- RANK 386 MMANIDEEP VARMA
- RANK 392 CHAUHAN SAVITR
- RANK 396 V ESWAR KARTHIK
- RANK 398 AANANDINI SRIVASTAVA
- RANK 406 PALURI BHARATH REDDY
- RANK 409 AYUSH AGRAWAL
- RANK 412 M A M MUDDASSIR
- RANK 421 AYUSH SHARMA
- RANK 428 HARSHIT RANA
- RANK 429 AITHAGANI NEERAJ KUMAR
- RANK 431 E K GARI YASWANTH REDDY
- RANK 432 D G SAI DHARMA PRATAP
- RANK 439 BANSAL PARTH
- RANK 440 K KOLAPARTHY
- RANK 441 K A RISHITHA REDDY
- RANK 447 SASANAPURI NIRMITH
- RANK 449 SANSHIA JAIN
- RANK 454 P LAKSHMI LASYA
- RANK 455 LUV ANAND
- RANK 461 BUDUMU MAHANTH
- RANK 465 PRASANNA K S
- RANK 471 GYAN PRAKESH
- RANK 475 EIVAKSH AGGARWAL
- RANK 489 YASH KUMAR
- RANK 490 A UDAY SADADEKAR
- RANK 496 TANMAY GARG
- RANK 512 N LIKHITH REDDY
- RANK 515 ADEEB ALI ISLAM
- RANK 523 KAKUMANU VENEETH
- RANK 524 P VENKATA TEJA ABHIRAM
- RANK 526 RONGALI KARTHEEK
- RANK 537 JAIN PRAKHAR
- RANK 547 K CHARAN TEJA
- RANK 548 AARUSH MITHAL
- RANK 550 BONU CHANAKYA
- RANK 563 RANVEER SINGH VIRDI
- RANK 571 MAHAJAN ATHARVA
- RANK 574 G DINESH KRISHNA REDDY
- RANK 579 SHAGANTI THRISHUL
- RANK 583 ADITEYA GOYAL
- RANK 590 KONIDALA DEERAJ
- RANK 595 UTKARSH ALAGH
- RANK 600 ALAPARTHI JAHNAVI
- RANK 604 DAKKA VASU TEJA
- RANK 606 MANAV GARG
- RANK 619 SIDDHARTH MISRO
- RANK 627 VALLABHANENI REVANTH
- RANK 633 D BALARAM NAIDU
- RANK 637 ARCHIT KOTHARI
- RANK 647 NARAGINTI LIKITH
- RANK 652 RISHABH THAKUR
- RANK 654 GUDAMSETTY MAHANT
- RANK 656 SHIKHAR MITTAL
- RANK 657 BANDARU ROHITH DATTA
- RANK 659 TANUSH GUPTA
- RANK 661 I KARTHIKEYA NAIDU K
- RANK 663 C VISHNU PRABHAV
- RANK 671 AGRAWAL HARSHIT
- RANK 674 PRADISH GANDHI S
- RANK 685 ANUVESHA SINGH
- RANK 687 GALI PRATHYUSHA
- RANK 690 GAUTHAM POCHA
- RANK 693 N HEMANTH ABHIRAM
- RANK 706 ROUTHU SAI KIRAN
- RANK 707 P JASWANTH REDDY
- RANK 709 P BHANUPRAKASH REDDY
- RANK 712 NALLA SAANVI SAI VEERA
- RANK 720 G NITHIN REDDY
- RANK 721 MACHUPALLI BHAVYA
- RANK 724 M VARUN SANKRUTYA
- RANK 731 P V SAI PRANAV TEJA
- RANK 732 D SRUJAN HASITH REDDY
- RANK 744 Y JASWANTH CHOWDARY
- RANK 746 VIVAAN PARASHAR
- RANK 750 M PAVAN KUMAR NAIDU
- RANK 752 JEEVDAAT SINGH
- RANK 757 G J PAVAN MANI SHANKAR
- RANK 759 ADAPA ASHOK SWAMY
- RANK 762 S SHREYAS
- RANK 784 HARSH VARDHAN SINGH YADHAV
- RANK 792 KABIR GUPTA
- RANK 793 C HARSHITH SHARAN
- RANK 799 S HARICHARAN
- RANK 806 UTKRIST VED
- RANK 820 YASH SINGH
- RANK 822 K LEELA VENKATA SATHVIK
- RANK 826 N V SAI VARUN THEJ REDDY
- RANK 831 UPPALA TEJAS
- RANK 838 P ABHINOW REDDY
- RANK 840 ASHISH KUMAR
- RANK 847 MALEPATI BHARATH
- RANK 863 M NHAREN
- RANK 874 ATTOLI RUTHIK KUMAR
- RANK 876 KRISHNA BANSAL
- RANK 886 DEEP SHEKHAR
- RANK 890 ANISH DUARY
- RANK 891 VASU GUPTA
- RANK 913 G HEMANTH SAI RAM B
- RANK 918 KARTIK GUPTA
- RANK 919 ALLABHYA PAREEK
- RANK 921 S DUTT CHATURVEDI
- RANK 922 PURUMANDLA BHAVYA
- RANK 923 SIDDHARTH MUTHU
- RANK 924 K JAYPRAKASH SINHA
- RANK 928 ADIT BANSAL
- RANK 930 P SRUJAN KUMAR
- RANK 935 PRAYAS DEY
- RANK 944 SOHAM NANDI
- RANK 950 AGRAWAL SRIJAN
- RANK 951 D YASHASWI
- RANK 954 KRISH GUPTA
- RANK 963 LUKALAPU CHARAN SAI
- RANK 976 PEEKA PRANEETH
- RANK 983 DADISETTI SRI ADITYA
- RANK 991 A VARNITA REDDY
- RANK 993 ARYA KISHORE

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS

IIT-JEE & NEET LONG-TERM 2026

FOR NEET ADMISSIONS CONTACT : 040 66 06 06 06

IIT-JEE LONG-TERM మొదటి బ్యాచ్ క్లాసులు ప్రారంభం: 6 జూన్ 2025

FEES CONCESSIONS

ALL INDIA / STATE RANKS	JEE MAIN-2025	JEE ADV-2025	AP EAPCET-2025	TS EAPCET-2025
<=2500	100%	100%	80%	80%
<=5000	100%	100%	60%	60%
<=10000	75%	75%	30%	30%
<=20000	50%	50%	20%	20%
SC/ST/PW BEST RANKERS	60%	60%		

*Best of one is taken into Consideration *పై రాయితీలు పరిమిత కాలం వరకే

VIJAYAWADA
GUDAVALLI - RAMAN BHAVAN-01: 97040 65666, 9701911666
GAYATHRI CAMPUS DAYS: 96763 98777, 91775 50944

VISAKHAPATNAM
ASILMETTA - RAMAN BHAVAN-2: 91772 06961, 91776 39378
PEDDIPALEM - RAMAN BHAVAN BOYS RESIDENTIAL: 97058 30168, 91775 32995
BOYAPALEM - RAMAN BHAVAN GIRLS RESIDENTIAL: 94940 12024, 91772 01369

HYDERABAD
NARSINGI - 91774 22235, 91777 36808 (BOYS)
MADHAPUR - AKSHARA LT - 89777 14781
KONDAPUR - GIRLS - 91770 46533, 91000 91871

Know Your Place Among Crores of Students
Want to Know Your level for National Success? Discover the Only Way to Find Out...
India's largest scholarship amount
Get UP TO 100% SCHOLARSHIP*
- NASA Trips
- Gadgets
- Cash Prizes

SCORE 2025 FOR GRADES 7-12 — INDIA'S LARGEST SCHOLARSHIP EXAM

For students of classes 3 to 11 (CBSE & STATE) రిజిస్ట్రేషన్లు జరుగుచున్నవి
శ్రీచైతన్య స్కూల్ టెక్నో కరిక్యులమ్
Sri Chaitanya Educational Institutions | Infinity Learn
Scan the QR code for Registration
Exam Dates: 28 సెప్టెంబర్ & 12 అక్టోబర్ 2025

శ్రీచైతన్య విద్యాసంస్థలు

SCHOOL: 040 7104 5045 | COLLEGE: 040-6606 0606 | SCORE: 1800 121 600 600 | INFINITY LEARN: www.infinitylearn.com/score

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68